PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 234 | విజయవాడ, గురువారం 27 మార్చి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 27 March 2025 | Rs

స్పిన్ ఉచ్చులో రాజస్తాన్

- తిప్పేసిన వరుణ్, మొయిన్
- రాయల్స్‌పై కోల్‌కతా ఘన విజయం

6

3 నెలలకోసారి గ్రామసభ

సమస్యలను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో ఎంఎల్‌ఎలు సమాధానం చెప్పాలి

శాసనసభ్యులకు ప్రత్యేకంగా జవాబుదారీ చట్టం తీసుకురావాలి

హామీలను అమలు చేయకపోతే ప్రజాప్రతినిధులను నిలదీయాలి : వి శ్రీనివాసరావు

5

అమానుషం... సున్నితత్వం లోపించింది

అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు

స్టే మంజూరు చేస్తూ ఆదేశాలు

కేంద్రానికి, యుపి సర్కారుకు నోటీసులు

న్యూఢిల్లీ : మైనర్ బాలిక వక్షోజాలను పట్టుకోవడం, ఆమె పైజమా దారాన్ని తెంచి దుస్తులను కిందికి లాగడం అత్యాచార యత్నంగా పరిగణించలేమంటూ అలహాబాద్ హైకోర్టు ఈ నెల 17న ఇచ్చిన వివాదాస్పద ఉత్తర్వులపై సుప్రీంకోర్టు బుధవారం స్టే విధించింది. అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వులను జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు బెంచ్ సుమోటోగా స్వీకరించింది. జస్టిస్ రాం మనోహర్ నారాయణ్ మిశ్రా నేతృత్వంలోని హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ చేసిన వ్యాఖ్యల్లో సున్నితత్వం పూర్తిగా లోపించిందని, అవి అమానుషంగా ఉన్నాయని తెలిపింది. ఇద్దరు నిందితుల చేతిలో మైనర్ బాలికకు గాయమైందన్న విషయాన్ని హైకోర్టు ఉత్తర్వులలోని కొన్ని పేరాలు స్పష్టం చేస్తున్నాయని, కానీ ఆమెపై అత్యాచారం చేయాలన్న ఉద్దేశం వారికి లేదని న్యాయమూర్తి నిర్ధారణకు వచ్చారని, ఇది పూర్తిగా సున్నితత్వం లోపించడమే అవుతుందని జస్టిస్ గవాయ్ వేలెత్తి చూపారు. పైగా న్యాయమూర్తి తన ఆదేశాలను వెంటనే ఇవ్వకపోవడం దారుణమని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ఈ కేసును గత సంవత్సరం నవంబరులో ఉత్తర్వుల కోసం రిజర్వ్ చేశారు. ఈ మార్చి 17న ఉత్తర్వులు ఇచ్చారు. అంటే రిజర్వ్ చేసిన దాదాపు నాలుగు నెలల తర్వాత ఉత్తర్వులు జరీ చేశారు. కేసులోని వాస్తవాలను జాగ్రత్తగా పరిశీలించానని జస్టిస్ మిశ్రా అంటున్నారు. అయినప్పటికీ ఇలాంటి ఉత్తర్వులు ఇచ్చారు' అని వ్యాఖ్యానించింది. కాగా ఈ కేసు విషయంలో అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు సహకారం అందించారు. సుమోటో కేసును జాగ్రత్తగా పరిశీలించాలని వారు న్యాయస్థానాన్ని కోరారు. కేంద్రానికి, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి కూడా సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కేసులో ఇంప్లీడ్ అయి వాదనలు వినిపించుకునే అవకాశాన్ని మైనర్ బాధితురాలి తల్లికి ఇచ్చింది. అవసరమైన చర్యల నిమిత్తం తన ఆదేశాలను అలహాబాద్ హైకోర్టు రిజిస్ట్రీకి, ఆయన ద్వారా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి తెలియజేయాలని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి

ఆదేశాలు జారీ చేసింది. అనంతరం కేసు విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.అత్యాచార అభియోగానికి సంబంధించి ట్రయల్ కోర్టు జారీ చేసిన సమన్లను వ్యతిరేకిస్తూ నిందితులు దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌ను పురస్కరించుకొని అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మిశ్రా ఈ నెల 17న ఉత్తర్వులు జారీ చేశారు. అయితే కేసు నిందితులకు సమన్లు జారీ చేసే ప్రారంభ దశలోనే ఉన్నప్పుడు న్యాయమూర్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అసంబద్ధంగా, నష్టాన్ని చేకూర్చేలా ఉన్నాయని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అలహాబాద్ న్యాయమూర్తి ఇచ్చిన ఉత్తర్వులలోని మూడు పేరాలు అసహ్యకరంగా ఉన్నాయని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ పేరాల ప్రకారం...ఇద్దరు నిందితులు మైనర్ బాలిక వక్షోజాలను పట్టుకొని, ఆమె పైజమా దారాన్ని తెంచి, ఆమెను కల్వర్టు కిందికి లాగడానికి ప్రయత్నించారు. అయితే అటుగా వెళుతున్న వారిని చూసి నిందితులు పారిపోయారు. అయితే సెక్షన్ 376 (అత్యాచారం), 511 (జీవిత ఖైదు శిక్ష విధించదగిన నేరానికి పాల్పడేందుకు ప్రయత్నించడం), పోక్సో చట్టంలోని సెక్షన్ 18లో ఉన్న అత్యాచార ఆరోపణలు...ఇవి నిందితులకు సమన్లు జారీ చేయడానికి సరిపోవని జస్టిస్ మిశ్రా పేర్కొన్నారు. పోక్సో చట్టం ప్రకారం నేరం చేయడానికి ప్రయత్నిస్తే సెక్షన్ 18 కింద శిక్షించవచ్చు. ఈ కేసులోని వాస్తవాలను కూలంకషంగా పరిశీలించిన తర్వాతే మిగతా 7లో

జిల్లాల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు

ఇక 'పవర్ ఫుల్'గా కొత్త జిల్లాల అధికారులు

రెండురోజుల్లో ఉత్తర్వులు • కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రతి జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యంగా రంగాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో రెండోరోజు బుధవారం జరిగిన కలెక్టర్ల సమావేశలో ఆయన మాట్లాడుతూ పాత జిల్లాలతో పాటు కొత్త జిల్లాలు కూడా అభివృద్ధి చెందాలన్నారు. కొత్త జిల్లాలోని అధికారులు స్వేచ్ఛగా విధులు నిర్వహించుకునేందుకు వీలుగా అధికారాలను బదిలీ చేయాలని ఆదేశించారు. దీనికి సంబంధించిన ఆదేశాలను హెచ్ఓడిలు రెండురోజుల్లో జారీ చేయాలని చెప్పారు. వివిధ అంశాలమీద కలెక్టర్లను ప్రశ్నలు అడుగుతూ, వారి నుండి సమాధానాలు రాబడుతూ చంద్రబాబు రెండవ రోజు సమావేశాన్ని నిర్వహించారు. వివిధ సందర్భాల్లో జోక్యం చేసుకుంటూ తనదైన శైలిలో ప్రసంగించారు. కొత్త జిల్లాల్లో ఉద్యోగుల కొరత లేకుండా చూడాలన్నారు. పని వత్తిడికి తగ్గట్లుగా అధికారులు సిబ్బందిని

కేటాయించాలన్నారు. మౌళిక వసతుల కల్పన అంశంపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సిఎం పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలో ముఖ్యంగా విశాఖ అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పర్యాటకాభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. కాస్మోపాలిటిన్ సిటీగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో కనీసం ఐదు వేల హోటల్ గదులు పర్యాటకులకు అందుబాటులో ఉండాలని సిఎం సూచించారు. అనకాపల్లి, అరకు ప్రాంతాల్లో కూడా అధునాతనమైన వసతులతో పర్యాటకులకు ఆథిత్యం కల్పించాలని సిఎం ,కలెక్టర్లకు నిర్దేశించారు. అనకాపల్లి, అల్లూరి, పార్వతీపురంమన్యం జిల్లాల్లో కలెక్టరేట్లతో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు నిధులు కేటాయిస్తామని సిఎం తెలిపారు. అల్లూరి జిల్లాను సేంద్రీయ సేద్యం దిశగా రపోత్సహించాలని, విశాఖ, అనకాపల్లి జిల్లాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్లు యాక్షన్‌ప్లాన్‌ను అమలు చేయాలన్నారు.

తలసరి ఆదాయంలో విశాఖ ఫస్ట్- శ్రీకాకుళం లాస్ట్

తలసరి ఆదాయంలో విశాఖపట్నం రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవగా, చివరి స్థానంలో శ్రీకాకుళంనిలిచిందని సిఎం చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్ర సగటుకన్నా విశాఖ మిగతా 7లో

వసూళ్ల భారం కలెక్టర్లపైనే!

5

ఉద్రిక్తత నడుమ పోస్టుమార్టం

- భారీ బందోబస్తుతో ప్రవీణ్ భౌతికకాయం హైదరాబాద్‌కు తరలింపు
- జిజిహెచ్ వద్ద దళితులు, క్రైస్తవుల ఆందోళన
- అన్ని కోణాల్లో విచారణ జరపాలని సిఎం ఆదేశం

5లో..

'చేనేత'లకు ఉచిత విద్యుత్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చేనేత కార్మికులకు, చేనేత మరమగ్గాలకు ఉచిత విద్యుత్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. కార్మికులకు నెలకు 200 యూనిట్లు, మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కల్పిస్తూ పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్ జిఓ 44ను బుధవారం విడుదల చేశారు. ఈ నిర్ణయం వల్ల 93 వేల మంది కార్మికులకు, 10,534 పవర్ లూమ్స్ కంపెనీలకు లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వం అంచనా వేస్తుంది.

భద్రాచలంలో ఘోరం

- కుప్పకూలిన ఆరంతస్తుల భవనం
- శిథిలాల కింద చిక్కుకున్న కూలీలు

7లో..

एफएसएसएआई fssai भारतीय खाद्य सुरक्षा एवं मानक प्राधिकरण Food Safety and Standards Authority of India

स्वास्थ्य एवं परिवार कल्याण मंत्रालय MINISTRY OF HEALTH AND FAMILY WELFARE

ఈరోజే మీ పాన్‌ను FSSAI లైసెన్స్‌తో లింక్ చేసుకోండి!

FoSCoS పోర్టల్‌లో https://foscos.fssai.gov.in

FSSAI లైసెన్స్‌తో పాన్ లింకేజీ తప్పనిసరి చేయబడింది.

ఫుడ్ బిజినెస్ ఆపరేటర్ల కోసం చర్య -

. FSSAI లైసెన్స్ యొక్క కొత్త, పునరుద్ధరణ & సవరణను దరఖాస్తు చేసుకోవడానికి ఇప్పుడు పాన్ తప్పనిసరి.

. 'మోడిఫికేషన్' ట్యాబ్ కింద నాన్-ఫారమ్ సి లైసెన్స్ సవరణ (రుసుము లేకుండా) ద్వారా మీ పాన్ సమాచారాన్ని నవీకరించండి.

. FSSAI నుండి క్రమం తప్పకుండా 'నవీకరణలు మరియు హెచ్చరికలు' స్వీకరించడానికి ఫుగ్ బిజినెసెస్ యూజర్ ప్రొఫైల్ విభాగం కింద వారి సంప్రదింపు వివరాలను తాజాగా ఉంచుకోవాలని కూడా సూచించబడింది

మరిన్ని వివరాల కోసం:

13 నవంబర్ 2024 నాటి FSSAI ఆర్డర్‌ను రిఫర్‌చేయండి సంప్రదించండి

హెల్ప్‌లైన్: 1800112100; helpdesk-foscos@fssai.gov.in

సమ్మతిని తీర్చడానికి ఇప్పుడే చర్య తీసుకోండి!

CBC 17163/12/0021/2425

fssaiindia fssai fssai_safefood fssaiindia fssai_india

वित्त मंत्रालय MINISTRY OF FINANCE

గమనిక !

జిఎస్టీ పన్ను చెల్లింపుదారులు

సమగ్ర వార్షిక టర్నోవర్" ఒక నిర్దిష్ట పరిమితి' వరకు ఉన్నవారు 2025-2026 ఆర్థిక సంవత్సరానికి జిఎస్టీ కంపోజిషన్ పథకాన్ని మార్చి 31, 2025 నాటికి ఎంచుకోవచ్చు

కంపోజిషన్ పథకాన్ని పొందాలనుకునే అర్హత కలిగిన పన్ను చెల్లింపుదారులు జిఎస్టీ పోర్టల్ (www.gst.gov.in)లో ఈ దశలను అనుసరించవచ్చు:

ట్యాక్స్‌పేయర్స్ ఇంటర్‌ఫేస్‌కి లాగిన్ అవ్వండి

కంపోజిషన్ లెవీని ఎంచుకోవడానికి సేవలు > రిజిస్ట్రేషన్ > దరఖాస్తుకు వెళ్లండి

జిఎస్టీ సిఎంపి-02 ఫారమ్‌ను పూరించి సమర్పించండి

ఇప్పటికే కంపోజిషన్ పథకాన్ని పొందుతున్న అర్హత కలిగిన పన్ను చెల్లింపుదారులు అర్హత కలిగిఉంటే FORM CMP-02ను దాఖలు చేయవలసిన అవసరం లేదు.

సులభమైన & సౌకర్యవంతమైన సమ్మతి | ఆకర్షణీయమైన పన్ను రేట్లు | కనీస సమ్మతించదగిన అవసరాలు | ఆటో పునరుద్ధరణ మరియు నిలిపివేయడం సులభం | వస్తువుల సరఫరాదారు అదే విధంగా సేవలకు అందుబాటులో ఉంది | తక్కువ బుక్కీపింగ్

* సరఫరాదారుల రకం		# 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం వార్షిక టర్నోవర్
వస్తువుల సరఫరాదారు:	08 పేర్కొన్న రాష్ట్రాలలో నమోదు చేసుకున్న పన్ను చెల్లింపుదారులు	రూ. 75 లక్షల వరకు
	ఇతర రాష్ట్రాలలో నమోదు చేసుకున్న పన్ను చెల్లింపుదారులు	రూ. 150 లక్షల వరకు
సేవల సరఫరాదారు		రూ. 50 లక్షల వరకు

మరిన్ని వివరాల కోసం, దయచేసి సిజిఎస్టీ చట్టంలోని సెక్షన్ 10, సిజిఎస్టీ నియమాల నియమం 3-7 మరియు తేదీ. 07. 03. 2019నాటి నోటిఫికేషన్ నెం. 14/2019-సెంట్రల్ ట్యాక్స్‌ను పరిశీలించండి.

జిఎస్టీ కంపోజిషన్ పథకం: చిన్న పన్నుచెల్లింపుదారులకు పెద్ద ప్రయోజనాలు

ఇక్కడ స్కాన్‌చేయండి

CBC 15502/13/0010/2425

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్

@cbicindia @cbic_india @cbicindia @cbicindia @CBIC india

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి నరసింహకిశోర్

పాస్టర్ ప్రవీణ్ మృతిపై విచారణకు ప్రత్యేక బృందాలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై విచారణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు తూర్పుగోదావరి జిల్లా ఎస్‌పి డి.నరసింహ కిషోర్ తెలిపారు. బుధవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. సిఆర్‌పిసి 174 సెక్షన్ ప్రకారంగానే అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. త్వరలోనే నిజానిజాలను వెలికితీస్తామని, ఏమైనా ఆధారాలుంటే మత పెద్దల ద్వారా తమకు అందించాలని, ఆ కోణంలో కూడా దర్యాప్తు చేస్తామని చెప్పారు. డిఎస్‌పి స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఈ కేసును పారదర్శకంగా విచారిస్తున్నట్టు తెలిపారు. క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు ఇతర యువకులు సంయమనం పాటించాలని, నిరసనలకు, ఆందోళనకు దిగరాదని, పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

అమెరికా టారీఫ్‌లతో భారత ఫార్మాకు ముప్పు

బిఆర్ఎస్ ఎంపి పార్థసారధి రెడ్డి

న్యూఢిల్లీ : భారత ఫార్మా రంగంపై అమెరికా విధించనున్న సుంకాలపై బిఆర్ఎస్ ఎంపి బండి పార్థసారధి రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదిత సుంకాలు అమల్లోకి వస్తే భారత ఫార్మా పరిశ్రమకు తీవ్రమైన ఆర్థిక నష్టాలను కలిగించవచ్చని ఆయన రాజ్యసభలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సుంకాల వల్ల 30 లక్షల పైగా భారత ఉద్యోగుల భద్రతకు ముప్పు వాటిల్లవచ్చున్నారు. 2023-24లో అమెరికాకు సుమారు రూ.74వేల కోట్ల విలువ చేసే ఔషధ ఉత్పత్తులను భారత్ ఎగుమతి చేసిందన్నారు. ఈ ఎగుమతులు మరింత వేగంగా పెరుగుతున్నాయని ఇలాంటి సమయంలో పన్నుల పెంపు ఆందోళన కలిగిస్తోందన్నారు. భారత ఔషధ ఎగుమతుల్లో దాదాపుగా అమెరికా వాటా 31శాతంగా ఉందని పార్థసారధి రెడ్డి గుర్తు చేశారు. ప్రపంచ ఫార్మసీగా పేరొందిన భారత ఔషధ పరిశ్రమ అమెరికా టారిఫ్ పెంపుతో తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. భారత్‌కు విదేశీ మారక ద్రవ్య ఆదాయం తగ్గిపోవచ్చున్నారు.

రూ.7,410 కోట్లతో మారుతి సుజుకి కొత్త ప్లాంట్

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ మారుతి సుజుకి భారత్‌లో తన మూడో ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఏడాదికి 2.50 లక్షల యూనిట్ల సామర్థ్యంతో హర్యానాలోని ఖర్ఖోడాలో దీన్ని అందుబాటులోకి తేనుంది. ఇందుకోసం రూ.7,410 కోట్ల పెట్టుబడులను ఆ కంపెనీ బోర్డు ఆమోదించింది. ఇదే విషయాన్ని బుధవారం రెగ్యూలేటరీ సంస్థలకు తెలిపింది. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా మూడవ ప్లాంట్ నిర్మాణం చేయనున్నామని పేర్కొంది. 2024లో ఈ కంపెనీ 20 లక్షల పైగా వాహనాలను తయారు చేసి నూతన మైలురాయిని దాటింది. ఇందులో దాదాపు 60 శాతం హర్యానాలోని ప్లాంట్లలో తయారయితే, మిగిలిన 40 శాతం గుజరాత్ ప్లాంట్ నుంచి వచ్చాయని కంపెనీ తెలిపింది.

అకాయ్ నుంచి అడ్వాన్స్ టెక్నాలజీ ఏసిలు

ముంబయి : గృహోపకరణాల తయారీ సంస్థ అకాయ్ అకాయ్ ఇండియా కొత్తగా అడ్వాన్స్ కూలింగ్ టెక్నాలజీతో కొత్త ఏసిలను విడుదల చేసినట్లు తెలిపింది. అకాయ్ సియాచిన్ (హెవీ డ్యూటీ), అకాయ్ నీలగిరి (ఎకానమీ), అకాయ్ కాశ్మీర్ (హాట్ అండ్ కోల్డ్) పేరుతో మూడు కొత్త సిరీస్‌లను అందిస్తోన్నట్లు అకాయ్ ఇండియా సిఇఒ, ఎండి అనురాగ్ శర్మ తెలిపారు. జపనీస్ కచ్చితత్వం, విశ్వసనీయతలతో కూడిన అకాయ్ వారసత్వంపై రూపొందిన ఈ ఏసిలు అద్భుతమైన శీతలీకరణ పనితీరును కనబర్చనున్నాయన్నారు. వీటి ధరలు రూ.30,990 నుంచి ప్రారంభమవుతాయన్నారు.

రామోజీ ఫిల్మ్‌సిటీ గేటు బద్దలు కొట్టిన పేదలు

- అడ్డగించిన పోలీసులు, లాఠీఛార్జి, అరెస్టులు
- రామోజీ యాజమాన్యాన్ని అరెస్టు చేయాలి : సిపిఎం

ఫిల్మ్‌సిటీ ప్రధాన గేటు దూకి తమ జాగాలోకి వెళ్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తమకు కేటాయించిన భూముల్లో గుడిసెలు వేసుకుంటామని, తమ భూములు తమకే కావాలని ఎర్రజెండా చేతపట్టి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పొల్కంపల్లి, నాగన్‌పల్లి గ్రామాల పేదలు బుధవారం రామోజీ ఫిల్మ్ సిటీ గేట్లు బద్దలు కొట్టి తమ జాగాల్లోకి వెళ్లారు. ఇండ్ల స్థలాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో 'చలో రామోజీ ఫిల్మ్ సిటీ' కార్యక్రమం చేపట్టారు. వీరిని పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. పోలీసులను ప్రతిఘటిస్తూ పేదలు తమ జాగాల్లోకి చేరుకున్నారు. అక్కడ సమావేశమై తమ కార్యాచరణకు పూనుకునే క్రమంలో.... ఎసిపి రాజు.. సిపిఎం నాయకులతో చర్చించే ప్రయత్నం చేశారు. 'రామోజీ ఫిల్మ్ సిటీ యాజమాన్యం కొంత గడువు కోరిందని.. ప్రత్యామ్నాయం చూపిస్తామంటుందని, ఇక్కడ ఆందోళన చేయొద్దని.. నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. దీనికి పార్టీ నాయకులు స్పందిస్తూ.. 'ఇలాంటి వాగ్దానాలు 18 ఏండ్లుగా వింటున్నాం. మేము గుడిసెలు వేసి తీరుతాం. మమ్మల్ని అడ్డుకోవద్దు' అంటూ కరాఖండిగా చెప్పారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వివాదం జరిగింది. దాంతో పోలీసులు జులుం ప్రదర్శించారు. వారిని లాక్కెళ్తూ... వాహనంలోకి ఎక్కించారు. పార్టీ శ్రేణులను తరలించే వాహనాలను పేదలు అడ్డుకున్నారు. పోలీసులు, ప్రజల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో పోలీసులు లాఠీఛార్జి చేశారు. సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీతో పాటు జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, ఇతర జిల్లా నాయకత్వాన్ని లాక్కెళ్లారు. ఈ ఘటనలో ఇండ్ల స్థలాల పోరాట కమిటీ కన్వీనర్ పి.జగన్, మరో మహిళ వెంకటమ్మ సొమ్మసిల్లి పడిపోయారు. వీరిని ఇబ్రహీంపట్నంలోని ఆస్పత్రికి తరలించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, జిల్లా క్యాదర్శి యాదయ్య, కార్యదర్శివర్గ సభ్యులు సామేల్, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ సభ్యులను అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్‌కు తరలించారు.

గుడిసెలు వేసి తీరుతాం : జాన్‌వెస్లీ

పేదల ఇండ్ల నిర్మాణం కోసం నాటి ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల జాగాలను పేదలకే ఇవ్వాలని, లేనిపక్షంలో ఆ భూముల్లో గుడిసెలు వేసి తీరుతామని ప్రభుత్వాన్ని, రామోజీ ఫిల్మ్ సిటీ యాజమాన్యాన్ని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ హెచ్చరించారు. పొల్కంపల్లి, నగన్‌పల్లి రెండు గ్రామాలకు సంబంధించిన సుమారు 570 కుటుంబాలకు నాటి ప్రభుత్వం ఇండ్ల జాగాలు కేటాయించిందన్నారు. ఈ భూములపై కన్నేసిన రామోజీ యాజమాన్యం పేదల భూములను కాజేసేందుకు కుట్రలు చేస్తోందని విమర్శించారు. పేదల భూములు పేదలకు ఇవ్వాల్సిందేనని, లేకుంటే.. పదివేల మందితో రామోజీ ఫిల్మ్ సిటీని ముట్టడించి అక్రమంగా కబ్జా పెట్టిన 360 ఎకరాల్లో ఎర్రజెండాలు పాతుతామని హెచ్చరించారు.

ఓట్ కార్డుతో ఆధార్ లింక్ చేయొద్దు

- ఎన్నికల సంఘం సమావేశంలో సిపిఎం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఓటర్ కార్డుతో ఆధార్ కార్డును లింక్ చేయొద్దని సిపిఎం రాష్ట్ర కమిటీ.. ఎన్నికల సంఘానికి తెలిపింది. ఎన్నికల నిర్వహణపై రాజకీయ ఎన్నికల సంఘం ప్రధాన అధికారి వివేక్ యాదవ్ బుధవారం సచివాలయంలో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి సిపిఎం నుంచి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జె జయరాం హాజరై పలు సూచనలు చేశారు. ఓటు కార్డుతో ఆధార్ కార్డు లింక్ చేయడం సరికాదని, ఈ అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందన్నారు. ఎన్నికల్లో ధన ప్రభావాన్ని అడ్డుకునేందుకు పోలింగ్‌కు మూడు రోజుల ముందు యుపిఐ చెల్లింపులపై నిఘా పెట్టాలని సూచించారు. ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో పార్టీలు, అభ్యర్థులు, నాయకులపై అసత్యాలతో కూడిన దుష్ప్రచారం జరుగుతోందని, దీనికి అడ్డుకట్ట వేయాలని తెలిపారు. ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో గిరిజనులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా వీలైనన్ని పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. కొండలు ఎక్కి చాలా దూరం ప్రయాణించి ఓటు వేయాల్సి వస్తుందని, అవసరమైన రవాణా, తిండి సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఒకే ఇంట్లో ఉండే వారందరికీ ఒకే పోలింగ్ బూత్ ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటింగ్ యంత్రాలు వివిపిఎటిలను 50 శాతం కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అప్పుడే ఎలక్ట్రానిక్ ఓటింగ్‌పై ప్రజలకు నమ్మకం కలుగుతుందని చెప్పారు. ఎన్నికల మెటీరియల్ పంపడానికి ప్రభుత్వ, ప్రైవేట్ పార్శిల్ సర్వీసుల్లో అనుమతించడం లేదని, దీనివల్ల చిన్న పార్టీల ప్రచారానికి ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు. కాబట్టి అన్ని పార్శిల్ సర్వీసుల్లో అనుమతించాలని కోరారు. పోలింగ్‌కు 48 గంటల ముందు ప్రచారం నిలుపుదల చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ పోలింగ్ రోజు పత్రిక, సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పెద్దయెత్తున ప్రకటనలు వస్తున్నాయన్నారు. అలాకాకుండా చర్యలు చేపట్టాలన్నారు.

నేడు 47 మండలాల్లో తీవ్ర వడగాల్పులు

- విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని 47 మండలాల్లో గురువారం నాడు తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ పేర్కొంది. శ్రీకాకుళం జిల్లాలో 13 మండలాలు, విజయనగరం జిల్లాలో 14, పార్వతీపురం మన్యం జిల్లాలో 11, కాకినాడ జిల్లాలో 4, అనకాపల్లి జిల్లాలో 2, తూర్పుగోదావరి జిల్లాలో 2, ఎన్టీఆర్ జిల్లాలో 1 చొప్పున మొత్తం 47 మండలాల్లో ఈ తీవ్ర వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మరో 199 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ఈ నెల 28వ తేదీన 79 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 186 మండలాల్లో వడగాల్పులు వీచేందుకు అవకాశం ఉందన్నారు.

సిద్ధవటంలో అధిక ఉష్ణోగ్రత నమోదు

రాష్ట్రంలో వైఎస్ఆర్ కడప జిల్లాలోని సిద్ధవటంలో అధికంగా 40.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత బుధవారం నమోదైంది. కర్నూలు జిల్లా కమ్మరచేడులో 40.7 డిగ్రీలు, చిత్తూరు జిల్లా నింద్రలో 40.1 డిగ్రీలు, తిరుపతి జిల్లా మంగనెల్లూరులో 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయినట్లు విపత్తుల నిర్వహణశాఖ తెలిపింది. వేసవి తీవ్రంగా ఉన్న నేపథ్యంలో వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు, తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు

టెల్కోలు మళ్లీ బాదొచ్చు..!

- రీచార్జ్ ధరలను పెంచొచ్చు
- ఇప్పటికే ఐదేళ్లలో ఆదాయం రెట్టింపు
- సెంట్రమ్ ఇన్‌స్ట్యూషనల్ రిపోర్ట్

న్యూఢిల్లీ : టెలికం కంపెనీలు మరింత మొబైల్ రీఛార్జ్ ధరలను పెంచే అవకాశం ఉందని సెంట్రమ్ ఇన్‌స్ట్యూషనల్ రీసెర్చ్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. ఆయా సంస్థలు తమ వినియోగదారుల సగటు రెవెన్యూ (ఎఆర్‌పియు) పెంచుకునే ప్రణాళికలోఉన్నాయని వెల్లడించింది. ఇంతక్రితం 2019 డిసెంబర్, 2021 నవంబర్, 2024 జులైలో టారీఫ్‌లను పెంచిన విషయాన్ని గుర్తు చేసింది. చార్జీల పెంపునతో వినియోగదారులపై భారం పెరిగింది. మళ్లీ పెంచడం ద్వారా మరింత భారం పడనుందని విశ్లేషించింది. అధిక చార్జీల కారణంగా కంపెనీలకు ఆదాయం మరింత సమకూరనుందని పేర్కొంది.

సెంట్రల్ రీసెర్చ్ రిపోర్ట్ ప్రకారం.. టెలికం రంగంలో పోటీ తీవ్రత తగ్గింది. పెట్టుబడి, కస్టమర్ డేటా వినియోగాన్ని పరిగణలోకి తీసుకుంటే పరిశ్రమ రాబడి తక్కువగా ఉందని మోతీలాల్ ఓస్వాల్ గతంలో చెప్పింది. ఈ క్రమంలో రాబోయే సంవత్సరాల్లో కంపెనీలు టారిఫ్ ధరలను మరింత పెంచనున్నాయి. కాగా.. శాటిలైట్ ఇంటర్నెట్ సేవలందించే స్టార్‌లింక్ భారత్‌లోకి ప్రవేశించడానికి ఇప్పటికే ఎయిర్‌టెల్, రిలయన్స్ జియోతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. ప్రస్తుతం వొడాఫోన్ ఐడియాతోనూ చర్చలు జరుపుతుంది. స్టార్‌లింక్ మార్కెట్‌లో నియంత్రణ అడ్డంకులు, ధరల కారణంగా భారత్‌లో సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉంది.

తగ్గిన మూలధన వ్యయాలు..

"గత ఐదేళ్లలో టెలికాం కంపెనీల ఆదాయం దాదాపు రెట్టింపు అయింది. కంపెనీల ఆదాయం మెరుగుపడుతోంది. నిర్వహణ ఖర్చుల స్థిరీకరణతో పాటు మార్జిన్స్ పెరుగుతున్నాయి. 5జి సేవలు వచ్చిన తర్వాత కంపెనీలు తమ మూలధన వ్యయాలను తగ్గించాయి. 4జి, 5జి వినియోగదారులు పెరుగుతున్న నేపథ్యంలో 2జి వినియోగదారుల సంఖ్య తగ్గుతోంది. రాబోయే ఐదారేళ్లలో ఈ సంఖ్య మరింత తగ్గనుంది. ప్రస్తుతం 25కోట్ల మంది 2జి సేవలను ఉపయోగిస్తున్నారు. ఈ విభాగంలో వొడాఫోన్ ఐడియా అత్యధికంగా 40శాతం, ఎయిర్‌టెల్‌కు 23శాతం వాటా ఉంది. ఇటీవల ఇంటర్నేషనల్ రోమింగ్, ఓటిటి సబ్‌స్క్రిప్షన్ వంటి సేవలు సైతం గణనీయంగా పెరిగాయి." అని సెంట్రమ్ రీసెర్చ్ పేర్కొంది. గతేడాది జులైలో భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా దాదాపు 28 శాతం వరకు టారీఫ్‌లను పెంచిన విషయం తెలిసిందే. మరోమారు పెంచడమంటే వినియోగదారులపై తీవ్ర భారం మోపడమేననే ఆందోళనలు వ్యక్తం అవుతోన్నాయి.

కొవ్వాడ అణు విద్యుత్ ప్లాంట్ ఫిర్యాదులను జిల్లా యంత్రాంగమే చూస్తోంది

- కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కొవ్వాడ అణు విద్యుత్ ప్లాంట్ ఫిర్యాదులను జిల్లా యంత్రాంగమే చూస్తోందని కేంద్ర ఫిర్యాదుల, ప్రధాన మంత్రి కార్యాలయ మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. బుధవారం లోక్‌సభలో టిడిపి ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కొవ్వాడ అణు విద్యుత్ ప్లాంట్‌కు ఇప్పటి వరకు మొత్తం రూ.1,382.93 కోట్లు మంజూరైందన్నారు. ఇందులో ప్రాజెక్టు కార్యకలాపాలకు సంబంధించి రూ.170 కోట్లు, భూ సేకరణ, పునరావాసం, పరిహారం ప్యాకేజీకి రూ.1,212.93 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ రూ.1,212.93 కోట్లలో ఇప్పటికే రూ.584.18 కోట్లు (ప్రధాన ప్లాంట్ భూ సేకరణకు రూ.500 కోట్లు), ఆర్అండ్ఆర్ పరిహారానికి ఖర్చు చేశారన్నారు. భూసేకరణ యూనిట్ (ఎల్ఎయు)కి రూ.6.95 కోట్లు, ఆర్అండ్ఆర్ కాలనీ భూమికి రూ.77.234 కోట్లు ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఆర్అండ్ఆర్ ఒప్పందం ప్రకారం ఆర్అండ్ఆర్ కాలనీ, సంబంధిత సౌకర్యాల నిర్మాణానికి రూ.427.5 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. బ్యాలెన్స్ మొత్తం రూ.201.25 కోట్లు ప్రభుత్వ భూమి, జీవనోపాధి మద్దతు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం భూసేకరణ ఖర్చుకు కేటాయించినట్లు చెప్పారు. భూసేకరణ (ప్రధాన ప్లాంట్, ఆర్అండ్ఆర్ కాలనీ కోసం), ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబాలకు ఆర్అండ్ఆర్ పరిహారం కోసం రూ.584.18 కోట్లు చెల్లించినట్లు చెప్పారు.

జిరాయితీ ప్రైవేట్ భూమికి ఎకరాకు రూ.18 లక్షలు, డి-పట్టా భూములకు ఎకరాకు రూ.18 లక్షలు, ఆక్రమణ భూమి (ప్రభుత్వం)కి ఎకరాకు రూ.9 లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. శ్రీకాకులం జిల్లా ధర్మవరం వద్ద ఆర్అండ్ఆర్ కాలనీ నిర్మాణం కోసం మొత్తం 190.70 ఎకరాల భూమిని సేకరించామని, రాష్ట్ర ప్రభుత్వ సౌకర్యాల ముసాయిదా ప్రణాళికతో సంప్రదించి సౌకర్యాలను ఖరారు చేస్తుందని అన్నారు. ఆర్అండ్ఆర్ కాలనీ నిర్మాణం పని మంజూరు చేసిన తరువాత 24 నుండి 30 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకారం రాష్ట్ర అధికారులు భూమికి పరిహారంతో పాటు నగదు హక్కులు (2013 చట్టం ప్రకారం) పంపిణీ చేశారని, భూసేకరణకు సంబంధించిన అన్ని విషయాలను నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ నేతృత్వంలోని ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసిందన్నారు. భూసేకరణ, ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబాల నుండి వచ్చిన అన్ని ఫిర్యాదులనూ జిల్లా యంత్రాంగం నిర్వహిస్తోందని తెలిపారు.

ఆందోళన చేస్తున్న రైతులు

మాకు న్యాయం చేయండి

- కోల్డ్ స్టోరేజీ వద్ద రైతుల ఆందోళన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట (ఎన్‌టిఆర్ జిల్లా)

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం తొర్రగుంటపాలెంలోని సాయితిరుమలగిరి అగ్రి ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోల్డ్ స్టోరేజీలో సోమవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో రూ.10 కోట్ల విలువైన పంట బూడిదపాలైంది. రెండు రోజులపాటు ఫైర్ సిబ్బంది శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. తమ పంట అగ్నికి ఆహుతి కావడంతో కోల్డ్ స్టోరేజీ వద్ద బుధవారం రైతులు ఆందోళన చేశారు. అప్పులు తెచ్చి మరీ పంటలు పండించామని, ఇప్పుడు తాము తీవ్రంగా నష్టపోయామని వాపోయారు. కోల్డ్ స్టోరేజీకి సంబంధించిన బీమా గడువు పూర్తయినా ఎందుకు రెన్యువల్ చేయలేదని యాజమాన్యాన్ని నిలదీశారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు. జగ్గయ్యపేట సిఐ పి.వెంకటేశ్వర్లు రైతులను శాంతింపజేశారు. కోల్డ్ స్టోరేజీలో నిల్వ ఉంచిన సరుకు వివరాల పత్రాలను అందజేయాలని రైతులు రెవెన్యూ అధికారులు కోరారు. జగ్గయ్యపేట తహశీల్దార్ ఫిర్యాదు మేరకు కోల్డ్ స్టోరేజీ యజమాని రావూరి శ్రీనివాసరావుపై ఎస్ఐ జి.రాజు కేసు నమోదు చేశారు.

భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు 70 శాతం పూర్తి

- తారకరామ ప్రాజెక్టు పూర్తితో నీళ్లు
- విజయనగరం కలెక్టర్ బిఆర్ అంబేద్కర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు దాదాపు 70 శాతం పూర్తయ్యాయని విజయనగరం కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. సచివాలయంలో బుధవారం రెండోరోజు కలెక్టర్ల సదస్సులో ఆయన జిల్లా ప్రగతి గురించి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాను మ్యాంగో క్లస్టర్ జోన్‌గా ఏర్పాటు చేసే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. భోగాపురం విమానాశ్రయం నిర్మాణ పనుల కారణంగా జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరముందని, డిమాండ్‌కు తగ్గట్లు ఇసుక లభ్యతకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భోగాపురం విమానాశ్రయానికి దగ్గర్లో ఒక ఫైవ్‌స్టార్ హోటల్ కూడా రాబోతుందని, విమానాశ్రయం పూర్తయిన తర్వాత విమానాశ్రయానికి రోజుకు 5 ఎంఎల్‌డి (మిలియన్ ఆఫ్ లీటర్స్ పర్ డే) నీళ్లు సరఫరా చేయాల్సి ఉంటుందని, ఇందుకోసం తారకరామ ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఒక డ్రోన్ ఏర్పాటు చేస్తున్నామని, విజయనగరం ప్రభుత్వాస్పత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పైడితల్లి ఆలయం, రామతీర్థం ఆలయాలను పర్యాటక క్షేత్రాలుగా అభివృద్ధి చేసి పర్యాటక రంగంలోనూ జిల్లాలో ఆదాయం పెంచుతామన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన గిరిజన విశ్వవిద్యాలయంలో జూన్ నెల నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు.

డోలీ రహిత జిల్లాగా పార్వతీపురం మన్యం

- కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పార్వతీపురం మన్యం జిల్లాను డోలీల రహిత జిల్లాగా మార్చడానికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని జిల్లా కలెక్టర శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. సచివాలయంలో నిర్వహిస్తున్న కలెక్టర్ల సదస్సులో జిల్లా ప్రగతిపై ఆయన బుధవారం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. జిల్లాలో గిరిజనం ఎక్కువగా ఉన్నారని, కొండ ప్రాంతాల్లో రహదారి సదుపాయం లేక డోలీలు ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఆ పరిస్థితి లేకుండా, 250 మంది ప్రజలున్న ఆవాసాలకు కూడా రహదారి నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. అరకు కాఫీకి బ్రాండ్ ఇమేజ్ వచ్చిందని, అలాగే మన్యం ప్రాంతంలో జీడి పప్పు, అపరాలు సాగును ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. జీడి పప్పుకు కూడా బ్రాండ్ ఇమేజ్ వచ్చేలా చేస్తామన్నారు. జిల్లాలో రక్తహీనత ఎక్కువగా ఉందని, దీన్ని తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కంటైనర్లలో హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం తలసరి ఆదాయం రూ.1.67 లక్షలుగా ఉందని, దాన్ని వచ్చే ఏడాదికి రూ.1.94 లక్షలకు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా ప్రగతికి పర్యాటక రంగం ఎంతో దోహదపడుతుందని, ఈ రంగంలో జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జిల్లాలో గిరిజన ఇంజినీరింగ్ కళాశాల నిర్మాణ పనులు 60 శాతం పూర్తయినట్లు తెలిపారు.

ధర లేక గోదాముల్లోనే మిర్చి

- గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మిర్చి ఎగుమతి ఆశాజనకంగా లేకపోవడంతో ధరల కోసం రైతులు తమ పంటను గోదాముల్లోనే భద్రపరచుకుంటున్నారని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి వెల్లడించారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో జిల్లా ప్రగతి గురించి బుధవారం ఆమె వివరించారు. గుంటూరులో మిర్చి సాగు విస్తారంగా చేస్తారని, ప్రస్తుతం జిల్లాలోని శీతల గోదాముల్లో 40 లక్షల బస్తాల మిర్చి ఉందన్నారు. రానున్న సెప్టెంబర్‌లో చిల్లీ కాంక్లేవ్ పేరుతో సదస్సు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గుంటూరు నగరంలో భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ నిర్మాణం దీర్ఘకాలిక సమస్యగా ఉందన్నారు. దీని నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సాయం అవసరమని కోరారు. గుంటూరు చానెల్‌ను రూ.625 కోట్లతో ఆధునీకరించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని చెప్పారు.

ఎరువుగా గుర్రపు డెక్క ఆకు : పశ్చిమ గోదావరి కలెక్టర్ నాగరాణి

సాగునీటి కాలువల్లో విస్తారంగా పెరిగే గుర్రపు డెక్క ఆకును ఎరువుగా మార్చి సద్వినియోగం చేసుకునే దిశగా కృషి చేస్తున్నామని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వెల్లడించారు. ఈ దిశగా ముందుకొచ్చే సంస్థలకు ప్రోత్సహించే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లాలో సాగునీటి కాలువల్లో గుర్రపు డెక్క ఆకు విపరీతంగా పెరుగుతుందని, ఇది సాగునీటి ప్రవాహానికి కూడా ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో తలసరి ఆదాయం రూ.3.50 లక్షలు సాధించాలన్నది తమ లక్ష్యమన్నారు.

వర్షాకాలంలోపే
బుడమేరు గండ్లు పూడ్చివేత : ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా

రాబోయే వర్షాకాలంలోపు బుడమేరు వరద మళ్లింపు కాలువలకు పడిన గండ్లు పూడ్చివేత కార్యక్రమం చేపట్టనున్నామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా తెలిపారు. మున్నేరు వాగు గండ్లు మరమ్మతులు చేస్తున్నామని తెలిపారు. తిరువూరు నియోజకవర్గంలో కిడ్నీ వ్యాధులు ప్రబలడానికి గల కారణాలపై జోద్‌పూర్‌లోని ఐసిఎంఆర్ నిపుణులతో అధ్యయనం చేయించాలని సంకల్పించామన్నారు. విజయవాడ ఆటోనగర్‌లో సుమారు లక్షమంది మెకానిక్‌లు అవసరమని, ఈ డిమాండ్‌కు తగ్గ చర్యలు తీసుకుంటామని చెప్పారు.

4 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ : ఏలూరు కలెక్టర్ వెట్రిసెల్వి

ఏలూరు జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి 4 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ సిద్ధంగా ఉందని ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి చెప్పారు. పరిశ్రమలు, ఎంఎస్ఎంఇలు స్థాపించడానికి ముందుకొచ్చే వారి కోసం భూములు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలో పామాయిల్ విస్తృతంగా సాగుచేయడానికి ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు.

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు నాయకులు డిసిహెచ్ వెంకటేశ్వరరావు

కార్మికులను తగ్గిస్తే ఉత్పత్తి ఎలా సాధ్యం : సిఐటియు

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో కార్మికులను తగ్గిస్తే ఉత్పత్తి ఎలా సాధ్యమని సిఐటియు నాయకులు డిసిహెచ్.వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 1504వ రోజుకు చేరాయి. దీక్షలనుద్దేశించి డిసిహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్లాంట్‌లో పూర్తి స్థాయి ఉత్పత్తి తీయడానికి అవసరమైన అధికారులు, కార్మికుల సంఖ్య తగ్గుతోందన్నారు. విఆర్ఎస్ ద్వారా 1126 మంది అధికారులు, కార్మికులు తగ్గారన్నారు. దీనికితోడు ఉద్యోగ విరమణతో ఈ ఏడాది మరో 1329 మంది తగ్గనున్నారని తెలిపారు. ఇప్పుడున్న కాంట్రాక్ట్ కార్మికులను ప్రతి మూడు నెలలకూ 1400 మంది చొప్పున ఈ సంవత్సరాంతానికి 5600 మందిని తగ్గిస్తే ఉత్పత్తి ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం, యాజమాన్యం.. కార్మిక హక్కులను హరిస్తూ, ప్లాంటును నిర్వీర్యం చేస్తున్న ఈ సమయంలో ఐక్య పోరాటాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి మాట్లాడుతూ కార్మిక హక్కులను రక్షించడానికి కంకణబద్ధులమై ఉద్యమించాలని కోరారు. కాంట్రాక్టు కార్మికులు ఈ నెల 28న తలపెట్టిన ఒకరోజు సమ్మెకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు డి.శ్రీనివాస్, మురళి, పి.శ్రీనివాసరాజు, సత్యనారాయణ, ఎస్ఎన్.మూర్తి, కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వం జవాబుదారీతనంతో పని చేయాలి

- వరి చేలు ఎండిపోకుండా సాగు నీరు అందించాలి
- ప్రజా చైతన్య యాత్రలో వి.శ్రీనివాసరావు

అల్లూరి జిల్లా చింతూరు ఐటిడిఎకు ర్యాలీగా వెళ్తున్న గిరిజనులు

అంబేద్కర్ కోనసీమ జిల్లా తాండవపల్లిలో సమస్యలపై మహిళల నుంచి వినతిపత్రం స్వీకరిస్తున్న వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం జవాబుదారీతనంతో పని చేయాలని ప్రజా చైతన్య యాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా రెండవ రోజైన బుధవారం వద్దిగూడెం, కామనగరువు బుదుగువారిపేట, వస్సి చింతలపూడి అంబేద్కర్ నగర్, అయితాబత్తుల వారిపేట గ్రామాల్లో ఆయన పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్యపై మహిళలు ఏకరువు పెట్టారు. పంట కాలువలు పూడికతీత లేకపోవడంతో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని పలువురు రైతులు వాపోయారు. నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో జీవనం కష్టంగా మారిందని, విద్యుత్ ఛార్జీలు ఇటీవల పెరిగిపోయాయని పలువురు బృందం వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. అమలాపురం పట్టణం వడ్డిగూడెంలోని వసతి గృహాలను శ్రీనివాసరావు సందర్శించి విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. వసతి గృహాల్లో గదులు చాలడంలేదని, అన్నం ఉడకడం లేదని, ఉడకని అన్నం తినలేకపోతున్నామని వారు తెలిపారు. తాండవపల్లిలో ఉపాధి హామీ కార్మికులతో మాట్లాడి తాగునీరు, వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులను, రాజకీయ నాయకులను నిలదీయాలన్నారు. గ్రామాల్లో ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామసభలు నిర్వహించి సమస్యలను గుర్తించాలన్నారు. ఈ యాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

పోడు భూముల కోసం చింతూరు ఐటిడిఎ ముట్టడి

పోడు భూములకు పట్టాలివ్వాలని, గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, వలస ఆదివాసీల గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, పోలవరం ఆర్ అండ్ ఆర్ సమస్యలపోటుగా పరిహారం పట్ల ప్రభుత్వం త్వరితగతిన ఏర్పాట్లు చేయాలని, రేషన్ కార్డుల సమస్యను పరిష్కరించాలని, కొత్త పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజనులు బుధవారం అల్లూరి జిల్లా చింతూరు ఐటిడిఎను ముట్టడించారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం ఆధ్వర్యాన గిరిజనులు ర్యాలీగా వెళ్లి ఐటిడిఎ కార్యాలయాన్ని ముట్టడించారు. ఐటిడిఎ అలంకారప్రాయంగా ఉందని, ప్రజలకు ఎటువంటి సేవలూ అందించడం లేదని, తక్షణమే పిఒ వచ్చి తమ సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం వద్ద బైఠాయించారు. సమాచారం అందుకున్న ఐటిడిఎ పిఒ అపూర్వ భరత్ ధర్నా వద్దకు చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. గ్రామాల్లో సమస్యలపై శాఖల వారీగా అధికారులను పంపించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తునికాకు సంబంధించి అటవీశాఖ అధికారులతో మాట్లాడి చర్య జరుపుతామన్నారు. ఏప్రిల్ 15వ తేదీ నాటికి పోలవరం పిడిఎఫ్ ప్రకారం ఒక్కో గ్రామాన్ని తీసుకొని సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ప్రజా సమస్యలపై సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో మార్చి ఎనిమిది నుండి 25 వరకు నిర్వహించిన ప్రజాచైతన్య యాత్రలో ప్రజలు ఏకరువు పెట్టిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. పలువురు పేదలు తమ సమస్యలపై దరఖాస్తులను తీసుకొచ్చి ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, హామీ పత్రాలు ఇచ్చిన వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ట్రూ అప్ ఛార్జీలు, నిత్యావసర సరుకుల భారాలతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు.

కర్నూలు మున్సిపల్ కార్యాలయం ముట్టడి

కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సిపిఎం ఆధ్వర్యంలో పేదలు ముట్టడించారు. కాలనీల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మించాలని, రద్దు చేసిన ఫ్లాట్ ఆలోగానే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం అడిషనల్ కమిషనర్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. కర్నూలు జిల్లా ఆదోని, గోనేగండ్ల, ఆలూరు, నంద్యాల జిల్లా నందికొట్కూరులోనూ స్థానిక సమస్యలు పరిష్కరించాలని ధర్నాలు చేపట్టారు. విశాఖ జిల్లా భీమిలి మండలం బాలాజీనగర్, యాతపేట, ములగాడ మండలం హనుమాన్‌నగర్ కొండవాలు ప్రాంతం, నగరంలోని 14వ వార్డు చిట్టిబాబు కాలనీ ప్రాంతాల్లో సిపిఎం ప్రజాచైతన్యయాత్రలు నిర్వహించారు.

సదస్సులో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

కడప ఉక్కు పట్ల చిత్తశుద్ధి లేని ప్రభుత్వాలు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు

కడప ఉక్కుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. 'కడప ఉక్కు-ఆంధ్రుల హక్కు' అనే అంశంపై వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరులోని ఎన్‌జిఒ హోంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సదస్సు నిర్వహించారు. ప్రొద్దుటూరు పట్టణ కమిటీ కార్యదర్శి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. విభజన హామీల్లో ఏ ఒక్కటీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. 2025 రాష్ట్ర బడ్జెట్‌లోగానీ కేంద్ర బడ్జెట్‌లో గానీ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమలో ఉన్న ఎపిజిబి బ్యాంకును, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను రాజధాని అమరావతికి తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రాయలసీమ అభివృద్ధి కావాలంటే కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని పాలక, ప్రతిపక్షాలు బిజెపి వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమ బాట పట్టాలని కోరారు. ప్రతి గ్రామం నుంచి పార్లమెంట్ నియోజకవర్గం స్థాయి వరకూ కడప ఉక్కు ఉద్యమ వాణి వినిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మనోహర్, అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీ పాల్గొన్నారు.

టిడిపి, వైసిపి నాయకుల మధ్య ఘర్షణ

- 144 సెక్షన్ విధించిన పోలీసులు

ప్రజాశక్తి - రాప్తాడు (శ్రీసత్యసాయి జిల్లా)

శ్రీసత్యసాయి జిల్లా రామగిరిలో ఎంపిడిఒ కార్యాలయం వద్ద టిడిపి, వైసిపి నాయకుల మధ్య బుధవారం ఘర్షణ చోటు చేసుకుంది. ఈ సందర్భంగా దాడులు జరిగాయి. వైసిపి నాయకుల వాహనాలను టిడిపి నాయకులు ధ్వంసం చేశారు. వైసిపి నాయకులను ఎంపిడిఒ కార్యాలయంలో నిర్బంధించారు. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...

మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, వైసిపి లీగల్ సెల్ నాయకులు న్యాయవాది కురుబ నాగిరెడ్డి, రాప్తాడు వైస్ ఎంపిపి బోయ రామాంజనేయులు, వలంటరీ విభాగం శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎం కోవెల హరినాథ్ రెడ్డి కలిసి రామగిరి ఎంపిపి ఎన్నికకు సంబంధించి బి ఫాం అందజేసేందుకు ఎంపిడిఒ కార్యాలయానికి వచ్చారు. అప్పటికే అక్కడ ఉన్న టిడిపి నాయకులు వారి వాహనంపై దాడి చేసి ధ్వంసం చేశారు. అంతటితో ఆగకుండా బోయ రామాంజనేయులు, ముష్టికోవెల హరినాథరెడ్డి, న్యాయవాది నాగిరెడ్డిపైనా దాడి చేసి ఎంపిడిఒ కార్యాలయంలోకి లాక్కెళ్లి బంధించారు. ఈ ఘటనలతో రామగిరిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇరు పార్టీల నాయకులు రాడ్లు, కర్రలతో దాడులు చేసుకున్నారు. ఈ ఘటనలో పలు వాహనాలు ధ్వంసం అయ్యాయి. పోలీసులు పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఎస్‌పి ఆదేశాల మేరకు ధర్మవరం డిఎస్‌పి హేమంత్ అక్కడికి చేరుకున్నారు. వాహనాలను స్టేషన్‌కు తరలించారు. రామగిరి ఎంపిపి ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి సంఘటనలూ చోటు చేసుకోకుండా ఎస్‌పి ఆదేశాల మేరకు రామగిరిలో 144 సెక్షన్ విధించారు.

పోలీసుల అదుపులో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి : రామగిరి ఎంపిడిఒ కార్యాలయం వద్ద టిడిపి, వైసిపి శ్రేణుల మధ్య ఘర్షణ చోటు చేసుకోవటంతో వైసిపి శ్రేణులకు మద్దతుగా వెళుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిని జాతీయ రహదారిపై డిఎస్‌పి వెంకటేశ్వర్లు అదుపులోకి తీసుకున్నారు. అక్కడి వెళితే లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందని పోలీసులు ఆయనకు చెప్పారు.

నేడు పోలవరం, 1న బాపట్లలో సిఎం పర్యటన

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి, చిన్నగంజాం

ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం పరిశీలించనున్నారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ ఒకటిన బాపట్ల జిల్లాలో ఆయన పర్యటించనున్నారు. గురువారం ఉదయం పది గంటలకు తాడేపల్లి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి, 10.45 గంటలకు పోలవరం ప్రాజెక్ట్ సైట్‌కు చేరుకుంటారు. అనంతరం ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్ట్ నిర్మాణాలను పరిశీలిస్తారు. అనంతరం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులతో సమీక్షిస్తారు. 3.10 గంటలకు పోలవరం ప్రాజెక్ట్ సైట్‌లోని హెలిప్యాడ్‌కు వచ్చి తాడేపల్లికి చేరుకుంటారు. బాపట్ల జిల్లా పెద్దగంజాం పంచాయతీ పరిధిలోని కొత్త గొల్లపాలెం గ్రామంలో ఏప్రిల్ ఒకటిన సిఎం పర్యటించనున్నారు. పింఛన్ల పంపిణీ అనంతరం, గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, అడిషనల్ ఎస్‌పి విఠలేశ్వరరావుతో కలిసి సిఎం టూర్ కో-ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ బుధవారం పరిశీలించారు.

పల్నాడులో 40 మంది విఆర్‌ఒలు, సర్వేయర్లకు షోకాజులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల (పల్నాడు జిల్లా)

పట్టాదారు పాసు పుస్తకం మంజూరులో రైతుల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేశారనే అభియోగంపై పల్నాడు జిల్లా గురజాల డివిజన్ పరిధిలోని 40 మంది రెవెన్యూ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఆర్‌డిఒ మురళీకృష్ణ తెలిపారు. గురజాలలోని తన కార్యాలయంలో ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ.. రెవెన్యూ అధికారులు, సిబ్బంది పనితీరును తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్‌ఎస్ సర్వే నిర్వహించిందని తెలిపారు. ఈ సర్వేలో 28 మంది విఆర్‌ఒలు, 12 మంది విలేజ్ సర్వేయర్లపై రైతులు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ వివరాలను జిల్లా సంయుక్త కలెక్టర్, ఆర్‌డిఒకు పంపడంతో ఆయన నోటీసులు జారీ చేశారన్నారు. వెంటనే లిఖిత పూర్వకంగా సంజాయిషీ ఇవ్వాలని, లేకుంటే క్రమశిక్షణ చర్యల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతామని నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలిపారు. నోటీసులు అందుకున్నవారు గత 5 నెలలుగా చేసిన పనుల వివరాలు, రికార్డులు మొత్తం పరిశీలిస్తామని, లబ్ధిదారుల వద్ద కూడా వివరాలు సేకరించి నివేదికను జిల్లా అధికారులకు పంపుతామని చెప్పారు.

పోలీసుల విచారణకు వైసిపి కార్యకర్త పవన్‌కుమార్

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

వైసిపి కార్యకర్త పవన్‌కుమార్ బుధవారం పులివెందుల పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న సునీల్‌కుమార్ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పవన్‌పై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల విడుదలైన 'హత్య' సినిమాలో తనను, తన తల్లిని అవమానించే విధంగా చూపించారని, వివేకాను హత్య చేసిన సన్నివేశాలను 'వైఎస్ అవినాష్ అన్న యూత్' పేరుతో ఉన్న వాట్సాప్ గ్రూపులో వైరల్ చేస్తున్నారని పవన్‌కుమార్‌పై సునీల్ ఫిర్యాదు చేశారు. డిఎస్‌పి మురళీ నాయక్ అందుబాటులో లేకపోవడంతో పవన్‌కుమార్‌ను విచారణ చేయకుండా ఇంటికి పంపించారు. తదుపరి విచారణ ఎప్పుడన్నది సమాచారం ఇస్తామని చెప్పి పంపించేశారు.

బలభద్రపురంలో హెల్త్ ఎమెర్జెన్సీ

- సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురంలో హెల్త్ ఎమెర్జెన్సీ ప్రకటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు తెలిపారు. రాజమహేంద్రవరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేన్సర్ విస్తృతిపై సమగ్ర పరిశీలన చేపట్టి ప్రజారోగ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని డిమాండ్ చేశారు. బలభద్రపురంలో గత వారం రోజుల్లోనే కేన్సర్‌తో ఇద్దరు మృతి చెందారన్నారు. బలభద్రపురంతోపాటూ సింగంపల్లి, నల్లమిల్లి, బాలవరం, దొంతమూరు, కాపవరం గ్రామాల్లో సుమారు 50 వేల జనాభా ఉందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌లో గత రెండు రోజుల్లో ఒపి నమోదు 260కి మించలేదని, దీని ఆధారంగా సాధారణ సగటు రేటు కంటే తక్కువగా కేన్సర్ కేసులున్నాయని వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించడం సరికాదన్నారు. బలబద్రపురం తోపాటు పరిసర నాలుగు గ్రామాల్లోనూ మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. గడిచిన రెండేళ్లలో బలభద్రపురంలోనే 25 మంది వరకూ కేన్సర్‌తో మృతి చెందారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందించాల్సిన అవసర ముందన్నారు. బలబద్రపురంలో ఏర్పాటు చేసిన గ్రాసిమ్ పరిశ్రమ కాలుష్య తీవ్రత గురించి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రాసిమ్ సంస్థలో ఎంత మంది స్థానికులకు ఉపాధి కల్పించారో చెప్పాలని నిలదీశారు. గ్రామసభలు నిర్వహించకుండా పరిశ్రమను ఏర్పాటు చేయడం నిబంధనలను ఉల్లంఘించడమేనన్నారు. గ్రాసిమ్ పరిశ్రమలో పనిచేస్తున్న వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికుల వివరాలను వెల్లడించడంతోపాటు, ఫ్యాక్టరీలో రక్షణ చర్యలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

సామర్లకోట కెనాల్‌లో పారిశ్రామిక వ్యర్థాలను విడిచిపెట్టడంతో ఈ ప్రభావం పంటలపై పడుతోందని, కెనాల్‌లో వ్యర్థాలు కలువకుండా చర్యలు చేపట్టాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ వైద్యురాలు అంజలి మృతిపై బొల్లినేని యాజమాన్యం స్పందించాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ల్యాండ్ రోవర్ డిఫెండర్ అక్టా విడుదల

న్యూఢిల్లీ : ల్యాండ్ రోవర్ తన కొత్త హార్డ్‌కోర్ డిఫెండర్ అక్టాను భారత మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ఎక్స్‌షోరూం ప్రారంభ ధరను రూ.2.59 కోట్లుగా నిర్ణయించింది. గతేడాది జులై నుంచే దీని కోసం బుకింగ్స్‌ను తెరువగా.. ప్రస్తుతం అమ్మకాలు, డెలివరీలను ప్రారంభించినట్లు జెఎల్ఆర్ ఇండియా ఎండి రాజన్ అంబా తెలిపారు. ఇందులో 4.4 లీటర్ ట్విన్ టర్బో మిల్డ్ హైబ్రిడ్ వి8 ఇంజిన్‌ను ఉపయోగించింది. కేవలం 4.4 సెకన్లలోనే 0-100 కిలోమీటర్ల వేగాన్ని పుంజుకోగలదు.

అమెజాన్ గిడ్డంగుల్లో గుర్తింపులేని ఉత్పత్తులు

- హైదరాబాద్‌లో 2783 ఉత్పత్తుల సీజ్
- సీజ్ చేసిన బిఐఎస్

హైదరాబాద్ : ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ గిడ్డంగుల్లో గుర్తింపులేని ఉత్పత్తులు బయటపడ్డాయి. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) అధికారుల దాడుల్లో బిఐఎస్ ధ్రువీకరించిన ఐఎస్ఐ మార్కు, రిజిస్ట్రేషన్ మార్కు లేని ఉత్పత్తులను నిల్వ చేశారన్న సమాచారంతో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) హైదరాబాద్ శాఖ అధికారులు అమెజాన్ గోదాములపై దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో పెద్ద ఎత్తున అనుమతులు లేని గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను సీజు చేశారు. బిఐఎస్ హైదరాబాద్ హెడ్ పివి శ్రీకాంత్ ఆదేశాలతో ఆ శాఖ జాయింట్ డైరెక్టర్ రాకేశ్ తన్నీరు, డిప్యూటీ డైరెక్టర్ కెవిన్, ఎస్‌పిఒ అభిసాయి ఇట్ట, శివాజీ బృందం మంగళవారం తనిఖీలు చేసింది. శంషాబాద్‌లోని అమెజాన్ గోదాంలోని తనిఖీల్లో భాగంగా దాదాపు రూ.50 లక్షల పైగా విలువైన 2783 ఉత్పత్తులకు బిఐఎస్ ధ్రువీకరణ లేదని గుర్తించినట్లు తెలిపారు. వీటిని జప్తు చేశారు. వీటిలో 150 స్మార్ట్‌వాచ్‌లు, 15 ఎలక్ట్రిక్ వాటర్ హీటర్లు, 30 సిసిటివి కెమెరాలు, 16 మిక్సర్లు, 10 ప్రెజర్ కుక్కర్లు, 326 వైర్‌లెస్ ఇయర్ బడ్స్, 170 మొబైల్ ఛార్జర్లు తదితర ఉత్పత్తులున్నాయని బిఐఎస్ అధికారులు వెల్లడించారు.

170 పట్టణాలకు అమెజాన్ ఫ్రెష్ సేవలు

దేశంలోని 170కి పైగా పట్టణాలకు అమెజాన్ ఫ్రెష్ సేవలను విస్తరించినట్లు అమెజాన్ ఇండియా ఓ ప్రకటనలో తెలిపింది. ఇందులో చిత్తూరు, విజయవాడ సహా ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాలు, నగరాలున్నాయని వెల్లడించింది. 11,000 కంటే ఎక్కువ మంది రైతుల నుంచి ఉత్పత్తులను సేకరిస్తున్నట్లు పేర్కొంది. 2024 ద్వితీయార్థంలో ఈ విభాగంలో 50 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు పేర్కొంది.

ఏడు రోజుల లాభాలకు తెర

ముంబయి : వరుసగా ఏడు రోజులు సాగిన లాభాల పరంపరకు బుధవారం బ్రేక్ పడింది. ఏప్రిల్ నుంచి భారత్‌పై టారిఫ్‌ల విషయంలో అమెరికా ఎలాంటి నిర్ణయం తీసుకుంటోందనే ఆందోళనతో మదుపర్లు ఆచితూచీ వ్యవహరించారు. దీంతో బిఎస్ఇ సెన్సెక్స్ 729 పాయింట్ల నష్టంతో 77,288కు పరిమితమయ్యింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 182 పాయింట్లు కోల్పోయి 23,486.85 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎన్‌టిపిసి, జొమాటో, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మరోవైపు ఇండస్ ఇండ్ బ్యాంక్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభపడ్డాయి.

తగ్గిన ఈక్విటీ ఎంఎఫ్‌ల ఎయుఎం : పిఎల్ వెల్త్ మేనేజ్‌మెంట్

ఈ ఏడాది ఫిబ్రవరిలో 159 ఫండ్స్ మెరుగైన పనితీరును కనబర్చాయని పిఎల్ వెల్త్ మేనేజ్‌మెంట్ విశ్లేషించింది. అయితే.. 2025లో జనవరిలో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ అసెట్ అండర్ మేనేజ్‌మెంట్ (ఎయుఎం) రూ.24,85,843 కోట్లుగా ఉండగా.. ఫిబ్రవరిలో 6.97 శాతం తగ్గి రూ.23,12,570 కోట్లకు తగ్గిందని వెల్లడించింది. కాగా.. స్మాల్ క్యాప్ ఫండ్స్ అత్యుత్తమ పనితీరును కనబర్చాయని.. 79.31 శాతం స్కీములు తమ బెంచ్‌మార్క్‌ను అధిగమించాయని విశ్లేషించింది.

వినతుల సత్వర పరిష్కారానికి చర్యలు

- సిపిఐ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో అందిన వినతులను పరిష్కరించడంలో లోపాలను సవరించి, వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమం కొందరు అధికారులు, సిబ్బంది అలసత్వం వల్ల నీరుగారిపోతోందని సిఎం చంద్రబాబుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ బుధవారం లేఖ రాశారు. రాష్ట్రంలో 70 శాతం అర్జీలు రెవెన్యూశాఖకు సంబంధించినవే ఉన్నాయని, వీటి పరిష్కారం తీరుపై ఐవిఆర్ఎస్ సర్వేలో 60 శాతం అసంతృప్తి వ్యక్తం చేయడం గమనించాల్సిన విషయమన్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్య ప్రభుత్వం పరిష్కరిస్తుందనే నమ్మకంతో ప్రభుత్వ కార్యాలయాల వద్ద బారులుతీరి నిలబడి వినతులు సమర్పిస్తున్న బాధితులకు నిరాశే ఎదురవుతుందన్నారు. సమస్య పరిష్కరించిన తదుపరి బాధితుడితో కలిసి ఫొటో తీసుకుని పోర్టల్‌లో అప్లోడ్ చేయాల్సిన అధికారులు అర్జీలను, ఇతర పత్రాలను అప్‌లోడ్ చేసి చేతులు దులుపుకోవడం దుర్మార్గమన్నారు. బాధితులకు కనీస సమాచారం ఇవ్వకుండా కొందరు అధికారులు అర్జీలనే మూసేస్తున్నారని చెప్పారు. సమస్యను పరిష్కరించకుండానే 'మీ సమస్య పరిష్కరించబడింది' అంటూ బాధితుల ఫోన్‌లకు సందేశాలు పంపడం విచారకరమన్నారు.

వంశీ ప్రధాన అనుచరులకు రిమాండ్

ప్రజాశక్తి-గన్నవరం (కృష్ణా జిల్లా)

కృష్ణా జిల్లా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ప్రధాన అనుచరులు ఓలుపల్లి మోహనరంగా, ప్రశాంత్‌లకు విజయవాడ సిఐడి కోర్టు బుధవారం రిమాండ్ విధించింది. టిడిపి కార్యాలయం ధ్వంసం కేసులో నిందితులుగా ఉన్న వారిద్దరిని సిఐడి అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇరువురిని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వారిని విజయవాడలోని జిల్లా జైలుకు తరలించారు. అయితే, వంశీ అదే జైల్లో ఉండడం గమనార్హం. ఇదిలా ఉండగా గన్నవరం కోర్టులో ఉన్న వంశీని విచారణకు ఇవ్వాలంటూ ఆత్కూరు పోలీసులు వేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. తేలప్రోలులో ఓ వ్యక్తిని బెదిరించి భూములు రాయించుకున్న కేసులో వంశీని మొదటి ముద్దాయిగా కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. వంశీని విచారణకు ఇవ్వాలని ఆత్కూరు పోలీసులు పిటిషన్ వేశారు. విచారణ అనంతరం న్యాయమూర్తి తీర్పును వచ్చే నెల 8వ తేదీ వరకు రిజర్వు చేశారు.

చెక్కును టిటిడి ఛైర్మన్‌కు అందిస్తున్న దాత

టిటిడికి రూ.1.01 కోట్లు విరాళం

ప్రజాశక్తి- తిరుమల

శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రాజమహేంద్రవరానికి చెందిన తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు, నున్న సరోజినిదేవి దంపతులు బుధవారం రూ.1,01,11,111లు విరాళంగా అందించారు. చెక్కును టిటిడి ఛైర్మన్ బిఆర్.నాయుడు, అదనపు ఇఒ వెంకయ్య చౌదరి స్వీకరించి వారికి అభినందనలు తెలిపారు.

కొడాలి నానికి అస్వస్థత - ఎఐజి ఆస్పత్రిలో చికిత్స

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మాజీ మంత్రి, వైసిపి నేత కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు. తీవ్రమైన కడుపునొప్పితో ఆయన బుధవారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఎఐజి ఆస్పత్రిలో చేరారు. గ్యాస్ట్రిక్ సమస్య ఉన్నట్లు గుర్తించిన వైద్యులు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ క్రమంలో గుండె సంబంధిత సమస్య ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. కొడాలి నానికి చికిత్స కొనసాగుతోందని ఎఐజి ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.

ప్రజా సమస్యలు, సభా హక్కుల పరిరక్షణకు కృషి

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజా సమస్యలు, సభ్యుల హక్కుల పరిరక్షణకు శాసనసభ కమిటీల సభ్యులు కృషి చేయాలని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఇటీవల నియమించిన నియమాల కమిటీ, సభా హక్కుల కమిటీ, నైతిక విలువల కమిటీ, ప్రభుత్వ హామీల అమలు కమిటీ, అర్జీల కమిటీల సభ్యులతో బుధవారం అసెంబ్లీలోని కమిటీ హాలులో ప్రారంభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. కమిటీలోని సభ్యులకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ స్పీకర్, అర్జీల కమిటీ అధ్యక్షులు కె రఘురామ కృష్ణరాజు, విశేషాధికారాల కమిటీ అధ్యక్షులు పితాని సత్యనారాయణ, ప్రభుత్వ హామీల కమిటీ అధ్యక్షులు కామినేని శ్రీనివాస్, నైతిక విలువల కమిటీ అధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్‌తో పాటు పలువురు సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర వివరణ ఇచ్చారు.



విక్రయ నోటీసు

ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ డెబ్టార్స్ కు వ్యక్తిగత హామీదారుల కొరకు బ్యాంక్రప్సీ) రెగ్యులేషన్స్, 2019 యొక్క రెగ్యులేషన్ 27 తో చదువుతూ ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ 2016 క్రింద

శ్రీమతి. మలిరెడ్డి శాంతి యొక్క బ్యాంక్రప్టసీ ప్రక్రియలో
బ్యాంక్రప్టసీ ట్రస్టీ కార్యాలయం : బి-725, పశ్చిమ ప్లాజా, ఓయు కాలనీ, హెచ్ ఎస్ దర్గ, హైదరాబాద్-500008

ఇ-వేలం
దివాలా ట్రస్టీ ద్వారా అమ్మకానికి ఉంచిన దివాలా ఎస్టేట్‌లో భాగమైన దివాలా ప్రక్రియలో శ్రీమతి మలిరెడ్డి శాంతి యొక్క క్రింది అసెట్స్ మరియు ఆస్తులు.

అసెట్స్ వివరణ	రిజర్వు దర	ఇఎమ్‌డి	బిడ్ పెంపుదల మొత్తం
శ్రీమతి. మలిరెడ్డి శాంతి పేరుతో ఏలూరు అలివీడు గ్రామం వద్ద ఉన్న సర్వే నం.134/2 మరియు 135 లో మామిడి తోట వ్యవసాయ భూమి ఎ.లు. 17-33 గుం.లు.	Rs. 3.46 crores	Rs. 34 lacs	Rs. 2 lacs

1. ఈ అమ్మకం **"ఎక్కడ ఉన్నది అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా", "ఏది ఉందో అది"**, "ఎటువంటి రికోర్స్ లేకుండా" ప్రాతిపదికన జరుగుతుంది.
2. ఈ అమ్మకం దిగువసంతకందారు ద్వారా ఇ-వేలం వేదిక వద్ద జరుగుతుంది (ఒక్కొక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
3. ఇ-వేలం విక్రయం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు, ఆసక్తిగల దరఖాస్తుదారులు/పార్టీలు పూర్తి ఇ-వేలం ప్రక్రియ డాక్యుమెంట్ https://www.bankeauctions.com వద్ద అందుబాటులో ఉంది లేదా దివాలా ట్రస్టీకి ఇ మెయిల్ పంపడం ద్వారా పొందవచ్చు.
4. ఇ-వేలం వివరాల కొరకు శ్రీ.పి.ధరణి కుమార్, ఫోన్ నం.9948182222, ఇ మెయిల్ : telangana@c1india.com లేదా దివాలా ట్రస్టీ : helapuri.pirp@gmail.com
5. ఆసక్తిగల పార్టీలు / బిడ్డరుదారులు పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లను సందర్శించి బిడ్‌ను సమర్పించవలసిందిగా అభ్యర్థించబడ్డారు.
6. దివాలా ట్రస్టీకి ఇ-వేలం యొక్క ఏవైనా నిబంధనలు మరియు షరతులను అంగీకరించడానికి లేదా రద్దు చేయడానికి లేదా పొడిగించడానికి లేదా సవరించడానికి హక్కు ఉంది.
7. బిడ్ డాక్యుమెంట్ల సమర్పణ కొరకు చివరి తేది మరియు సమయం : **10.04.2025, సా.5.00 గం.**
8. ఇఎమ్‌డి డిపాజిట్, సైట్ సందర్శనం, డాక్యుమెంట్ల అందుబాటు కొరకు చివరి తేది మరియు సమయం : **17.04.2025, సా.5 గం.**
9. ఇ వేలం తేది మరియు సమయం : **19.04.2025, ఉ.11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య**

రాజేష్ చిల్లలె
IBBI/IPA-001/IP-P00699/2017-2018/11226
శ్రీమతి. మలిరెడ్డి శాంతి యొక్క దివాలా ప్రక్రియలో దివాలా ట్రస్టీ

ప్రదేశం : హైదరాబాద్
తేది : 27.03.2025

సంపాదకీయం

వ్యంగ్యాన్నీ సహించరా..!

స్టాండప్ కమేడియన్ కునాల్ కమ్రా లక్ష్యంగా మహారాష్ట్రలోని పాలక పక్షం, దాని అనుచర గణాలు చెలరేగిపోతున్న తీరు దారుణం. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై కునాల్ కమ్రా చేసిన వ్యంగ్య వ్యాఖ్యను ఏ మాత్రం సహించలేని అధికారంలో ఉన్న ఎన్‌డిఎ కూటమి హింసాత్మక చర్యలకు దిగింది. ఆయన ప్రదర్శన చేసిన హేబిటేట్ స్టూడియోపై పాలక కూటమి గూండాలు ఒకవైపు దాడి చేయగా, మరోవైపు మున్సిపల్ అధికారులు స్టూడియోలోని పలు భాగాలను కూల్చివేశారు. కమ్రాను అడ్డగించడం, బెదిరించడంతో పాటు ఆయనపై అనేక కేసులను పోలీసులు నమోదు చేశారు. విమర్శను సహించలేని కూటమి ప్రభుత్వం ఒక వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని చేపట్టిన ఈ బరితెగింపు చర్యలు నిస్సందేహంగా కక్ష సాధింపు మాత్రమే గాక, భావ ప్రకటనా స్వేచ్ఛను కాలరాయడమే! ప్రజాస్వామ్యంలో విమర్శకు ఎంతో ప్రాధాన్యత ఉందంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తనదైన శైలిలో సూక్తిముక్తావళి పఠించిన కొద్ది రోజుల్లోనే ఆయన నేతృత్వంలోని కూటమి పాలించే రాష్ట్రంలోనే ఈ సంఘటన చోటు చేసుకోవడం మాటలకు, చేతలకు పొంతన లేని తనానికి నిదర్శనం. బిజెపి, ఎన్‌డిఎ కూటమి పాలనలోని రాష్ట్రాల్లో ఒక దాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న ఈ తరహా పరిణామాలు అక్కడి ప్రభుత్వాలు మూకహింసనే చట్టంగా మార్చుకుంటూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్న తీరుకు తార్కాణాలు.

పెద్దగా పేరులేని ఒక రాజకీయ నాయకుడి ఎదుగుదలను వివరిస్తూ సాగిన హిందీ సినిమా పాటను తన ప్రదర్శనలో అనుకరించిన కునాల్ గద్దార్ (ద్రోహి) అనే పదాన్ని ఉపయోగించారు. దీనిని ఏమాత్రం సహించలేని అక్కడి పాలకపక్షం, తన అధికారాన్ని ఉపయోగించడంతో పాటు, గూండాలను ఆయనపైకి ఉసిగొల్పుతోంది. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ శాసనసభ వేదికగా భావవ్యక్తీకరణ స్వేచ్ఛపై దాడి చేశారు. ఆయన సమక్షంలోనే శివసేన ఎంఎల్‌ఎ ముర్జి పటేల్ రెండు రోజుల్లో క్షమాపణ చెప్పకపోతే కునాల్ కమ్రాను వీధుల్లోకి తిరగనిచ్చేది లేదని హెచ్చరించారు. ఆ వెంటనే వరుస సంఘటనలు చోటుచేసుకోవడం గమనార్హం. ముంబయి పోలీసులు కమ్రాపై భారతీయ న్యాయ సంహిత కింద ప్రజలకు హాని కలిగించడం, వారి మధ్య శత్రుత్వాన్ని రగిలించడం తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కమ్రా చేసిన వ్యాఖ్యకు ప్రజలకు హాని కలిగించడం ఏమిటో అర్థం కాదు. పరువు నష్టం సెక్షన్ల కింద కూడా ముంబయి పోలీసులు కేసు నమోదు చేయడం చర్చనీయాంశంగా మారింది. వ్యక్తిగత హోదాలో వ్యక్తులు మాత్రమే పెట్టవలసిన ఈ కేసును పోలీసులు ఎలా నమోదు చేస్తారన్న ప్రశ్నకు వారి వద్ద నుండి సమాధానం లేదు. ఈ కేసుల తతంగం ఒకవైపు నడుస్తుండగానే మరోవైపు గూండాల గుంపు ఒకటి కమ్రా ప్రదర్శన ఇచ్చిన హేబిటేట్ వేదికపై విరుచుకుపడి ధ్వంసం చేసింది. ఈ విధ్వంసకాండ జరుగుతుండగానే రంగ ప్రవేశం చేసిన బృహత్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ తన వంతు విధ్వంసాన్ని పూర్తి చేసింది. ఆ వేదికకు సంబంధించిన కట్టడంలో మిగిలిన అక్రమాలను కూడా వెలికి తీసి కూల్చివేస్తామని ప్రకటించింది.

రాజకీయల్లో ఈ తరహా విమర్శ కొత్త కాదు. పార్టీ ఫిరాయింపు సంఘటనల్లో ఇటువంటి మాటలు వినపడుతుంటాయి. ఇప్పుడు షిండే కొమ్ము కాస్తున్న నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) నేత అజిత్ పవార్ సైతం తన ప్రత్యర్థులనుద్దేశించి గతంలో ఈ ద్రోహ పదాన్ని ఉపయోగించిన విషయాన్ని పరిశీలకులు ప్రస్తావిస్తున్నారు. ఇక రాజకీయాలపై జరిగే కళాత్మక ప్రదర్శనల్లో వ్యంగ్యం చోటుచేసుకోవడం అసాధారణమేమీ కాదు. ఇటువంటి కారణాల చేతనే బహిరంగ క్షమాపణ చెప్పాలన్న మహారాష్ట్ర ప్రభుత్వ డిమాండ్‌ను కునాల్ కమ్రా తిరస్కరించారు. అదే సమయంలో చట్టబద్ధమైన దర్యాప్తునకు సహకరిస్తానని, కోర్టులు ఆదేశిస్తే క్షమాపణ చెబుతానని ఆయన ప్రకటించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఏకపక్ష, కక్ష సాధింపు చర్యలు మానుకొని, కమ్రాపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలి. అప్పటి వరకు కమ్రాకు బాసటగా నిలవడం ద్వారా భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత! అక్రమ కేసులు, దాడులు, నిర్బంధంతో కళాకారుల గొంతు నొక్కడం అసాధ్యమన్న విషయాన్ని ఎన్‌డిఎ నేతలు గమనించాలి.

మహనీయుల మాట



వ్యక్తిగత ఆస్తి అనేది సాంఘిక, ఆర్థిక, రాజకీయ అసమానతలకు మూలం. వ్యక్తిగత ఆస్తుల వలననే సమాజానికి హాని కలుగుతుంది.

- జీన్ జాక్ రూసో,
ఫ్రెంచి విప్లవ కాలం నాటి ప్రసిద్ధ తత్వవేత్త.

విశ్లేషణ

విద్యుత్ మాయాజాలం

సిహెచ్. బాబూరావు



వైసిపి-తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి ఒకరిపై మరొకరు విమర్శలు గుప్పించుకోవటం, మేము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని నమ్మబలకటం చూస్తున్నాం. విద్యుత్ ప్రైవేటీకరణ, సంస్కరణలు, బడా కార్పొరేట్ కంపెనీల దోపిడీ విషయంలో వీరందరిదీ ఒకటే దారి. దోపిడీ రూపం, చార్జీల పేర్లు మారినా...భారాలు తప్పవు. వీటికి ప్రత్యామ్నాయ విధానాలను సిపిఎం, వామపక్షాలు మాత్రమే చూపుతున్నాయి. దశాబ్దాలుగా పోరాడుతున్నాయి. 2000 సంవత్సరంలో విద్యుత్ సంస్కరణలపై బషీర్‌బాగ్ పోరాటంలో ముగ్గురు కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారు. ఈ పోరాట ఫలితంగానే ఆ నాడు సంస్కరణ వేగం తగ్గింది, చార్జీల పెంపు కొంత కాలం ఆగింది. ఇప్పుడు వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు తాత్కాలికంగా ఆగాయి. ప్రజలు నూతన దోపిడీ రూపాలను గమనించి విద్యుత్ భారాలకు కారణమైన సంస్కరణలపై పోరాటం సాగించాలి.

గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం రూ.32 వేల కోట్ల విద్యుత్ భారాలను జనం నెత్తిన మోపింది. కూటమి పార్టీలు, చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని మాట ఇచ్చారు. ప్రజలు నమ్మి గెలిపించారు. అధికారంలోకి వచ్చిన 9 నెలలలో చార్జీలు పెంచలేదని, రాబోయే నాలుగేళ్లు భారం వెయ్యబోమని చంద్రబాబు నమ్మబలుకుతున్నారు. ఇది పచ్చి అబద్ధం. గత తొమ్మిది నెలల్లో రెండు దఫాలుగా రూ.15,485 కోట్ల విద్యుత్ సర్దుబాటు చార్జీల భారాన్ని మోపి ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు.

ప్రపంచ బ్యాంకు షరతులకు లొంగి ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం 1998 నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు పెట్టింది. విద్యుత్ సంస్థలను మూడు ముక్కలు చేశారు. ఉత్పత్తి రంగంలో ప్రైవేటు సంస్థలను దించారు. విద్యుత్ చార్జీలు చెల్లించిన సంవత్సరం లేదా ఐదు సంవత్సరాల తర్వాత లెక్కలు చూసి, ఆదాయం కంటే ఖర్చులు పెరిగితే ఆ తేడాని జనం నుండే వసూలు చేసే సర్దుబాటు చార్జీల విధానాన్ని ఆనాడు ప్రవేశపెట్టారు. వాటినే ట్రూ అప్, ఆ తర్వాత సర్దుబాటు చార్జీలు (ఫ్యూయల్ పవర్ పర్చేజింగ్ కాస్ట్ ఎడ్జస్ట్‌మెంట్-ఎఫ్.పి.పి.సి.ఎ)గా పిలుస్తున్నారు. ఈ సర్దుబాటు చార్జీలను ఐదు సంవత్సరాలకు ఒకసారి, సంవత్సరానికి ఒకసారి లెక్కించి ఆ భారం మొత్తాన్ని నెల నెలా బిల్లులలో కలిపి వసూలు చేస్తున్నారు. ఈ సర్దుబాటు చార్జీల విధానమే ప్రమాదం.

అసలు కంటే కొసరు ఎక్కువ

ప్రతి ఒక్కరి నెల విద్యుత్ బిల్లులు పరిశీలిస్తే కూటమి ప్రభుత్వ బండారం బట్టబయలవుతుంది. బిల్లులలో నెలసరి వాడుకున్న విద్యుత్ యూనిట్లు, దానిపై వసూలు చేస్తున్న ఎనర్జీ చార్జీలు ఉంటాయి. నివాసాలకు యూనిట్ రూ.1.90 పైసల నుండి స్లాబు ప్రకారం పది రూపాయల వరకు వసూలు చేస్తారు. నివాసం కాని షాపులు, ఇతర సంస్థలకు అధిక స్లాబులు ఉంటాయి. ఈ చార్జీలలో పెద్ద మార్పులు లేవు. కానీ బిల్లులు మాత్రం పెరుగుతున్నాయి. ఇందులోనే మోసం ఉంది. అసలు చార్జీల కంటే కొసరు చార్జీలు ఎక్కువగా ఉంటున్నాయి. ఫిక్స్‌డ్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, ఆలస్యమైందనే సాకుతో రూ.25 సర్ చార్జీలు, ఇంకా ఆలస్యమైతే కనెక్షన్ తొలగించినట్లు రాసుకొని మళ్లీ రీకనెక్షన్ చార్జీలు...ఇవన్నీ వసూలు చేస్తున్నారు. మరోవైపు గత 32 నెలల నుండి 2014-19లో వినియోగించుకున్న విద్యుత్‌పై ట్రూ అప్ చార్జీలు వసూలు చేస్తున్నారు. మరో 4 నెలలు అవి కొనసాగుతాయి. ఇవి కాకుండా 2022-23, 2023-24 సంవత్సరాల్లో కట్టిన బిల్లులపై మళ్ళీ అదనంగా సర్దుబాటు చార్జీలు (ఎఫ్.పి.పి.సి.ఎ) కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అదనంగా వేశారు. అది బిల్లుల్లో కలుపుతున్నారు. 2026 నవంబర్ వరకు ఇవి కొనసాగుతాయి. ప్రతి నెలా గత నెలలో వాడిన కరెంటుపై యూనిట్‌కి 40 పైసలు చొప్పున మరుసటి నెలలో మరొక సర్దుబాటు చార్జీ వసూలు చేస్తున్నారు. దీనికి తోడు విద్యుత్ సుంకం (ఎలక్ట్రిసిటీ డ్యూటీ) వసూలు చేసి ప్రభుత్వం ఖజానా నింపుకుంటున్నది. ఒక్కొక్క యూనిట్‌కి ఆరు పైసలు వసూలు చేస్తున్నారు. నివాసం కాకుండా చిన్నా చితక వ్యాపారాలేగాక పెద్ద సంస్థలకు కూడా ఇప్పటి దాకా వసూలు చేస్తున్న యూనిట్‌కు 6 పైసలను ఒకేసారి 100 పైసలకు సుంకం పెంచారు. వైసిపి ప్రభుత్వం ఈ రకంగా పెంచితే కోర్టు నిలుపుదల చేసింది. కూటమి ప్రభుత్వం చట్ట సవరణ చేసి 100 పైసలు వసూలు చేయటానికి చట్టబద్ధత కల్పించింది. అంటే విద్యుత్ సుంకం ఒకే సారి 15 రెట్లు (1566 శాతం) పెంచింది. వేల కోట్లు దండుకుంటున్నది. ఇదే కాకుండా ప్రతి ఇంటిలో తనిఖీలు చేసి ఫ్యాన్లు, ఏసీలు, కూలర్లు, ఇతర గృహోపకరణాలు అదనంగా ఉన్నాయని సాకు చెప్పి అదనపు లోడ్ పేరుతో వేల రూపాయలు జనం నెత్తిన అదనపు లోడ్ చార్జీలు వసూలు చేయటం నిత్యకృత్యంగా మారింది. దానికి ఇప్పుడు రాయితీ ప్రకటించి, స్వచ్ఛందంగా మీరే వెళ్లి దరఖాస్తు పెట్టుకుని 50 శాతం కడితే చాలని ఇంకొక నాటకానికి ప్రభుత్వం తెరదీసింది. రైల్వేలు వాడే కరెంటు చార్జీలు పెంచడంతో రైల్వే ప్రయాణికులపై భారం పడింది. పరిశ్రమలలో తయారయ్యే సరుకుల ధరలూ పెరిగాయి. స్థానిక సంస్థలలో మంచినీరు, డ్రైనేజి, వీధిలైట్లపై కరెంటు చార్జీలు పెంచడంతో స్థానిక సంస్థలలో మళ్లీ పన్నులు పెంచుతున్నారు. విద్యుత్ ప్రత్యక్ష భారాలేగాక, పరోక్ష భారాలూ ఎన్నో వున్నాయి. విద్యుత్ భారాలు భరించలేక కొన్ని పరిశ్రమలు మూతబడుతున్నాయి. ఉపాధి దెబ్బతింటున్నది. అభివృద్ధి మందగిస్తున్నది. చార్జీలు పెంచలేదని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం, నియంత్రణ మండలి, అధికారులు అందరూ నమ్మబలుకుతున్నారు. గత సంవత్సరాలలో వాడుకున్న విద్యుత్‌పై సర్దుబాటు చార్జీల పేరుతో ఇప్పుడు కరెంటు చార్జీలు పెంచి వసూలు చేయడం కాదా! కానీ ముక్కలు ముక్కలుగా దొంగ చాటున ప్రజల కళ్ళుగప్పి రకరకాల పేర్లతో జనం జేబులు ఖాళీ చేస్తున్నారు. ఇది నూతన దోపిడీ. ప్రజలను మభ్యపరిచే కుట్ర. భారాలు లేవంటూనే ప్రజల ముక్కు పిండి వసూలు చేసే కుతంత్రం. ప్రజలు వీటిని గమనించి తిప్పికొట్టాలి.

ముందుంది మొసళ్ళ పండగ

ఇంతటితో ఆగలేదు. భవిష్యత్తులో మరిన్ని భారాలు పడనున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతి విద్యుత్ కనెక్షన్‌కు స్మార్ట్ మీటర్లు బిగించాలని ఆదేశాలు ఇచ్చింది. మోడీకి, కేంద్రానికి లొంగి గత వైసిపి ప్రభుత్వం షరతులకు లొంగింది. ఆ విధానాలనే టిడిపి కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్నది. అదానీ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగింపు గత ప్రభుత్వం ప్రారంభించింది. రైతులు ప్రతిఘటించారు. ఎన్నికలలో ఎజెండాగా మారింది. తాత్కాలికంగా పంపు సెట్లకు మీటర్ల బిగింపు ఆగింది. కానీ కార్యాలయాలకు కూటమి సర్కార్ స్మార్ట్ మీటర్లు బిగించింది. ఆ తరువాత చిన్న, మధ్యతరగతి వ్యాపారులు మొదలు అన్ని సంస్థలకు మీటర్లు బిగిస్తున్నది. తదుపరి 200 యూనిట్ల పైన వినియోగించే గృహాలన్నింటికీ ఈ మీటర్లు బిగిస్తారు. ఆ తదుపరి ప్రతి ఇంటికి మీటర్ బిగిస్తారు. ఇవన్నీ అదాని సంస్థకు చెందిన మీటర్లే. స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టాలని పాదయాత్రలో లోకేష్ పిలుపునిచ్చారు. హైకోర్టులో టిడిపి నేతలు కేసు వేశారు. అదే కూటమి ప్రభుత్వం నేడు శరవేగంగా మీటర్లు బిగిస్తోంది. ఈ మీటర్ పేరుతో ప్రజలకు ఉరి తాళ్లు బిగిస్తున్నారు. సెల్ ఫోన్ తరహాలో ఈ మీటర్ ద్వారా ముందస్తుగా (ప్రీపెయిడ్) కార్డు వేసుకోవాలి. కొనుగోలు చేసిన విద్యుత్ వినియోగం ముగిసేలోపే మళ్ళీ రీచార్జ్ చేయించుకోవాలి. అంటే బిల్లులు ముందే చెల్లించాలి. ఎంత రేటు వేస్తారో మనకే తెలియదు. ఇంటికి వచ్చి రీడింగ్ చూడాల్సిన అవసరం లేదు. అంతా కేంద్రీకృతంగా అదాని కంపెనీ ప్రతి ఇంటికి కరెంట్ బిల్లు వసూలు చేస్తుంది. తక్షణమే ప్రీపెయిడ్ పద్ధతి రాకపోయినా మీటర్ల బిగింపు అంతా పూర్తయిన తర్వాత ఈ విధానం అమలు చేస్తారు. ఈ మీటర్ రేటు రూ.10 వేల పైనే ఉంటుంది. దీనిని 93 నెలల్లో, వాయిదాల పద్ధతిలో బిల్లుల్లో కలిపి వసూలు చేస్తారు. ప్రభుత్వం తాజాగా 'టైమ్ ఆఫ్ ది డే' (టి.ఒ.డి) పేరుతో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం కరెంటు అధికంగా వాడే సమయంలో యూనిట్‌కు అధిక రేటు వసూలు చేసే విధానం అమలు ముందుగా వ్యాపార సంస్థలకు ప్రారంభిస్తున్నారు. ఆ తర్వాత గృహాల నుంచి వసూలు చేస్తారు. సాయంత్రం 6 గంటల నుండి 10 గంటల వరకు యూనిట్‌కు అదనంగా రూపాయి, రెండు రూపాయలు చెల్లించాలి. 24 గంటలను నాలుగు భాగాలుగా విభజించి, రకరకాల రేట్లు వసూలు చేస్తారు. వేసవి ఇతర సీజన్లలో మరింత రేట్లు ఎక్కువ ఉంటాయి. ఈ స్మార్ట్ మీటర్లు గంటగంటకు రీడింగ్ తీస్తాయి. ఏ సమయంలో, ఎంత రేటు ఉంటే అంతా మన బ్యాలెన్స్‌లో కట్ అయిపోతుంది. ఇదంతా దశలవారీగా చేస్తారు. ప్రజలలో ప్రతిఘటన రాకుండా ముక్కలుగా అమలు చేస్తున్నారు. చార్జీలు పెంచలేదంటూనే ప్రజలను దోపిడీ చేయడానికి పాలకులు అనుసరిస్తున్న కుట్రలను గమనించాలి.

తిలా పాపం తలా పిడికెడు?

ఈ భారాలకు కారణం ఏమిటి? ప్రత్యామ్నాయం లేదా? కేంద్రంలో, రాష్ట్రంలో ఇప్పటివరకు పాలించిన పాలకుల విధానాలే ఈ భారాలకు మూలం. కేంద్రంలో మోడీ సర్కార్ విద్యుత్ రంగంలో దోపిడీని మరింత తీవ్రం చేసింది. కేంద్ర విద్యుత్ చట్టానికి సవరణలు తీసుకువస్తోంది. విద్యుత్ రంగాన్ని అదాని, అంబానీ వంటి బడా కార్పొరేట్లకు కట్టబెడుతోంది. సబ్సిడీలను కుదిస్తోంది. ఉచిత విద్యుత్‌కు ఎసరు పెడుతున్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అదే దారిలో నడిచింది. నేడు టిడిపి కూటమి సర్కార్ మరింత దూకుడుగా సాగుతోంది. ఈ సంస్కరణకు తానే ఆద్యుడినని చంద్రబాబు పదేపదే చెబుతుంటారు. సంస్కరణల ద్వారా చౌకైన, నాణ్యమైన, నిరంతరాయమైన విద్యుత్తు లభిస్తుందని నమ్మబలికారు. 25 ఏళ్ల అనుభవం చూస్తే ఈ సంస్కరణలు విఫలమయ్యాయి. చార్జీలు తగ్గకపోగా మరింత పెరిగాయి. విద్యుత్ ఉత్పత్తి చేసే బడా కంపెనీలతో పాలకులు అధిక రేట్లతో, దీర్ఘకాలం పాటు సాగే ఒప్పందాలను (పి.పి.ఎ) చేసుకున్నారు. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు, ఇంధనం, రవాణా అన్నీ కార్పొరేట్ కంపెనీల చేతిలో ఉన్నాయి. వారు అడ్డగోలుగా రేట్లు పెంచి విద్యుత్ భారాలకు కారకులవుతున్నారు. కరెంటు కోతలు, కొరత పేరుతో బహిరంగ మార్కెట్లో అప్పటికప్పుడు విద్యుత్ అధిక రేట్లు పెట్టి స్వల్పకాలిక కొనుగోళ్లు చేసి రూ.వేల కోట్లు పాలకులు, ఉన్నతాధికారులు, బడా కంపెనీలు దండు కుంటున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్లు మొదలు మొత్తం సామాగ్రి రేట్లు పెంచేసి భారీ అవినీతికి పాల్పడుతున్నారు. ప్రైవేటు సంస్థల వద్ద విద్యుత్ కొనుగోలు చేసి ప్రభుత్వ థర్మల్ కేంద్రాలను మూత వేస్తున్నారు. ఉత్పత్తి తగ్గిస్తున్నారు. ఈ భారం ప్రజలపైనే వేస్తున్నారు. సోలార్, పవన ఇతర సాంప్రదాయేతర విద్యుత్ అంటూ అడ్డగోలు ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే గత వైసిపి ప్రభుత్వం మోడీ ఒత్తిళ్లకు లొంగి రాష్ట్రంలో వ్యవసాయానికి అవసరమైన మొత్తం 7వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ అదాని సంస్థ నుండి కేంద్ర ప్రభుత్వ సంస్థలు (సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సెకీ) ద్వారా కొనుగోలుకు 25 సంవత్సరాల ఒప్పందం చేసుకుంది. ఆనాటి వైసిపి ప్రభుత్వ పెద్దలకు రూ.1750 కోట్లు లంచాలు ఇచ్చి ఈ ఒప్పందం చేసుకున్నట్లు సాక్ష్యాధారాలతో అమెరికా కోర్టులలో విచారణ జరుగుతున్నది. రూ.1.99 పైసలకు దొరికే సోలార్ విద్యుత్తును రూ.2.49 పైసలకు 25 ఏళ్లు అదే రేటు చెల్లించే విధంగా ఒప్పందం చేసుకోవడం దుర్మార్గం. పైపెచ్చు రాజస్థాన్‌లో తయారయ్యే విద్యుత్ రాష్ట్రానికి చేరుకోవటానికి ట్రాన్స్‌మిషన్, ఇతర అదనపు చార్జీలు పడతాయి. దీనివలన పాతికేళ్లలో లక్షా ఇరవై వేల కోట్ల రూపాయల భారం జనం మీద పడుతుందని స్వయంగా చంద్రబాబు శ్వేత పత్రంలో ప్రకటించారు. కానీ ఇంత అవినీతి జరిగినా బహిరంగంగా, వెల్లడవుతున్నా కూటమి, చంద్రబాబు ఒప్పందం రద్దు చేయబోమని నిస్సిగ్గుగా అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. పెట్టుబడిదారుల్లో నమ్మకం తగ్గుతుందని, పెనాల్టీ చెల్లించవలసి వస్తుందని సాకులు చెబుతున్నారు. ఈ ఒప్పందం చెల్లదని ఈనాటి ఆర్థిక మంత్రి కేశవ్ ఆనాడు కోర్టులో కేసు వేశారు. అదే ఒప్పందాన్ని నేడు జగన్ అవినీతిని కాపాడుతున్నారు. మోడీ, అదానితో కుమ్మక్కు అవటంలో టిడిపి, జనసేన, వైసిపి అందరిదీ ఒకటే దారి. ప్రజలను వంచించటంలో వీరందరిదీ ఒకటే మాట. ఇదే కాదు హిందూజా అనే బడా కంపెనీకి విద్యుత్తు ఉత్పత్తి చేయకుండానే 1200 కోట్ల రూపాయలు అడ్డగోలుగా వైసిపి ప్రభుత్వం చెల్లించింది. చంద్రబాబు, పవన్ నోరు మెదపడం లేదు. యాక్సిస్ అనే సంస్థ నుండి యూనిట్‌కు రూ.4.60 చెల్లించే సోలార్ విద్యుత్ కొనుగోలుకు తాజా ఒప్పందానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. జగన్ బినామీ సంస్థగా టిడిపి నేతలు చెప్పిన షిర్డీ సాయి ఎలక్ట్రికల్ సంస్థకు కూటమి అధిక రేట్లతో కాంట్రాక్టులను కొనసాగిస్తున్నది. అదే సంస్థకు చెందిన ఇండోసోల్ కంపెనీకి సోలార్ ప్యానళ్ళ తయారీకి 8,000 ఎకరాల భూముల కేటాయింపును కూటమి సర్కార్ ఖరారు చేసింది. మంత్రులు సైతం ఇదేమిటని అడిగినా, చంద్రబాబు దీనిని సమర్థించుకుంటున్నారు. విద్యుత్ సంస్థలకు చెల్లించాల్సిన సబ్సిడీ బకాయిలను ప్రభుత్వం సక్రమంగా చెల్లించదు. సంస్థలను అప్పులు, నష్టాల్లోకి నెడుతున్నారు. కార్పొరేట్ల దోపిడి, పాలకుల అవినీతి, అక్రమ విధానాల పాపం మొత్తాన్ని జనం నెత్తిన భారాల రూపంలో రుద్దుతున్నారు. రాబోయే కాలంలో ఇది మరింతగా పెరిగే ప్రమాదం ఉంది. ఈ వాస్తవాలను ప్రజలు గమనించాలి.

భారాలను, విధానాలను తిప్పి కొట్టాలి

వైసిపి-తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి ఒకరిపై మరొకరు విమర్శలు గుప్పించుకోవటం, మేము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని నమ్మబలకటం చూస్తున్నాం. విద్యుత్ ప్రైవేటీకరణ, సంస్కరణలు, బడా కార్పొరేట్ కంపెనీల దోపిడీ విషయంలో వీరందరిదీ ఒకటే దారి. దోపిడీ రూపం, చార్జీల పేర్లు మారినా...భారాలు తప్పవు. వీటికి ప్రత్యామ్నాయ విధానాలను సిపిఎం, వామపక్షాలు మాత్రమే చూపుతున్నాయి. దశాబ్దాలుగా పోరాడుతున్నాయి. 2000 సంవత్సరంలో విద్యుత్ సంస్కరణలపై బషీర్‌బాగ్ పోరాటంలో ముగ్గురు కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారు. ఈ పోరాట ఫలితంగానే ఆ నాడు సంస్కరణ వేగం తగ్గింది, చార్జీల పెంపు కొంత కాలం ఆగింది. ఇప్పుడు వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు తాత్కాలికంగా ఆగాయి. ప్రజలు నూతన దోపిడీ రూపాలను గమనించి విద్యుత్ భారాలకు కారణమైన సంస్కరణలపై పోరాటం సాగించాలి. ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించవద్దంటూ చైతన్యవంతులు కావాలి. తిప్పికొట్టాలి.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు /

అప్పన్న సంతానం

సుబ్రమణ్యం



ఇది దాదాపు ముప్పై ఏళ్ళ క్రితం మాట. ఆ రోజు యువజన సంఘం సభ్యత్వం క్యాంపెయిన్ పని చూసుకుని ఆనందపురం జంక్షన్‌లో బస్సెక్కేను. ఖాళీగా ఉన్న రెండో సీట్లోకి ఒక ముసలాయనను రెక్క పట్టుకుని లాక్కొచ్చి కూర్చోబెట్టేడొక యువకుడు. ఈ ముసలాయన కూర్చోకుండా లేచిపోతున్నాడు. ఆ యువకుడు బలవంతంగా కూర్చోబెడుతున్నాడు. బస్సు నెమ్మదిగా కదలగానే ఆ యువకుడు బస్సు దిగిపోయేడు. కిటికీ పక్కకి వచ్చి "పర్లేదులే నాన్నా! బస్టాండుకి ఆడొస్తాడ్లే. నిన్ను తీసుకెల్తాడు. కూకో." అంటూ అయిదు రూపాయల నోటు ఆ ముసలాయన చేతిలో పెట్టాడు. బస్సు వేగం అందుకుంది.

నేనా ముసలాయన్ని అడిగేను ఎక్కడిదాకా ప్రయాణం అని. "వొయిజాగుకే" అన్నాడు. మనిషి కొంచెం దిగులుగా ఉన్నాడు. మెల్లగా మాటలు కలిపేను. ఆ మాటల్లో తెలిసిన విషయం ఇది:

అతగాడి పేరు అప్పన్న. వయస్సు లెక్క తెలీదు కాని డెబ్బై పైబడే ఉంటుంది. భార్య అప్పటికి కాలం చేసి పదేళ్ళు అవుతోంది. కూలీపనులు చేసి బతికాడు. అతగాడికి పన్నెండు మంది సంతానం. అందులో ఎనిమిది మంది మగపిల్లలు. పిల్లలందరూ బతికే వున్నారు. ఇప్పుడు అతను మూడో కొడుకు దగ్గర్నుంచి అయిదో కొడుకు దగ్గరికి పోతున్నాడు. అతడి పిల్లలందరూ కూలీ పనులకే పోతున్నారు.

కూలిపని చేసుకునే వాడివి ఇంతమందిని ఎందుకు కన్నావు? ఒక్కడినో, ఇద్దర్నో కంటే బాగా చదివించి పెద్దవాళ్ళని చేసేవాడివి. వాళ్ళు మెరుగైన జీవితాలు గడిపేవారు కదా? అని అడిగాను. ఓరి వెర్రివాడా అన్నట్టు నాకేసి చూసి నవ్వి ఇలా అన్నాడు:

"బాబూ! నువ్వు సెప్పినట్టే ఒకర్నో, ఇద్దర్నో కనీసాక ఆపరేసను సేయించీసుకున్నాననుకో. ఏటొత్తాది? గవుర్నమెంటు వొంద రూపాయలిత్తాది అంతే. ఆ ఒకర్నో ఇద్దర్నో మట్టుకు నానేటి సదివించీగల్నా? ఆల్లూ నాలాగే కూల్నాకొడుకులే కదా అవుతారు? నా కూలీ డబ్బులు తిండికే సాలవు. ఉప్పుడ్నా డజను మంది పిల్లల్నీ నానేటి పెంచీసినానుకుంతన్నావేటి?

"ఇంతమందిని కనలేదనుకో. ఆ ఒకడి దగ్గరో, ఇద్దరి దగ్గరో ఏడాదంతా ఉండాలి. ఆల్లకి నన్ను అంతకాలం పోసించడం కష్టం. అదే నెలకి, రెణ్నెల్లకి ఒక్కొక్కడి కాడికి పోతూంటే ఆల్లకీ తేలిక, నాకూ తిండికి లోటుండదు. అందుకే పెద్దోల్లు గంపెడు పిల్లల్ని కనమని సెప్పీవోరు. ఎందుకని? మనం ఆల్లని ఎలాగూ పెంచలేం. ఆల్లే ఎలాగో ఓలా బతికేత్తారు. ఆల్లు ఎంతెక్కువ మంది ఉంటే మనకి ముసిలితనంలో అంత దైర్నం ఉంటది. సూడు, అడివిలో సింవాలు, పులులు తక్కువే ఉంటాయి. ఆట్నించి మేకలకి, జింకలకి డేంజరు. అయినా మేకలు, జింకలు అవి ఎక్కువ పిల్లల్ని పెడతాయి. అలా పెడితేనే వాటి జాతి బతకగల్దు. మరి మనవూ ఆ మేకల్లాంటోళ్ళవే కదా. అదీ సంగతి"
ఆ క్షణంలో నాకు జ్ఞానోదయం అయింది. జనాభా నియంత్రణ పాటించకపోడానికి కారణం వాళ్ళ అజ్ఞానం కాదని, వాళ్ళ పేదరికమేనని బోధపడింది.

అబ్బే, నేదు. ఆల్లే ఆ గేదెలెనకెల్లి పేడకల్లెత్తుకుని తెత్తే మా యాడది పిడకలు సేసి అమ్మి గెంజినీలు పోసేది. ఆల్లంతా అలాగే పెరిగినారు. "

ఐనా సరే, అందరిని కనడం ఎందుకు? అని మళ్ళీ అడిగాను. అప్పుడు అప్పన్న ఇలా చెప్పేడు:

"ఇందాకల నాకొడుకు నన్ను బలిమిన తెచ్చి కూసోబెట్టేడు. ఆడికాడికొచ్చి అప్పుడే రెణ్నెల్లయింది. మరో కొడుకు దగ్గరికి పొమ్మని నాకు సెప్పేడు, నానూ సరేనన్నాను. కాని ఈడు ఇక్కడ బస్సెక్కించీత్తాడు సరే. అక్కడ ఆడు నన్ను దించుకుని ఇంటికి తోలుకు పోవాలి కదా. ఆడు గనక రాప్పోతే నానేటి సెయ్యాల? అదీ నా గొడవ. పర్లేదులే. మొత్తానికి ఇచ్చేడు కదా అయిదు రూపాయలు. ఇదట్టుకుని ఆడికాడికి ఎల్లిపోతాను. "

"ఇంతమందిని కనలేదనుకో. ఆ ఒకడి దగ్గరో, ఇద్దరి దగ్గరో ఏడాదంతా ఉండాలి. ఆల్లకి నన్ను అంతకాలం పోసించడం కష్టం. అదే నెలకి, రెణ్నెల్లకి ఒక్కొక్కడి కాడికి పోతూంటే ఆల్లకీ తేలిక, నాకూ తిండికి లోటుండదు. అందుకే పెద్దోల్లు గంపెడు పిల్లల్ని కనమని సెప్పీవోరు. ఎందుకని? మనం ఆల్లని ఎలాగూ పెంచలేం. ఆల్లే ఎలాగో ఓలా బతికేత్తారు. ఆల్లు ఎంతెక్కువ మంది ఉంటే మనకి ముసిలితనంలో అంత దైర్నం ఉంటది. సూడు, అడివిలో సింవాలు, పులులు తక్కువే ఉంటాయి. ఆట్నించి మేకలకి, జింకలకి డేంజరు. అయినా మేకలు, జింకలు అవి ఎక్కువ పిల్లల్ని పెడతాయి. అలా పెడితేనే వాటి జాతి బతకగల్దు. మరి మనవూ ఆ మేకల్లాంటోళ్ళవే కదా. అదీ సంగతి"

ఆ క్షణంలో నాకు జ్ఞానోదయం అయింది. జనాభా నియంత్రణ పాటించకపోడానికి కారణం వాళ్ళ అజ్ఞానం కాదని, వాళ్ళ పేదరికమేనని బోధపడింది.

ఇప్పుడు దేశంలో జనాభా తగ్గించడం మీద చర్చ జరుగుతోంది. జనాభా తగ్గించినందుకు మా దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తారా? అని వీళ్ళు అడుగుతున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటర్ల సంఖ్యను బట్టి ప్రాతినిధ్యం ఉండాలా వద్దా అని వాళ్ళు అంటున్నారు. అసలు జనాభా లెక్కలు తీయకుండా పార్లమెంటు స్థానాల తగువు ఎందుకు ముందుకు తెచ్చేరని కేంద్రాన్ని కొందరడుగుతున్నారు.

అసలు సమస్య ఏమిటి? కొన్ని రాష్ట్రాలు జనాభా నియంత్రణ ఎలా చేయగలిగేయి? కొన్ని ఎందుకు అలా చేయలేకపోయేయి? అన్నది తేల్చాలి. పేదరికం ఎక్కువ ఉన్న చోట్ల జనాభా ఎక్కువ ఉంటుంది. అందుకే సంపన్న దేశాల్లో జనాభా పెరుగుదల నిలిచిపోయింది. అభివృద్ధిలో ముందుకు పోయిన తర్వాత చైనా కూడా జనాభా విషయంలో మనకన్నా వెనకబడింది. అంచేత ఉత్తరాది రాష్ట్రాలలో పేదరికం తీవ్రత ఎక్కువగా ఉండడమే అక్కడి జనాభా పెరుగుదలకు కారణం. మరి ఆ రాష్ట్రాలు ఎందుకు పేదరికంలో కొనసాగుతున్నాయి? ఆ పేదరికాన్ని తొలగించే విధానాలు అమలు చేయడం ముందు జరగాలి. పార్లమెంటు సీట్ల గొడవ ఆ తర్వాతే.

పేదరికం నిర్మూలన తమ బాధ్యతే కాదని, టాప్ 10 శాతం సంపన్నులు బాటమ్ 20 శాతం పేదల్ని ఉద్ధరించి పేదరికాన్ని లేకుండా చేస్తారని చంద్రబాబు అంటున్నారు. అంటే ప్రభుత్వానికి ఏ బాధ్యతా లేదన్నమాట. పేదరికాన్ని మరింత పెంచే విధానాలు తీసుకొచ్చి ఆ సంగతి మనం గ్రహించకుండా కప్పెట్టడానికి రోజుకో వివాదం తెచ్చి మనల్ని పక్కదోవ పట్టిస్తున్నారు.

అందుచేత, ఏతా వాతా చెప్పేదేమంటే, ఇప్పుడు తేల్చాల్సింది పార్లమెంటు నియోజకవర్గాలు కాదు. పేదరికాన్ని తగ్గించి వెనుకబడ్డ రాష్ట్రాలను, ప్రాంతాలను, సమూహాలను అభివృద్ధి చేయడం. అంటే రాజ్యాంగం చెప్పిన సామాజిక న్యాయాన్ని అమలు చేయడం. ఇది ప్రభుత్వం బాధ్యత తీసుకుంటేనే సాధ్యం. పేదరికాన్ని పెంచినదే కార్పొరేట్ దోపిడీ. వాళ్ళే పేదరికాన్ని లేకుండా చేస్తారు అని చెప్పడం కన్నా పచ్చి మోసం మరోటి ఉండదు. ఎక్కడైనా మేకలకి, గొర్రెలకి కాపలా కాసే పనిలో మనం కుక్కల్ని చూస్తామే తప్ప, సింహాలని, పులుల్ని, తోడేళ్ళని చూడం. కాని విజన్ 2047లో వాటినే మనకి కాపలాదారులుగా చూపిస్తున్నారు చంద్రబాబుగారు! మరి ఏం చెయ్యాలో మీరే చెప్పండి !

చంద్రబాబు మాత్రం ఊరుకోవడం లేదు. మన పార్లమెంటు సీట్లు తగ్గకుండా ఉండాలంటే మనల్ని అందరినీ పిల్లల్ని కనమంటున్నాడు! ఆ పిలుపుని మన రాష్ట్ర ప్రజలు అందుకుని ఇతోధికంగా కృషి చేశారనుకోండి. అప్పుడు 2047లో ఒక్కో ఇల్లూ ఎలా ఉండబోతోందో ఒక్కసారి ఊహించుకోండి !

కవిత్వం

చెట్టు

ఛత్రంలా కాసే చెట్టుకు
నిలువ నీడుండదు సిత్రం
నిత్యం కాపాడే చెట్టే
నిత్యజీవితంలో మనకు అడ్డు సిత్రం
అన్నీ చెట్టే ఇస్తే
ఆఖర్లో అడ్డొచ్చిందని మనం చెయ్యిస్తాం సిత్రం
చెట్టు కొట్టాలంటే పుట్టుకొస్తుంది తలో చేయీ
నాటాలంటేనే రాదు ఒక్క చేయీ సిత్రం
నలుగురికీ నీడనిచ్చేదీ చెట్టే
నాలుగురోడ్ల కూడలిలో నలుగురికీ అడ్డొచ్చేదీ
చెట్టే సిత్రం
చెట్టుతల్లి కరుణ అనంతం
అయినా నిత్యం దానికి అంతమే సిత్రం
ఆకలేస్తే పళ్ళిస్తుంది
అంతగా అవసరమొస్తే వళ్ళిస్తుంది సిత్రం
చెట్టు మనకి కాడిచ్చింది మేడిచ్చింది
కొట్టుకొంటూ పోతే పాడిచ్చేందు కూడా
ఏం మిగలదు సిత్రం
కూర్చున్న కొమ్మను నరుక్కోవడం
కొరివితో తలగోక్కోవడం రెండూ
ఒక్కటేనంటే ఇనరు సిత్రం
చివరాఖరికి...
కుక్కపై జీవకారుణ్యం కూడా
మొక్కపై లేదంటే నిజంగా ఇసిత్రమే!

- భీమవరపు పురుషోత్తమ్,
రాజమండ్రి,
సెల్ : 9949800253

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

3 నెలలకోసారి గ్రామసభ

సమస్యలను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో ఎంఎల్‌ఎలు సమాధానం చెప్పాలి
శాసనసభ్యులకు ప్రత్యేకంగా జవాబుదారీ చట్టం తీసుకురావాలి
హామీలను అమలు చేయకపోతే ప్రజాప్రతినిధులను నిలదీయాలి : వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- అమలాపురం
(డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా)

గ్రామాల్లో ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో ఎంఎల్‌ఎలు సమాధానం చెప్పి తీరాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీయాలని కోరారు. బుధవారం ఆయన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జిల్లా అమలాపురం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో అనేక సమస్యలు పేరుకుపోతున్నాయని తెలిపారు. కనీసం తాగునీరు కూడా దొరకట్లేదన్నారు. మూడు నెలలకు ఒకసారి గ్రామ సభ నిర్వహించి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేలా తీర్మానాలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గెలిచిన తర్వాత ఎంఎల్‌ఎలు విస్మరిస్తున్నారని తెలిపారు. ఎన్నికల హామీలు, సమస్యలను ఎప్పటికి పరిష్కరిస్తారో నిర్ధిష్టంగా తెలిపేలా, ప్రజలకు జవాబుదారీతనంగా ఉండేలా శాసనసభ్యులకు సంబంధించి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ సనాతన ధర్మం పేరుతో హంగామా చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, మహిళా సమస్యలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.. మెగా డిఎస్‌సి కోసం నిరుద్యోగులు కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. పేదలకు సన్న బియ్యం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వసతి గృహాలకు సరఫరా చేస్తున్న బియ్యంతో వండిన అన్నాన్ని విద్యార్థులు తినలేక ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. కోనసీమలో మంచినీటి పైప్ లైన్లు ఉన్నా కొన్నిచోట్ల కుళాయిలు లేవన్నారు. కుళాయిలు వేసినా తాగు నీరు సక్రమంగా రావడం లేదని తెలిపారు. పంట కాలువలు డ్రెయినేజీలను తలపిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్లకు ఎర్ర తివాచీలు పరిచి ప్రభుత్వ భూములు, రాయితీలు ఇస్తోందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయట్లేదని వివరించారు. రిలయన్స్, ఇతర చమురు సంస్థలు ఇక్కడి సంపదను దోచుకుంటున్నాయని తెలిపారు. వాటిపై పన్నులు వేసి ఆ డబ్బును పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. చమురు సంస్థల సిఎస్‌ఆర్ ఫండ్ ప్రజాప్రతినిధులకే సరిపోవడం లేదని, దానిని పేదలకు ఖర్చు చేయడం లేదని అన్నారు.

సాగు నీరందక బీటలు వారుతున్న వరి పొలాలు

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని పలు మండలాల్లో సాగు నీరందక వరి పొలాలు బీటలు వాడుతున్నాయని వి.శ్రీనివాసరావు తెలిపారు. కౌలు రైతులు ఇప్పటికే అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టారని, ఈ సమయంలో నీరందకపోతే తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. అధికారులు వెంటనే సాగునీరందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు పని దినాలు, వేతనం పెంచాలని కోరారు. హాస్టల్ విద్యార్థులకు దోమ తెరలు అందించాలని డిమాండ్ చేశారు. సంపన్నులతో పేదలను ఉద్ధరిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోందని, సంపన్నులు ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులను కూడా ఎగవేస్తారని, వారు పేదలకు ఏం ఉపకారం చేస్తారని వి.శ్రీనివాసరావు ప్రశ్నించారు. సంపన్నులు కరోనా సమయంలో కూడా పేదలకు చేసిన సాయం ఏమీ లేదని గుర్తు చేశారు. విలేకర్ల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ సిలిండర్‌కు 31 వరకే అవకాశం

- మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దీపం-2 పథకంలో తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందేందుకు ఈ నెల 31 వరకే గడువు ఉందని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఇప్పటి వరకు బుక్ చేసుకోని వారు వెంటనే గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకోవాలన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక వీడియో సందేశం విడుదల చేశారు. ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్న కూటమి పార్టీల ఎన్నికల హామీని ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. ఇప్పటి వరకు తొలివిడత ఉచిత గ్యాస్ సిలిండర్‌లను రాష్ట్ర వ్యాప్తంగా 98 లక్షల మంది వినియోగించుకున్నారని తెలిపారు. దీపం పథకానికి రూ.2,684 కోట్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రతి ఏడాది ఏప్రిల్-జులై (1), ఆగస్టు-నవంబరు (1), డిసెంబరు-మార్చి(1), మధ్య ఉచిత గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకోవచ్చన్నారు. మరింత సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబరు 1967కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)
సిఐఎన్ : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్‌ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్‌టన్ రోడ్, చెట్‌పట్, చెన్నై-600031.
టెలీ: +91 44 4564 4000 ఫ్యాక్స్: +91 44 4564 4022.

IDFC FIRST Bank

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఏదైతే, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) నుంచి దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు దిగువ తెలియపరిచిన సెక్యూర్డ్ లోన్స్‌ను తీసుకొని ఉన్నారు. రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు వారు వారి యొక్క ఆస్తులను తనఖా పెట్టి లోన్‌ను తీసుకున్నారు. వారు వారి యొక్క లోన్ అగ్రిమెంట ప్రకారం ఉన్న నియమాలు మరియు నిభంధనలు పాటించడంలో విఫలమైనారు మరియు వారి యొక్క లోన్‌ను ఆర్‌బిఐ గైడ్ లైన్స్ ప్రకారం ఎన్‌పిఏ లుగా వర్గీకరించబడినాయి. వారు సదరు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) బ్యాంకు వారికి బకాయి ఉన్న మొత్తంను నోటీసులో జారీ చేయబడిన విధంగా దిగువ టేబుల్‌లో వివరింపబడ్డాయి మరియు బకాయిల మీద తదుపరి వడ్డీ కూడా ఉంటుంది మరియు అదే కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తెలిపిన తేదీలలో ఆమోదించబడతాయి.

క్ర. సం.	లోను అకౌంట్ నెం	లోను రకం	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1	40500672	ఆస్తి పై రుణం	1. నేలపాటి నాగమణి, 2. నేలపాటి చిన్నబ్బాయి, 3. నేలపాటి శ్రీను	12.03.2025	INR 1,49,091.90/-

ఆస్తి చిరునామా : ఆంధ్రప్రదేశ్-522237, తూళ్లూరు సబ్ రిజిస్ట్రీ అధికార పరిధిలో గుంటూరు జిల్లా, తూళ్లూరు గ్రామం మరియు మండలం యొక్క డో.నం.40/1బి లో ఉన్న బ్లాక్ నం.1, మూల్యాంకనం నం.77 (ట్యాక్స్ రసీదు ప్రకారం డో.నం.1-179, మూల్యాంకనం నం.128) బేరింగ్ డో.నం.179, ఆర్‌సిసి భవనం మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ విస్తీర్ణం 145.2 చ.గ.లు. లేదా 121.40 చ.మీ.లు. డాక్యుమెంట్ నం.584/2017 క్రింద కవర్‌చేయబడిన **హద్దులు : తూర్పు** : పిల్లి మరియమ్మ ఆస్తి, **పడమర** : పంచాయతీ బజారు, **ఉత్తరం** : పంచాయతీ బజారు, **దక్షిణం** : నేలపాటి వీర రాఘవులు ఆస్తి.

మీకు తెలియజేయవలసినది ఏమనగా ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) కు బకాయిలను చెల్లిచవలసిందిగా మరియు టేబుల్ లో చూపించిన దాని ప్రకారం కాంట్రాక్టువల్ రేటు ప్రకారం దాని యొక్క తేదీలతో పాటుగా ఇతర ఖర్చులు, చార్జీలు మరియు ఇతరమైనవి ఈ నోటీసు ప్రచురించిన 60 రోజులలోగా చెల్లించవలెను., ఒకవేళ మీరు గనుక చెల్లించడంలో విఫలమైతే, దిగువసంతకాదారు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 14 మరియు సెక్షన్ 13(4) ప్రకారం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) బ్యాంకు వారు వారి యొక్క ప్రక్రియ మొదలుపెడతారు. కనుక మీరు సెక్షన్ 13(13) ప్రకారం మీరు మీ యొక్క సెక్యూర్డ్ ఆస్తులను అమ్మడం/లీసు కు ఇవ్వడం గానీ లేదా ఇతర పనులు చేయడానికి మీకు అనుమతి లేదు.

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)
తేది : 27.03.2025
ప్రదేశం : గుంటూరు

CHANGE OF NAME
I **RAVIN CHAND GOTTIPATI**, S/o Mastan Das Gottipati Presently residing at 204,1st Floor, Sai Venkateswara Towers, 4/3 Ashok Nagar, Guntur-522006, Andhra Pradesh, India, My wife's name is changed to **YALAMANCHILI LAKSHMI**. Hence Forth my wife will be known as **YALAMANCHILI LAKSHMI** will be Applicable for all purposes here after.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BANGALORE
MVC No. 3335/2023
B. Sridevi & others ...**Petitioner**
-V/s-
New India ins co ltd & another ...**Respondents**
NOTICE TO THE THIRD RESPONDENT IN BOTH CASES
BALASUPATI GOPALA KRISHNA, No.61-3/5-6/75-79, Bhupesh Gupta Nagar, Krishna Lanka, Vijayawada, Andhra Pradesh- 520 013. (Policy Holder of Lorry No. AP-07-TE-8937)
... **Respondent 3**
Whereas the petitioners have instituted the above claim petition against you claiming MVC No. 3335/2023 compensation amount of Rs. 10,00,000/-(Rs Ten Lakhs only), together with cost and interest for the injuries sustained in the Motor Vehicle Accident occurred on 19.12.2022 at about 06.30 PM by Lorry No. AP-07-TE-8937 belonging to you, near Yadamvaripalli Village, on Madanapalli Tirupathi NH Road Andhra Pradesh. Hence take notice and appear before SCCH No-17 on **28/04/2025** at **11.00 AM** in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the claim petition.
In default of your appearance on the date and time aforementioned the petition will be heard and disposed off by exparte.
Given under my hand and seal of the Court on this 11-03-2025
By order of the Court, Assistant Registrar, Court of Small Causes, Bengaluru
Advocate for Petitioner: **Asha. A**
#6, 2nd Floor, Naidu Layout, Next to Golden Park Apartment, Devarachikkanahalli Main Road IIM Post, Bommanahalli, Bengaluru- 560 076

ఉద్రిక్తత నడుమ పోస్టుమార్టం

భారీ బందోబస్తుతో ప్రవీణ్ భౌతికకాయం హైదరాబాద్‌కు తరలింపు

- జిజిహెచ్ వద్ద దళితులు, క్రైస్తవుల ఆందోళన
- అన్ని కోణాల్లో విచారణ జరపాలని సిఎం ఆదేశం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి, అమరావతి బ్యూరో

పోస్టుమార్టం అనంతరం పాస్టర్ భౌతికకాయాన్ని తీసుకెళ్తున్న అంబులెన్స్‌ను అడ్డుకుంటున్న దళితులు, క్రైస్తవులు

అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన క్రైస్తవ బోధకులు ప్రవీణ్ కుమార్ పగడాల పోస్టుమార్టం తీవ్ర ఉద్రిక్తత నడుమ బుధవారం సాయంత్రం జరిగింది. మంగళవారం తెల్లవారుజామున తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం దివాన్ చెరువు సమీపంలో ప్రవీణ్‌కుమార్ విగతజీవిగా పడి ఉండడం, ఆయన మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి పోలీసులు తరలించడం, మృతిపై సమగ్ర విచారణ జరపాలని దళితులు, క్రైస్తవులు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించి ప్రవీణ్ మృతిపై అన్ని కోణాల్లో విచారణ జరపాలని ఆదేశించారు. హైదరాబాద్ నుంచి ప్రవీణ్ కుటుంబ సభ్యులు బుధవారం ఉదయం ఆస్పత్రికి చేరుకున్నారు. మాజీ ఎంపి జివి.హర్షకుమార్, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ప్రతాప్ సిన్హా, స్టీవెన్ సన్, విజయభాస్కరరెడ్డి, సంజీవరావు, ముస్లిం, మైనా రిటీల అంతర్జాతీయ ప్రచారకులు సఫీ, కె.ఎ.పాల్ వంటి ప్రముఖులు ఆసుపత్రికి వచ్చారు. పోస్టుమార్టం జాప్యంతో పరిస్థితి మరింత వేడెక్కింది. వెంటనే పోస్టుమార్టం నిర్వహించాలని, హోం మంత్రి వచ్చి పోస్టుమార్టం నివేదికలో అంశాలను వెల్లడిం చాలని డిమాండ్ చేస్తూ ఆస్పత్రి ఎదుట రోడ్డుపై దళితులు, క్రైస్తవ సంఘాల నాయకులు బైఠాయించారు.

ఎంఎల్‌ఎను మాట్లాడనీయకుండా అడ్డగింత

రాజమహేంద్రవరం నగర ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆస్పత్రికి వచ్చి ప్రవీణ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతుండగా దళితులు, క్రైస్తవులు అడ్డుకున్నారు. రెండు రోజులుగా ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో, ఆయన అక్కడి నుంచి వెనుదిరిగారు.

పోస్టుమార్టం వీడియో రికార్డు

ఆందోళనకారులతో పోలీసులు సంప్రదింపులు జరిపారు. పోస్టుమార్టంను వీడియో రికార్డింగ్ నడుమ నిర్వహిస్తామని, పోస్టుమార్టంలోని అంశాలను వెల్లడిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు. వీడియో రికార్డింగ్ మధ్య కొందరు దళితులు, క్రైస్తవ పెద్దల సమక్షంలో పోస్టుమార్టం పూర్తయింది. అయితే, పోస్టుమార్టం నివేదికలోని అంశాలను వెల్లడించకుండానే ప్రవీణ్ మృతదేహాన్ని పోలీసులు అంబులెన్స్‌లో ఎక్కించారు. హైదరాబాద్‌కు తరలించేందుకు సిద్ధపడడంతో ఆందోళనకారులు అడ్డుకున్నారు. పోలీసులు బలవంతంగా వారిని పక్కకు నెట్టుకుంటూ అంబులెన్స్‌ను గేటు దాటించారు. ఆందోళనకారులు బయటకు రాకుండా పోలీసు వాహనాలను అడ్డు పెట్టారు. దీంతో, మరోసారి ఉద్రిక్తత నెలకొంది. ఆందోళనకారులు ఆస్పత్రి ప్రహరీ దూకి బయటకు వచ్చి రోడ్డుపై బైఠాయించారు. 'వుయ్ వాంట్ జస్టిస్' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. దీంతో, ట్రాఫిక్ పెద్ద ఎత్తున నిలిచిపోయింది. జాతీయ రహదారిని దిగ్బంధనం చేసేందుకు ఆందోళనకారులు ర్యాలీగా బయలుదేరడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు.

పాస్టర్ భౌతికకాయాన్ని సిపిఎం నాయకుల సందర్శన

రాజమహేంద్రవరం జిజిహెచ్‌లో పాస్టర్ ప్రవీణ్ భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఉమామహేశ్వరరావు, జిల్లా కార్యదర్శి టి.అరుణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.తులసి, జువ్వల రాంబాబు సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. పాస్టర్ మృతిపై సమగ్ర విచారణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పాస్టర్ మృతుపై విచారణకు సిఎం ఆదేశం

హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారణకు ఆదేశించారు. ఈ ఘటనపై బుధవారం ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. అన్ని కోణాల్లో విచారణ జరపాలని డిజిపి హరీష్ కుమార్ గుప్తాను ఆదేశించారు.

నిష్పాక్షిక విచారణ : మాజీ సిఎం వైఎస్ జగన్ డిమాండ్

పాస్టర్ ప్రవీణ్ మృతిపై మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్ జగన్ విచారం వ్యక్తం చేశారు. ప్రవీణ్ బంధువులు, సన్నిహితులు అనుమానాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో మృతిపై నిష్పాక్షికంగా విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సమగ్ర దర్యాప్తుకు హోంమంత్రి ఆదేశం

ప్రవీణ్ ప్రమాదవశాత్తు మృతి చెందలేదని, అనుమానాస్పదంగా చనిపోయారని ఆందోళన జరుగుతున్న నేపథ్యంలో సమగ్ర దర్యాప్తుకు ఆదేశించినట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఘటనకు కారణాలపై తూర్పుగోదావరి జిల్లా ఎస్‌పి డి.నరసింహకిశోర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన సమీపంలోని సిసి టివి ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.

పూర్తి స్థాయి దర్యాప్తు చేయిస్తాం : మంత్రి లోకేష్

పాస్టర్ ప్రవీణ్ మృతిపై వివిధ సంఘాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పూర్తి స్థాయి దర్యాప్తు చేయిస్తామని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రవీణ్ మృతి తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని పేర్కొన్నారు.

సిఐడి విచారణ : సిపిఐ

రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్

ప్రవీణ్ అనుమానాస్పద మృతిపై సిబిసిఐడితో సమగ్ర దర్యాప్తు జరిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

సమగ్ర విచారణ : కెవిపిఎస్ డిమాండ్

ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ ఘటనపై ప్రజల్లో అనేక అనుమానాలున్నాయని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ADITYA BIRLA CAPITAL
ప్రొటెక్టింగ్ ఇన్వెస్టింగ్ ఫైనాన్స్ ఆడ్వైసింగ్
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: ఇండియన్ రాయన్ కాంపౌండు, వెరవల్, గుజరాత్-362266.
విజయవాడ బ్రాంచి చిరునామా: 3వ అంతస్తు, కానూరు బాపయ్య కన్‌స్ట్రక్షన్ & లీజింగ్ బిల్డింగ్ (కెబిసిఎల్), డోర్ నం. 40-1-52సి, ఆచార్య రంగా నగర్, కెఎఫ్‌సి ప్రక్కన, ఎంజి రోడ్, బెంజ్ సర్కిల్, విజయవాడ-520010.

సార్ఫసీ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువ పేర్కొన్న రుణగ్రహీత షెడ్యూలులో పేర్కొనబడిన ఆస్తిని తాకట్టుపెట్టుట ద్వారా రుణం పొందియున్నారు మరియు దిగువ పేర్కొనబడిన మీరు రుణ అంగీకారం కొరకు రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుగా ఉన్నారు. మీరు డిఫాల్టిగావింపబడినందున, మీ రుణ ఖాతా అనునది, ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సంక్షిప్తంగా సార్ఫసీ యాక్ట్) యొక్క నియమాల క్రింద **15.03.2025** న నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. మేము ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్, మీచేత సూచించబడిన చిరునామాకు సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(13) తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేశాము. రిజిస్టర్డు పోస్టు ద్వారా మీకు పంపిన నోటీసు బాట్వాడా కాకుండా వెనుదిరిగి మాకు చేరినది. సదరు నోటీసులోని విషయాలు ఏమిటంటే, మీకు మంజూరైన వివిధ రుణాలును చెల్లించుటలో మీరు డిఫాల్టిగావింపబడినారు. కావున, సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) యొక్క నియమాల క్రింద నోటీసు అందుటకు ఈ ప్రస్తుత ప్రచురణ రూపంలో జారీచేయబడినది.

రుణ ఖాతా నం. & రుణగ్రహీత, సహ-రుణగ్రహీత(ల) & హామీదారు(ల) పేరు& చిరునామా	స్థిరాస్తి "ది షెడ్యూలు" వివరణ	డిమాండు నోటీసు తేది	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తాలు
రుణ ఖాతా నం. ABFLVJWLAP0000056096/ ABFLVJWLAP0000102943 1. శ్రీ కలకోటి బోయలు, డోర్ నం.5-559, బాపిస్ట్‌పేట, మంగళగిరి, గుంటూరు-522503............(రుణగ్రహీత). 2. శ్రీమతి సార గ్రేస్ కలకోటి, డోర్ నం.5-559/పి, బాపిస్ట్‌పేట, మంగళగిరి, గుంటూరు-522503............(సహ-రుణగ్రహీత). 3. శ్రీ మంచాల శ్రీను, డోర్ నం.5-559, బాపిస్ట్‌పేట, మంగళగిరి, గుంటూరు-522503............(సహ-రుణగ్రహీత). 4. శ్రీమతి స్వరూప రాణి కలకోటి, డోర్ నం.5-559, బాపిస్ట్‌పేట, మంగళగిరి, గుంటూరు-522503............(సహ-రుణగ్రహీత). 5. మెసర్స్ కె.ఎస్. ఎంటర్‌ప్రైసెస్, డోర్ నం.5-586/ ఆర్/8, బాపిస్ట్‌పేట, మంగళగిరి, గుంటూరు-522503. ....(సహ-రుణగ్రహీత). 6. శ్రీమతి కొలకలూరి సారా గ్రేస్, డోర్ నం.5-559/పి, బాపిస్ట్‌పేట, మంగళగిరి, గుంటూరు-522503.	దిగువ వద్ద గల ఆస్తి యొక్క మొత్తం భాగం: ఐటెం నం.1: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-రిజిస్ట్రార్, మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, మంగళగిరి యొక్క డోర్ నం.209/1సి, డోర్ నం.5-586(పి) లోగల ఈజిమెంట్ హక్కులన్నింటితో దానిలో నివాస భవనము ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్& మొదటి అంతస్తుతోపాటు, 435.6చ.గ.లు లేదా 364.20చ.మీ.ల విస్తీర్ణంతో నివాసిత సైటు మరియు సరిహద్దులు: తూర్పు: పెరిపోగు పిచ్చయ్యకు చెందిన ల్యాండ్, తిరిగి తూర్పు: కొలకలూరి సారాగ్రేస్‌కు చెందిన ల్యాండ్, దక్షిణం: రావూరి దేవదాసు ఆస్తి, పడమర: 2అ.ల వెడల్పు బాజారు, ఉత్తరం: కొలకలూరి సారా గ్రేస్‌కు చెందిన ల్యాండ్, తిరిగి ఉత్తరం: 5అ.ల మున్సిపల్ రోడ్డు. ఐటెం నం.2: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-రిజిస్ట్రార్, మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, మంగళగిరి యొక్క డోర్ నం.209/1సి, డోర్ నం.5-586 లోగల ఈజిమెంట్ హక్కులన్నింటితో దానిలో నిర్మాణాలతోపాటు 242చ.గ.లు లేదా 202.33చ.మీ.ల విస్తీర్ణపు నివాసిత సైటు. సరిహద్దులు: తూర్పు: కాలకోటి సాంబయ్య & ఇతరుల మిగతా ల్యాండ్, దక్షిణం: కాలకోటి సాంబయ్య & ఇతరులకు చెందిన ఇల్లు, పడమర: 2అ.ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 5అ.ల వెడల్పు రోడ్డు.	March 21, 2025	రూ.2,06,78,586.06 పై.లు (రూపాయలు రెండు కోట్ల ఆరు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఐదు వందల ఎనభై ఆరు మరియు ఆరు పైసలు మాత్రమే)

ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా వడ్డీ& ఖర్చుతోపాటు పై సదరు మొత్తాలను ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించవలసిందిగా ఇందుమూలంగా మిమ్ములను కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, రుణగ్రహీతలు, తాకట్టుదారులు & హామీదారులు యొక్క సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసుకొనుటతోపాటు, సెక్యూర్డ్ అసెట్స్ అన్నింటిని లేదా ఏదేని ఒకటి లేదా అనేకం లపై సదరు చట్టం యొక్క నియమాల క్రింద అవసరమైన చర్యలు తీసుకోబడుతుంది. సదరు చట్టం క్రింద ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్‌కు అందుబాటులోగల అధికారాలు: (1) సెక్యూర్డ్ అసెట్స్ రియలైజింగ్ కొరకు లీజు, అసైన్‌మెంట్, అమ్మకం రూపేనా బదిలీచేయు హక్కులతోసహా రుణగ్రహీతలు/ హామీదారుల సెక్యూర్డ్ అసెట్స్ స్వాధీనంచేసుకొను అధికారాలు కలిగియుంటాము. (2) సెక్యూర్డ్ అసెట్స్ రియలైజింగ్ కొరకు లీజు, అసైన్‌మెంట్, అమ్మకం రూపేనా బదిలీచేయు హక్కులతోసహా సెక్యూర్డ్ అసెట్స్ మేనేజిమెంట్ చేపట్టుట మరియు సెక్యూర్డ్ అసెట్స్ రియలైజ్ మరియు ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్‌చేత సెక్యూర్డ్ అసెట్స్ రియలైజ్ మరియు ఏవేని ట్రాన్స్‌ఫర్ మరియు మీచేత ఏవేని ట్రాన్స్‌ఫర్‌చేయబడినప్పటికీ సెక్యూర్డ్ అసెట్స్ ట్రాన్స్‌ఫర్‌కు సంబంధించి, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) యొక్క నియమాలలో ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ముందస్తు అనుమతి తీసుకోనిదే, ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్‌కు తాకట్టుపెట్టబడిన/ హైపోతికేట్‌చేయబడిన మరియు పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్ దేనినైనా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణంగా వ్యాపారం నిర్వహించుటకు మినహా) ద్వారా కాని బదిలీచేయుట నుండి మీరు నిషేదింపబడినారు.

తేది: 27.03.2025
ప్రదేశం: విజయవాడ.
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ తరపున,
సం/- అధీకృత అధికారి

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BANGALORE
MVC No. 889/2023
B. Sridevi & others ...**Petitioner**
-V/s-
New India ins co ltd & another ...**Respondents**
NOTICE TO THE THIRD RESPONDENT
BALASUPATI GOPALA KRISHNA, No.61-3/5-6/75-79, Bhupesh Gupta Nagar, Krishna Lanka, Vijayawada, Andhra Pradesh- 520 013. (Policy Holder of Lorry No. AP-07-TE-8937)
... **Respondent 3**
Whereas the petitioners have instituted the above claim petition against you claiming MVC No. 889/2023 compensation amount of Rs. 50,00,000/- (Rs Fifty lakh only), together with cost and interest for the injuries sustained in the Motor Vehicle Accident occurred on 19.12.2022 at about 06.30 PM by Lorry No. AP-07-TE-8937 belonging to you, near Yadamvaripalli Village, on Madanapalli Tirupathi NH Road Andhra Pradesh. Hence take notice and appear before SCCH No-17 on **28/04/2025** at **11.00 AM** in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the claim petition.
In default of your appearance on the date and time aforementioned the petition will be heard and disposed off by exparte.
Given under my hand and seal of the Court on this 14-03-2025
By order of the Court, Assistant Registrar, Court of Small Causes, Bengaluru
Advocate for Petitioner: **Asha. A**
#6, 2nd Floor, Naidu Layout, Next to Golden Park Apartment, Devarachikkanahalli Main Road IIM Post, Bommanahalli, Bengaluru- 560 076

AXIS BANK LIMITED
రీటైల్ లెండింగ్ మరియు పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీస్/బ్రాంచ్) : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డో.నం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్డు, సీతారామపురం సర్కిల్, విజయవాడ-520002.

రూల్ 8(1) క్రింద స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారుడు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, (గతంలో యుటిఐ బ్యాంక్ లిమిటెడ్ గా పేర్కొనబడినది) "త్రిశూల్", సమర్తేశ్వర్ గుడి ఎదురు, లా వద్ద గార్డెన్, ఎలిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006 వద్ద దీని నమోదిత కార్యాలయం ఉంది. ఇతర ప్రదేశాలలో ఉన్న దీని శాఖా కార్యాలయం రీటైల్ లెండింగ్ మరియు పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీస్/బ్రాంచ్) : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డో.నం.30-22-79, శ్రీ టవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్డు, సీతారామపురం సర్కిల్, విజయవాడ-520002 యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సర్ఫేసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. పిలువబడిన రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు :

క్ర. సం.	దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారు, హామీదారుల పేరు/ చిరునామా	బాకీ రూ.లలో	తనఖాకు సమానంగా ఆఫర్ చేయబడిన ఆస్తులు మరియు స్వాధీనత తేది
1)	1) శ్రీ చిలక విజయ్ శేఖర్, తండ్రి. చిలక సుందరరావు, డో.నం.14-6-25, నేతాజీ నగర్, 5వ లైన్, నిడుబ్రోలు, హై స్కూల్ వద్ద, పొన్నూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522124. ఇక్కడ కూడా : శ్రీ చిలక విజయ శేఖర్, తండ్రి. చిలక సుందరరావు, డో.నం.14-6-16 మరియు 17, బ్లాక్ నం.14, డో.నం.46, నేతాజీ నగర్, 5వ లైన్, నిడుబ్రోలు, హైస్కూల్ వద్ద, పొన్నూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522124. ఇక్కడ కూడా : శ్రీ చిలక విజయ్ శేఖర్, కేరాఫ్. ఇన్నోవ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, 2, గ్రాఫిట్ ఇండియా మెయిన్ రోడ్డు, బిఇఎమ్ఎల్ లే అవుట్, బ్రూక్ ఫీల్డ్, బెంగళూరు, కర్నాటక-560066. 2. శ్రీ చిలక సుందరరావు, తండ్రి. చిలక నాగయ్య, డో.నం.14-6-25, నేతాజీ నగర్, 5వ లైన్, నిడుబ్రోలు, హైస్కూల్ వద్ద, పొన్నూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522124. ఇక్కడ కూడా : శ్రీ చిలక సుందరరావు, తండ్రి. చిలక నాగయ్య, డో.నం.10-10-14, జె బి రెడ్డి కాలనీ, వార్డు నం.12, నిడుబ్రోలు, రామాలయం వద్ద, పొన్నూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522124. 3. శ్రీ చిలక రాజశేఖర్, తండ్రి. చిలక సుందరరావు, డో.నం.14-6-25, నేతాజీ నగర్, 5వ లైన్, నిడుబ్రోలు, హైస్కూల్ వద్ద, పొన్నూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522124. 4. శ్రీమతి. చిలక స్వర్ణ జ్యోతి, భర్త. చిలక సుందరరావు, డో.నం.14-6-25, నేతాజీ నగర్, 5వ లైన్, నిడుబ్రోలు, హైస్కూల్ వద్ద, పొన్నూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522124. లోన్ అకౌంట్ నెం. PHR006908128928 డిమాండ్ నోటీసు తేది : 16.10.2024	రూ. 31,20,402/- (ముప్పై ఒక్క లక్షల ఇరవై వేల నాలుగు వందల రెండు రూపాయలు మాత్రమే)	గుంటూరు జిల్లా, పొన్నూరు ఉపజిల్లా, పొన్నూరు మున్సిపల్ ఏరియాలో బ్లాక్ నం.14, నేతాజీ నగర్, నిడుబ్రోలు గ్రామం సర్వే నం.46 పరిధి లో అమ్మబడిన సైట్. హద్దులు : తూర్పు : ఐనంపుడి సాంబశివరావు సైట్ 20.10.3/4 అ.లు., దక్షిణం : విక్రేతల మిగిలిన ఇంటి సైట్ అన 60 అ.లు., పడమర : మున్సిపల్ రోడ్డు 20.10.3/4 అ.లు., ఉత్తరం : వద్రనం గోపాల కృష్ణ మూర్తి సైట్ 60 అ.లు. పై సరిహద్దుల సైట్ విస్తీర్ణం 1253 చ.అ.లు. లేదా 139.1/4 చ.గ.లు. లేదా 116.431 చ.మీ.లు. మాత్రమే. లాంఛనప్రాయ స్వాధీనత : 24.03.2025

తేది : 27.03.2025
ప్రదేశం : గుంటూరు
సం/- అధీకృత అధికారి
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వసూళ్ల భారం కలెక్టర్లపైనే!

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఖజానాను నింపే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లపైన పెడుతోంది. కలెక్టర్ల సదస్సు రెండోరోజైన బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ అంశంపైనే ప్రధానంగా దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్లు కూడా తమ జిల్లాల్లో ఆదాయ సముపార్జనకు ఉన్న అవకాశాలను, తీసుకునే చర్యలను వివరించారు. మొండి బకాయిల వసూళ్లలో అవసరమైతే కలెక్టర్లు సంబంధిత శాఖలకు సహకరించాలని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని సిఎం సూచించినట్లు తెలిపింది. అదే విధంగా వృత్తి పన్నును పెంచాలన్న ప్రతి పాదనల నేపథ్యంలో జిల్లాలలో కూడా దీనిపై దృష్టి సారించాలని చెప్పినట్లు సమాచారం. ఆస్తి పన్ను వసూళ్లను కూడా సీరియస్‌గా తీసుకోవాలని, అవసరమైతే చర్యలకు ఉపక్రమిం చాలని కూడా కలెక్టర్లకు సిఎం సూచించినట్లు తెలిసింది. వ్యాపార, వాణిజ్య సంస్థలు, వ్యక్తుల నుంచి జిఎస్‌టి బకాయిలు పెరుగుతున్నాయని, వాటిని పూర్తిగా వసూలు చేసేందుకు కూడా సహకరించాలని కోరారు. జిల్లాలో పలు హోటళ్లు,రెస్టారెంట్లు రిజిస్ట్రేషన్ కూడా చేసుకోకుండా నడుస్తున్నాయని, వాటిని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకునేలా చూడాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఏడాదిలోగా ఈ దిశలో చర్యలు తీసుకుంటామని పలువురు కలెక్టర్లు హామీ ఇచ్చారు. గనులకు సంబంధించి కూడా దృష్టి పెట్టాలని నిర్ణయించారు. గనులకు అనుమతులు, నిబంధనలను అతిక్రమించి తవ్వకాలు జరుపుతుండడం, ఇసుక తవ్వకాల్లో డీసిల్టేషన్ విధానం వంటి వాటిని కూడా సక్రమంగా అమలు చేసి ఆదాయానికి గండి పడకుండా చూడాలని భావిస్తున్నారు.

ఆదాయానికి ఏఐ

జిల్లాల్లో ఆదాయం తగ్గకుండా చూసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను వినియోగించుకునే అంశం కూడా చర్చకు వచ్చింది. ఎక్కడ నుంచి ఎంత ఆదాయం రావాల్సి ఉంటుంది, ఎంత వస్తోందన్నది కూడా ఏఐ సహకారంతో గుర్తించవచ్చునని, అందుకే ఈ విధానంపైనా దృష్టి సారించాలని దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది.

Chola
Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: "చోలా క్రెస్ట్", సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు విక ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీసు: డి.నెం.59-14-2ఎ, 1వ అంతస్తు, శాంతి ప్లాజా, గాయత్రి నగర్, విజయవాడ-520008.
సంప్రదించాల్సిన నెం.: శ్రీ. చైతన్య కుమార్ పగడాల, శ్రీ.మహమ్మద్ రహీస్- ఫోన్ నెం.8124000030 / 6374845616.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(1) నియమంతో చదవగల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి సాధారణంగా మరియు ప్రత్యేకంగా రుణగ్రహీతకు/సహ-రుణగ్రహీతకు/ తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ దిగువ పేర్కొన్న తనఖాపెట్టబడిన స్థిరాస్తులను **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి **భౌతికంగా స్వాధీనంలోకి** తీసుకున్నారు. అవి ఇకమీదట **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌**గా పేర్కొనబడను. సెక్యూర్డ్ ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే"** మరియు **"ఏదైతో ఎలా ఉందో అలాగే"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా బహిరంగ ఇ-వేలాన్ని వెబ్‌సైట్: http://bankauctions.in ద్వారా నిర్వహించబడును.

ఖాతా నెంబరు మరియు రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాదారుల పేర్లు	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం మరియు తేది	ఆస్తి/ ఆస్తులకు సంబంధించిన వివరణ	రిజర్వు ధర / ధరావత్తు డిపాజిట్ మొత్తం / బిడ్ పెంపుదల మొత్తం
LAN: HE01VIJ00000015346 1) శ్రీ లక్ష్మణ్ కుమార్ సీరం, తండ్రి నాగేశ్వరరావు సీరం (దరఖాస్తుదారు), 2) శ్రీ లక్ష్మణ్ కుమార్ సీరం, తండ్రి నాగేశ్వరరావు సీరం, (దరఖాస్తుదారు) కెరాఫ్ మెసర్స్ శ్రీ దుర్గా కేబుల్ అండ్ స్టార్ నెట్‌వర్క్స్, 3) శ్రీమతి చంద్రికా సీరం @ బి.చంద్రిక, భర్త లక్ష్మణ్ కుమార్ సీరం (సహ-దరఖాస్తుదారుడు), 4) శ్రీమతి దుర్గాభవాని సీరం (సహ-దరఖాస్తుదారుడు), భర్త నాగేశ్వరరావు సీరం (సహ-దరఖాస్తుదారు: అందరి నివాసం: డి.నెం.32-120/1 ఖిల్లా రోడ్, బొమ్మల కాలనీ, కొండపల్లి, క్రిష్ణా (జిల్లా), ఆంధ్రప్రదేశ్-521228.	09-08-2023, Rs 92,37,474/- as on 09-08-2023	కృష్ణా జిల్లా, విజయవాడ సబ్-డివిజన్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, కొత్తపేట, బంక కామరాజు వీధి, ఎన్‌టిఎస్ నెం.8బి, రెవెన్యూ వార్డ్ నెం.4, మున్సిపల్ వార్డ్ నెం.6, బ్లాక్ నెం.1, పాత డోర్ నెం.6-18-17/6 మరియు ప్రస్తుత డోర్ నెం.6-14-29 కలిగిన ఆస్తి మొత్తం, స్థలం మరియు దాని నిర్మాణం 114.50చ.గ.లు లేదా 95.73 చ.మీ.ల విస్తీర్ణంతో కూడినది. **సరిహద్దులు:** తూర్పు: మున్సిపల్ రోడ్డును పీతల కనకయ్య వీధిదా పిలుస్తారు, పడమర: రాంపిల్ల అప్పన్న మరియు దుర్గాంబ ఆస్తి, దక్షిణం: తొట్టడి దాసు & ఇతరుల ఆస్తి, ఉత్తరం: దుర్గాంబ & ఇతరుల ఆస్తి.	Rs.88,50,000/- Rs.8,85,000/- Rs.1,00,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 16-04-2025 ఉ.11.00గం.ల నుండి మ.1.00గం.ల వరకు (3 నిమిషాల చొప్పన అపరిమిత పొడిగింపుతో)
ధరావత్తు సమర్పణ చివరి తేది: 15-04-2025 (సా.5.30 గం.ల వరకు) తనిఖీచేయు తేది: 08-04-2025 (ఉ.10.00గం.ల నుండి మ.1.00గం.ల వరకు)

1) ఔత్సాహిక పాల్గొనదారులు/ బిడ్డరుదారులను వెబ్‌సైట్: **https://bankauctions.in/ & https://cholamandalam.com/news/auction-notices** ను సందర్శించాలని సలహా ఇవ్వడమైనది. ఇ-వేలానికి సంబంధించిన వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ ట్రైనింగ్‌కు ఔత్సాహిక బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: **శ్రీ.ముహమ్మద్ రహీస్-8124000030 / 6374845616, మెసర్స్4 క్లోజర్: రేఖా, ఫోన్ నెం.8142000062, ఇ-మెయిల్: CholaAuctionLAP@chola.murugappa.com** లో సంప్రదించాలి.
2) ఇ-వేలంలో పాల్గొనే క్రమానికి నియమ నిబంధనల తదుపరి వివరాలకు దయచేసి వెబ్‌సైట్‌ను దర్శించండి: **https://bankauctions.in/ & https://cholamandalam.com/news/auction-notices**
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002లోని రూల్ 9(1) ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటనగా కూడా దీనిని పరిగణించబడును.

తేది: 27-03-2025,
పదేశం: విజయవాడ.
సం /- అధీకృత అధికారి,
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

మీకోసం

టమాట రసాన్ని ఒకేసారి తీసి ఐస్ క్యూబ్స్ వేసి డీప్ ఫ్రిజ్‌లో పెడితే వారం రోజుల పాటు నిల్వ ఉంటుంది.

జీవన సౌరభం

వృధా చేసిన ప్రతి క్షణం.. భవిష్యత్తు ప్రయోజనాలను తారుమారు చేస్తుంది.

ఓటమిని ఒప్పుకోవద్దు

పర్వతం ఎప్పుడూ
ఎత్తుగా నిలుస్తుంది
అది దృఢమైనది.. శాశ్వతమైనది..

నువ్వు నష్టపోతున్నావని
ఎప్పుడూ కుంగిపోవద్దు

ఆత్మవిశ్వాసమే ఆయుధంగా
నిలబడు.. కలబడు..

ఆత్మన్యూనతను ఎప్పుడూ దరిచేరనీయకు
ఒక్కసారి దాన్ని దాటి చూడు..

నువ్వెప్పుడూ మూసిన పుస్తకం కాదు
నువ్వొక అద్భుతానివని నమ్మకంగా ఉండు..

లక్ష్యం గుండా అడుగుపెట్టడం అంటే
చాలా నిరాశలకు స్వాగతం చెప్పాలి..

ఒకసారి వాటన్నింటినీ వదిలి
సీతాకోకచిలుకలా విహరించు
ఓటమిని ఎప్పుడూ ఒప్పుకోవద్దు..

- బి.జాగృతిశ్రీ,
7వ తరగతి,
కేంద్రీయ విద్యాలయం,
రాజమండ్రి.
70325 10353

లెక్కలు చేద్దాం

పిల్లలూ, ఇక్కడ R, I, ఉపయోగించి కొన్ని లెక్కలు ఇచ్చాం. ఖాళీ గళ్లల్లో సరైన అంకెలు వేసి సమాధానాలు రాబట్టండి చూద్దాం.

1. 13 + □ − 7 = 8
2. 5 + 4 + 3 = □
3. □ + 6 − 4 = 5
4. 8 − 1 + □ = 11
5. 10 − □ − 3 = 0

నేను గీసిన బొమ్మ

కొత్తపల్లి అవని,
5వ తరగతి,
ప్రొఫెసర్ ఎడిసన్ మెమోరియల్ స్కూల్, సుందరయ్యనగర్,
గుంటూరు.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

నేడు ప్రపంచ రంగస్థల దినోత్సవం

సురభికే వన్నెతెచ్చిన ప్రభావతి

టాలీవుడ్‌లో అమ్మ పాత్రల్లో కొత్తగా పలువురు తారలు తళుక్కుమంటున్నారు. తాజాగా ఈ జాబితాలో సురభి ప్రభావతి కూడా చేరారు. నవ్వు ముఖం, నిండైన విగ్రహం, పాత్రల్లో జీవించేతత్వం .. వెరసి ఆమె కోర్టు సినిమాలో తల్లి పాత్రకు ప్రాణం పోశారు. రంగస్థల నటిగా అప్పటికే గొప్ప ఖ్యాతి పొందారు.

స్టేజీ ఆర్టిస్టు నుంచి బుల్లితెర, ఆపై వెండితెరపై మెరిశారు సురభి ప్రభావతి. ఓ వైపు రంగ స్థల కళాకారిణిగా అద్భుతాలను పండిస్తూనే వెండితెరపై అమ్మ పాత్ర తాలూకా వెలుగు జిలుగులు విరజిమ్ముతూనే ఉన్నారు. తాజాగా 'కోర్టు' సినిమాలో కథానాయకుడి తల్లి పాత్రల్లో మెరిసి అందరి హృదయాల్లో నిలిచిపోయారు. పాత్ర ఏదైనా అందులో ఒదిగిపోయి జీవించే తత్వం ఆమెది. అమ్మ, అక్క, అత్త పాత్రల్లో ఆమెది అందెవేసిన చేయి. మొహంలో విజయదరహాసం.. నవరసాలు పండించే నటనా వైభవం ఆమెకే సొంతం. తెలంగాణా రాష్ట్రం జనగాం జిల్లాలోని తరిగుప్పలలో రేకందార్ కుమార్‌బాబు, కమలమ్మ దంపతులకు ప్రభావతి 1980 జూన్ 27న జన్మించారు. బాలనటిగా గుణసుందరి నాటకంలో నటించి 2003లో మదన కామరాజు నాటకం ద్వారా రంగస్థలంలో అడుగుపెట్టిన ఆమె ఇప్పటివరకూ సుమారు 2000 నాటికలు, నాటకాల్లో వివిధ పాత్రలు పోషించారు. విప్రనారాయణ, శ్రీకాళహస్తీశ్వర సాయుజ్యం, మృతసంజీవని, గణపతి మహత్యం, శశిరేఖా పరిణయం, నరకాసుర నాటకాల్లో ధరించిన పాత్రల ద్వారా విశేష ప్రశంసలు అందుకున్నారు. ఎనిమిదేళ్ల వయస్సుల్లోనే ప్రభావతి నాటకరంగ ప్రవేశం చేశారు. అప్పటికే ఆమె ఇంట్లో నాన్న, నానమ్మ మంచి రంగస్థల కళాకారులు. నాన్న ఏ పాత్రలోనైనా లీలమయ్యే వ్యక్తి. గంభీరంగా డైలాగులు చెప్పటంతోపాటుగా విషాద అంశాల్లో సమయస్ఫూర్తిగా రక్తి కట్టించటానికి ఏడ్పు సీన్లలో కూడా మెప్పించగల నటుడు. నానమ్మ గాత్రం ఎంతో బాగుంటుంది. ఆమె పద్యాలే కాకుండా పాటలు కూడా రాగయుక్తంగా పాడగలరు. అలా సురభి కళాపరిషత్ ద్వారా నాటక రంగ ప్రవేశం జరిగింది. ఇంట్లోనే రంగస్థల వాతావరణం పుణికి పుచ్చుకోవటంతో ఆ తర్వాత ఆమె కూడా నాటక రంగంలో ప్రవేశించి వివిధ పాత్రల్లో నటించారు. ఆ తర్వాత క్రమంలో నాటక సమాజాలు విడిపోయిన క్రమంలో కోదండరావు, వాసుదేవరావు తదితరుల కంపెనీల్లో పనిచేశారు. 2005లో జమున రాయల్ బృందంతో కూడా కలిపి పనిచేశారు. ఆమె చదివింది ఏడో తరగతి మాత్రమే! కొన్నాళ్లపాటు ఉద్యోగంలో చేరి పనిచేశారు. నాటక రంగంలో ఉంటూనే తీరిక సమయాల్లో నటనను ప్రదర్శించేవారు. వివాహమైన తర్వాత కూడా అత్తింటివాళ్లు కూడా రంగస్థలంలో ఉన్న వారే కావటం ఆమెకు కలిసివచ్చింది. పుట్టింటి, మెట్టింటివారంతా నాటక రంగంలో ఉండటంతో ఆమె కూడా ఆ ప్రభావంతో నాటకరంగంలో రాణిస్తున్నారు.

ఆసక్తి ఏర్పడింది ఇలా...

మొదట్లో నలుపుగా ఉన్నాననీ, అందంగా లేననీ ఆమె ఆత్మన్యూనతాభావంతో ఉండేవారు. ఆమె చిన్నప్పుడు బాలనాగమ్మ, కనకధార వంటి నాటకాల్లో నటించారు. తన పెద్ద నాన్న కోదండరామ్ ప్రోత్సహించేవారు. అప్పట్లో గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 9 నుంచి 11 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు జరిగేవి. మావయ్య సురభి పూర్ణ, సుందరి నాటకంలో నటించేందుకు ఆమెను బలవంతంగా ఒప్పించారు. ఆ పాత్రకు ఆమె అక్క గాత్రాన్ని అందించారు. ఆ తర్వాత రసరంజని వారి కళా ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో జరిగే నాటకోత్సవాలకు తన మావయ్య సూచన మేరకు నాగభూషణ శర్మ ఆహ్వానించారు. ఆ తర్వాత మదన కామరాజు కథలో శ్రీజ సాదినేని చిన్న క్యారెక్టర్‌కు అవకాశం కల్పించారు. ఇలా మొదలైన ప్రయాణం నేటికీ కొనసాగుతోంది. వేలాది పద్య నాటకాలతోపాటుగా సాంఘికనాటకాలు, నాటికల్లో నటించారు.

సినిమాలు : ఆపరేషన్ ఐపిఎస్, బతుకమ్మ, మహాత్మా, ఆదిగురువు అమ్మ, మిడిల్‌క్లాస్ మెలోడీస్, సూరాపానం, భైరవగీత, దొరసాని, అఖండ, అశోకవనంలో అర్జున కళ్యాణం, శ్రీదేవి సోడా సెంటర్, జెట్టి, ఇంటింటి రామాయణం, వినరో భాగ్యము విష్ణుకథ, అంబాజీపేట మ్యారేజీ బ్యాండు, మసూద, పంచతంత్రం, మెయిల్, ఆరంభం,లైలా, కోర్టు తదితర సినిమాల్లో నటించారు. ఇంకొన్ని సినిమాల్లో నటిస్తూనే ఉన్నారు. **సీరియళ్లు :** పూతరేకులు, మాయాబజార్, సరస్వతివైభవం, కలవారికోడలు, ముద్దమందారం, మనసు మమత, సీతమ్మ వాకిట్లో, మనసు మమత.

షార్ట్‌ఫిల్మ్స్ : కుర్తా, లక్ష్మీగారి అబ్బాయి, మా బుజ్జక్క.

సినిమాల్లో ఛాన్స్ ఇలా వచ్చింది

2008లో బతుకమ్మ సినిమాకు ఆడిషన్స్ జరుగుతున్నాయి. నాటకాల్లో ఉన్న వారినే ఎంపిక చేస్తున్నారని తెలిసింది. ఆమెకు తెలియకుండా మామయ్య ఈవిడ ఫొటోలను ఆడిషన్స్ నిర్వహించే వారికి పంపించారు. ఆ ఫొటోలు చూసిన డైరెక్టర్ ప్రభాకర్ గారు ఆమెకు మొదటి అవకాశం ఇచ్చారు. సినిమా మొత్తం కనిపించేలా పాత్ర ఉన్నా ఆమెకు ఇందులో ఎలాంటి డైలాగులు లేవు. ఆ తర్వాత మహాత్మా సినిమాలో ఛాన్స్ దక్కింది. కొన్నిరోజుల తర్వాత వచ్చిన అవకాశం 'మిడిల్‌క్లాస్ మెలోడీస్' ఇందులో ఆమె పాత్రకు మంచి పేరు వచ్చింది. ఆ తర్వాత పరుచూరి రఘుబాటు నాటక పరిషత్‌లో కూడా ఎన్నో ప్రదర్శనలు చేశారు. ఆ తర్వాత దర్శకుడు బోయపాటి శ్రీను ద్వారా అఖండ సినిమాలో నటించే అవకాశం వచ్చింది. ఇలా సినిమాలు, నాటకరంగాన్ని రెండు కళ్లుగా చేసుకుని నటిస్తూ ముందుకు సాగుతున్నారు. నాటక రంగంలోకి రాక మునుపు ఆమె ఎలక్ట్రికల్ కంపెనీలో ఉద్యోగం చేశారు. ఆ తర్వాత హోం నర్సుగా కూడా పనిచేశారు. ఎంఎస్‌చౌదరి దర్శకత్వంలో నాటకరంగం ప్రతినిధులంతా కలిసి చేసిన సినిమా 'ఆది గురువు అమ్మ'.

అవార్డులు : సురభి ప్రభావతి నాటకరంగ, టివి, సినిమా నటిగా తెలుగు రాష్ట్రాల్లో మంచి పేరు ప్రఖ్యాతులను పొందారు. ఉత్తమ నటిగా అనేక బహుమతులు గెల్చుకున్నారు. 5 నంది, 6 గరుడ, 3 అశ్వం అవార్డులతోపాటుగా అనేక పరిషత్‌ల నుంచి 1000కిపైగా బహుమతులు అందుకున్నారు.

- యడవల్లి శ్రీనివాసరావు

రంగస్థల నంది పురస్కారాలు

- ఉత్తమ నటి - బాపు బాటలో - 2009 నంది నాటక పరిషత్తు (నెల్లూరు)
- ఉత్తమ నటి - విప్రనారాయణ పద్యనాటకంలో దేవదేవి పాత్ర - 2010 నంది నాటక పరిషత్తు (ఖమ్మం)
- జ్యూరీ నంది - పల్నాటియుద్ధం పద్యనాటకంలో నాగమ్మ పాత్రకు - 2011 నంది నాటక పరిషత్తు (గుంటూరు)
- ఉత్తమ సహాయ నటి - మాతృక నాటికలో నిర్మల పాత్రకు
- 2014 నంది నాటక పరిషత్తు (రాజమండ్రి)
- ఉత్తమ నటి - కర్ణార్జునీయం పద్యనాటకంలో కుంతి పాత్రకు - 2015 నంది నాటక పరిషత్తు (తిరుపతి)
- వీణా అవార్డు (2021)

నా అభివృద్ధికి కృషిలో...

నాటక రంగం నుంచి నేటి వరకూ నా అభివృద్ధికి ఎంతోమంది కృషిచేసిన మహాను భావులు ఉన్నారు. వారిలో కె.వి.రమణాచారి, కీర్తిశేషులు పల్లేటి లక్ష్మీ కులశేఖర్, పత్తి ఓబులయ్య, గోపరాజు రమణ గార్లు ఉన్నారు. వారందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు.

- సురభి ప్రభావతి, సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్

పురస్కారాలు

ఉగాది పురస్కారం (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు, 11 ఏప్రిల్ 2013)

- మహిళారత్న పురస్కారం ఉత్తమ నటి విభాగంలో తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కారం (2013)
- వల్లం నాగేశ్వరరావు రంగస్థల పురస్కారం (విఎన్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్)
- నవరస కాకినాడ వారి పురస్కారం
- కళారంజని భీమవరం వారిచే మహానటి సావిత్రి పురస్కారం
- ఆరాధన హైదరాబాద్ వారిచే గౌరవ పురస్కారం
- యువకళా వాహిని హైదరాబాద్ వారిచే కళారత్న పురస్కారం

స్పిన్ ఉచ్చులో రాజస్తాన్

- తిప్పేసిన వరుణ్, మొయిన్
- కోల్‌కతా ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపు

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ డికాక్ (97నాటౌట్)

గౌహతి: ఐపిఎల్ సీజన్-18లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ తొలి విజయాన్ని నమోదు చేసుకుంది. తొలి లీగ్ మ్యాచ్‌లో బెంగళూరు చేతిలో ఓటమిపాలైన కోల్‌కతా జట్టు.. బుధవారం జరిగిన రెండో లీగ్‌లో రాజస్తాన్ రాయల్స్‌పై సమిష్టిగా రాణించింది. స్టార్ స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, మొయిన్ అలీ మాయాజాలానికి రాజస్తాన్ రాయల్స్ 151పరుగులకే పరిమితమైంది. ఆ లక్ష్యాన్ని కోల్‌కతా 17.3 ఓవర్లలో 2వికెట్లు కోల్పోయి 153పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్ డికాక్(97; 61బంతుల్లో 8ఫోర్లు, 6సిక్సర్లు)కి తోడు రఘువంశీ(22; 17బంతుల్లో 2ఫోర్లు) మ్యాచ్‌ను ముగించారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ కష్టాలతోనే ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. ధాటిగా ఆడే క్రమంలో తొలుత మూడు కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. కోల్‌కతా కెప్టెన్ రహానే స్పిన్నర్లను రంగంలోకి దింపడంతో సంజూ శాంసన్(29), రియాన్ పరాగ్(25), యశస్వీ జైస్వాల్(13)లు పెవిలియన్ చేరారు. వరుణ్ చక్రవర్తి మాయ చేయడంతో కాసేపటికే నాలుగో వికెట్ పడింది. దీంతో 10 ఓవర్లకు రాజస్థాన్ జట్టు 4వికెట్ల నష్టానికి 76పరుగులు చేసింది. వైభవ్ అరోరా బంతిని అంచనా వేయలేక శాంసన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత వచ్చిన రియాన్ పరాగ్ (25) బౌండరీతో విరుచుకపడ్డాడు. అలానే ధనాధన్ ఆడే క్రమంలో.. వరుణ్ చక్రవర్తి ఓవర్లో కీపర్ డికాక్ చేతికి చిక్కాడు పరాగ్. ఆ షాక్ నుంచి తేరుకునే లోపే మొయిన్ అలీ.. డేంజరస్ యశస్వి డగౌట్‌కు పంపాడు. కాసేపటికే వనిందు హసరంగ(4)ను వరుణ్ ఔట్ చేసి రాజస్థాన్ మరింత కష్టాల్లోకి నెట్టాడు. లోయర్ ఆర్డర్‌లో ధృవ్ జురెల్(33) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించాడు. కోల్‌కతా బౌలర్లు వరుణ్ చక్రవర్తి, మొయిన్ అలీ, వైభవ్ అరోరా, హర్షిత్ రాణాకు రెండేసి వికెట్లు దక్కాయి.

స్కోర్‌బోర్డు...

రాజస్తాన్ రాయల్స్ ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)హర్షిత్ రాణా (బి)మొయిన్ 29, సంజు శాంసన్ (బి)వైభవ్ అరోరా 13, రియాన్ పరాగ్ (సి)డికాక్ (బి)వరుణ్ చక్రవర్తి 25, నితీశ్ రాణా (బి)మొయిన్ 8, హసరంగ (బి)అజింక్యా రహానే (బి)వరుణ్ చక్రవర్తి 4, ధృవ్ జురెల్ (బి)హర్షిత్ రాణా 33, శివమ్ దూబె (సి)రస్సెల్ (బి)వైభవ్ అరోరా 9, హెట్‌మైర్ (సి)రఘువంశీ (బి)హర్షిత్ రాణా 7, ఆర్చర్ (బి)జాన్సన్ 16, తీక్షణ (నాటౌట్) 1, దేశ్‌పాండే (నాటౌట్) 2, అదనం 4. (20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 151పరుగులు. **వికెట్ల పతనం:** 1/33, 2/67, 3/69, 4/76, 5/82, 6/110, 7/131, 8/138, 9/149 **బౌలింగ్:** జాన్సన్ 4-0-42-1, వైభవ్ అరోరా 4-0-33-2, హర్షిత్ రాణా 4-0-36-2, మొయిన్ అలీ 4-0-23-2, వరుణ్ 4-0-17-2.

కోల్‌కతా నైట్‌రైడర్స్ ఇన్నింగ్స్: మొయిన్ అలీ (రనౌట్) తీక్షణ/రియాన్ పరాగ్ 5, డికాక్ (నాటౌట్) 97, అజింక్యా రహానే (సి)తుషార్ దేశ్‌పాండే (బి)హసరంగ 18, రఘువంశీ (నాటౌట్) 22, అదనం 11. (17.3ఓవర్లలో 2వికెట్ల నష్టానికి) 153పరుగులు. **వికెట్ల పతనం:** 1/41, 2/70 **బౌలింగ్:** ఆర్చర్ 2.3-0-33-0, తీక్షణ 4-0-32-0, రియాన్ 4-0-25-0, సందీప్ 2-0-11-0, హసరంగ 3-0-34-1, నితీశ్ రాణా 1-0-9-0, దేశ్‌పాండే 1-0-7-0.

ఐపిఎల్‌లో నేడు

సన్‌రైజర్స్ × లక్నో సూపర్ జెయింట్స్
వేదిక: హైదరాబాద్; రాత్రి 7.30గంIIలకు

పాకిస్తాన్‌తో జరిగిన ఐదు టి20ల సిరీస్‌ను ఆతిథ్య న్యూజిలాండ్ జట్టు 4-1తో కైవసం చేసుకుంది. బుధవారం జరిగిన చివరి టి20లో న్యూజిలాండ్ జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ జట్టు కివీస్ బౌలర్లు ధాటికి 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 128పరుగులకే కుప్పకూలింది. నీషమ్(5/22)కి తోడు డఫీ(2/18) రాణించారు. ఆ లక్ష్యాన్ని న్యూజిలాండ్ జటు 10ఓవర్లలో కేవలం 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ నీషమ్‌కు, సిరీస్ టిమ్ సీఫెర్ట్‌కు దక్కాయి.

ఫిఫా ప్రపంచకప్‌కు చేరువలో పాలస్తీనా

ఇరాక్‌పై సంచలన విజయం

జోర్డాన్: ఫిఫా ప్రపంచకప్-2026కు అర్హత సాధించేందుకు పాలస్తీనా జట్టు మెట్టు దూరంలో నిలి చింది. నాటకీయ పరిణామాల మధ్య ఇరాక్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో పాలస్తీనా 2-1గోల్స్ తేడాతో సంచలన విజయం నమోదు చేసుకుంది. దీంతో గ్రూప్-బిలో ఉన్న పాలస్తీనా జట్టు గ్రూప్ టాపర్‌గా నిలిచింది. అమ్మన్ అంతర్జాతీయ స్టేడియంలో మంగళవారం రాత్రి జరిగిన ఫుట్‌బాల్ ప్రపంచకప్‌కు ఆసియా ఖండం నుంచి అర్హత సాధించే జట్లకు మధ్య జరిగిన మ్యాచ్‌లో పాలస్తీనా అద్భుత విజయాన్ని నమోదు చేసుకుంది. 34వ ని.లో ఇబ్రహీం బయేష్ అద్భుత హెడర్ ద్వారా గోల్ కొట్టి ఇరాక్ తో స్కోర్‌ను సమం చేశాడు. మ్యాచ్ ముగియడానికి రెండు నిమిషాల ముందు అబౌ అలీ అద్భుత హెడర్ ద్వారా మరో గోల్ కొట్టి ఇరాక్‌కు ఝలక్ ఇచ్చాడు. జూన్ 10న జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో పాలస్తీనా ఆతిథ్య ఒమన్‌ను ఓడిస్తే ఫిఫా ప్రపంచకప్‌కు అర్హత సాధించనుంది.

ఆస్కార్‌కు 'సంతోష్' ఎంట్రీ

భారత్‌లో మాత్రం విడుదలకు అనుమతుల్లేవ్

హిందీలో రూపొందిన సంతోష్ చిత్రం ఆస్కార్ ఎంట్రీకి ఎంపికైనట్లు చిత్ర కథానాయకి షహనా గోస్వామి తెలిపారు. అయితే భారత్‌లో మాత్రం ఈ చిత్రం విడుదలకు అనుమతుల్లేవు. అంతర్జాతీయంగా ప్రఖ్యాతి గాంచిన సంతోష్ సినిమాను భారత్‌లో విడుదల చేయకుండా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సిబిఎఫ్‌సి) అడ్డుకుంటోందని బుధవారం ఆమె మీడియాకు తెలిపారు. పోలీసు వ్యవస్థతోపాటు పలు సామాజిక అంశాలను ఈ సినిమాలో చూపినట్లు పేర్కొన్నారు. పోలీస్ విధుల్లో చేరిన సంతోష్ ఒక దళిత వితంతు యువతి హత్య కేసును ఛేదించే క్రమంలో ఎదురైన సమస్యలను చూపిస్తూ సినిమా అత్యంత ఉత్కంఠతో సాగుతుంద న్నారు. కుల వివక్ష, పోలీసు క్రూరత్వం, లైంగిక హింస, ఇస్లామోఫోబియా ఇతివృత్తాల ను ఈ చిత్రంలో చూపించామన్నారు. ప్రతియేటా యుకెలో నిర్వహించే ఆస్కార్ అవార్డ్స్‌లో భాగంగా ఈ ఏడాది ఈ సినిమా ఎంట్రీకి ఎంపికైనట్లు ఆమె తెలిపారు. చిత్రంలోని కొన్ని మంచి సన్నివేశాలకు కోత వేయాలని సిబిఎఫ్‌సి సూచించిందన్నారు. దానివల్లే ఈ చిత్రం భారత్‌లో విడుదల కావడం లేదన్నారు.

'శంకర వరప్రసాద్'గా చిరంజీవి

చిరంజీవి, అనిల్ రావిపూడి కలయికలో రాబోతున్న చిత్రం గురించి తాజా అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రం కోసం ఫైనల్ స్క్రిప్ట్ నరేషన్ పూర్తయి, లాక్ చేయబడినట్లు అనిల్ రావిపూడి స్వయంగా వెల్లడించారు. ఈ ట్వీట్‌లో చిరంజీవి పాత్రను 'శంకర్ వరప్రసాద్'గా పరిచయం చేసినట్లు తెలిపారు. త్వరలో ఈ చిత్రం షూటింగ్ ప్రారంభం కానుందని, ఇది 'చిరు' నవ్వుల పండగబొమ్మగా ప్రేక్షకుల ముందుకు రానుందని అనిల్ తెలిపారు.. 'ఇంకెందుకు లేటు, త్వరలో ముహూర్తంతో శ్రీకారం' అని అనిల్ ఈ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇటీవల వచ్చిన సమాచారం ప్రకారం, ఈ సినిమా ఉగాది సందర్భంగాఎ ప్రారంభం కానుందని తెలుస్తోంది. 2026 సంక్రాంతికి విడుదల చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోందని వార్తలు వస్తున్నాయి. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

DEBTS RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020

Case No: O.A. No. 1023 OF 2024

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

HDFC Bank Limited
AND
Sri Gudiseva Uma Maheswara Rao and others

To,
D3 Sri Sunkara Veerabrahmam, S/o Venkata Ranga Rao, D. No. 18/10, Sukarlabad, Machilipatnam Mandal, Krishna District – 521 001.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS, OA 1023/2024 was listed before Hon'ble Presiding Officer/Registrar on 09-04-2025
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs. 23,47,118.65 /-** application along with copies of documents etc. annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties:
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **09-04-2025 at 10:30 A.M.** failing the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this date: 20 -03 -2025

Signature of the Officer Authorized to issue summons

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
బకింగ్‌హామ్‌పేట బ్రాంచ్ (13341)
విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా-520002.
0866-2574718, 9440905153

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
1. **శ్రీ పొల్లా ఆంజనేయులు, తండ్రి: పొల్లా పిచ్చయ్య,** 1-21, రామాలయం దగ్గర, పెద్ద అగ్రహారం, పిడుగురాళ్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522437.
2. **శ్రీమతి పొల్లా సంధ్య, భర్త: పి. ఆంజనేయులు,** 1-21, రామాలయం దగ్గర, పెద్ద అగ్రహారం, పిడుగురాళ్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522437.

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, బకింగ్‌హామ్‌పేట బ్రాంచ్ నుండి శ్రీ పొల్లా ఆంజనేయులు మరియు శ్రీమతి పొల్లా సంధ్య పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	బకాయి మొత్తం	వడ్డీ రేటు
హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 16000020713	రూ. 21,00,000/- తేది: 20.02.2021	రూ. 19,47,022.00	11.10%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని తేది 08.03.2025 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.19,47,022.00 (అక్షరాల పంతొమ్మిది లక్షలు నలభై ఏడు వేల ఇరవై రెండు రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

ఎన్‌టిఆర్ జిల్లా, పటమట సబ్-రిజిస్ట్రీ, పెనమలూరు మండలం, కానూరు మున్సిపాలిటీ, ఆర్.ఎస్. నెం. 2/8, మొత్తం 344.66 చ॥గ॥ లేదా 288.17 చ॥మీ॥ల విస్తీర్ణంలో అనిర్దేశపు మరియు అవిభాజ్యపు వాటా 35 చ॥గ॥ లేదా 29.26 చ॥మీ॥ స్థలం. **హద్దులు: తూర్పు:** 33' వెడల్పు పంచాయితీ బజారు, **దక్షిణం:** వివిఎస్ మల్లిఖార్జునరావు ఆస్తి, **పడమర:** బి వెంకటేశ్వరరావు మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** వి. రత్తమ్మ ఆస్తి.
పైన తెలిపిన స్థలంలో నిర్మించిన అపార్ట్‌మెంట్ "లక్ష్మి రెసిడెన్సీ", గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్లింత్ ఏరియా 912 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు కలుపుకొని), 40 చ॥అ॥ పార్కింగ్ ఏరియా కలిగిన **ఫ్లాట్ నెం. జిఎఫ్-1. హద్దులు: తూర్పు:** పార్కింగ్, **దక్షిణం:** వివిఎస్ మల్లిఖార్జునరావు ఆస్తి, **పడమర:** బి వెంకటేశ్వరరావు మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** వి. రత్తమ్మ ఆస్తి.

తేది: 10.03.2025, ప్రదేశం: విజయవాడ **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఆర్‌డబ్ల్యూఎస్ అండ్ ఎస్ డిపార్టుమెంట్

నెం.ఎ2/డిడబ్ల్యూఎస్‌సి-కన్సల్టెంట్స్/2025, **నోటిఫికేషన్** తేది : 21.03.2025

ఎమ్ఐఎస్ కన్సల్టెంట్-1 పోస్టు, ఎస్‌డబ్ల్యూఎమ్ కన్సల్టెంట్-1 పోస్టు, ఎల్‌డబ్ల్యూఎమ్ కన్సల్టెంట్-1 పోస్టు మరియు అకౌంటెంట్ కం డిఇఓ-1 పోస్ట్ యొక్క పోస్టుల కొరకు కృష్ణాజిల్లా యొక్క అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించడమైనది. కాంట్రాక్టు ప్రాతిపదికన మొదటి 11 నెలలు నెలకు రూ.20,000/- వేతనంతో మరియు తర్వాత మరింత పొడిగించవచ్చు. దరఖాస్తులను ఈ కార్యాలయం వద్ద 15.04.2025న లేదా అంతకు ముందు అందించగలరు. అర్హతలు, అనుభవాలు మొదలైనవాటి గురించి తదుపరి వివరాలను దిగువసంతకందారు నుండి పొందవచ్చును.

సం/- జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ ఆఫీసర్, ఆర్‌డబ్ల్యూఎస్ అండ్ ఎస్, మచిలీపట్నం.

DIPRNo.15678/CL/ADVT/1/1/2021-22

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
ఫౌండర్స్ బ్రాంచి (03461)
మచిలీపట్నం, కృష్ణాజిల్లా
ఏపి-521001.

డిమాండ్ నోటీసు

Notice under Sec.13 (2) read with Sec.13 (3) of Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002.

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/కో-ఆబ్లిగెంట్(లు)/హామీదారు(లు): 1. శ్రీమతి వాడపల్లి పద్మావతి, భర్త: శ్రీ వాడపల్లి మహేష్ కుమార్, డి.నెం. 22/136, బుట్టాయిపేట, ఆర్.కె జూనియర్ కాలేజ్ దగ్గర, మచిలీపట్నం, కృష్ణాజిల్లా, ఏపి-521001. **2. శ్రీ వాడపల్లి వెంకట సత్య సాయి ఫణి చంద్ర,** తండ్రి: శ్రీ వాడపల్లి మహేష్ కుమార్, డి.నెం. 22/136, బుట్టాయిపేట, ఆర్.కె జూనియర్ కాలేజ్ దగ్గర, మచిలీపట్నం, కృష్ణాజిల్లా, ఏపి-521001. **3. శ్రీ లంకిశెట్టి సాయి బాబు,** తండ్రి: శ్రీ పాండురంగ ప్రసాద్, డి.నెం.25/163-2, జగన్నాథపురం, మచిలీపట్నం, కృష్ణాజిల్లా, ఏపి-521001.

నేచర్ ఆఫ్ లిమిట్	మంజూరు చేసిన మొత్తం	బకాయి మొత్తం (రూ.)
ABPTL-Property Loan A/c No:034630100053249	Rs.15,00,000/-	Rs.12,95,276/-
Credit Card - Card No: 437378XXXXXX8014	Rs.75,000/-	Rs.84,681.95

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా: ఏపి-521001, కృష్ణాజిల్లా, మచిలీపట్నం (మండలం), రెవెన్యూ వార్డ్ నెం. 22, బచ్చుపేట, (పన్ను రసీదు ప్రకారం అసెస్మెంట్ నెం:1070000481), డి.నెం.22/136 లో 136.85 చ.గ.ల విస్తీర్ణంలో ఆర్.సి.సి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ నివాస భవనం శ్రీమతి వాడపల్లి పద్మావతి గారికి చెందినది. హద్దులు: **1వ ఐటమ్: తూర్పు:** ఎం. పెరుమల్లయ్య గారి ఇల్లు-35'.6" చ.అ.లు, **దక్షిణం:** కె. శ్యామ్యూల్ గారి స్థలం-20'.6" చ.అ.లు, **పడమర:** 2వ ఐటమ్ 31'.9" చ.అ.లు, **ఉత్తరం:** ఎల్. శ్రీరాములు గారి స్థలం 17'.10" చ.అ.లు. **2వ ఐటమ్: తూర్పు:** 1వ ఐటమ్ స్థలం 31'.0 చ.అ.లు, **దక్షిణం:** కె. శ్యామ్యూల్ గారి స్థలం 20'.10" చ.అ.లు, **పడమర:** మార్గం మరియు ఎం.వి రమణ గారి స్థలం 29'.6" చ.అ.లు, **ఉత్తరం:** ఎం.వి.రమణ గారి ఇల్లు 18'.0 చ.అ.లు .

గౌరవనీయులైన సర్/మేడమ్
విషయం: ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి-నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **ప్రాపర్టి టర్మ్ లోన్** అకౌంట్ క్రింద మా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫౌండర్స్ బ్రాంచి (03461)** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ ఖాతాను **ది.16-03-2025**న నిరర్ధక ఆస్తిగా **(NPA)** వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు **ది. 16-03-2025** నాటికి మొత్తము **రూ. 13,79,957.95 (అక్షరాలా పదమూడు లక్షల డెబ్బై తొమ్మిది వేల తొమ్మిది వందల యాభై ఏడు రూపాయల తొంభై ఐదు పైసలు మాత్రమే).** అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు/ మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పంద రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంక్‌కు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము /డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
3) SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 21-03-2025 **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

కేరళకు 6 ఇతర రాష్ట్రాల సహకార సంఘాలు

- సిపిఎం ఎంపి బ్రిట్టాస్ ప్రశ్నకు కేంద్రం సమాధానం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆరు బహుళ-రాష్ట్ర సహకార సంఘాలు తమ కార్యకలాపాలను కేరళకు విస్తరించాయని కేంద్ర సహకార మంత్రిత్వశాఖ ప్రకటించింది. రాజ్యసభలో సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ సహకార మంత్రిత్వశాఖ, మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్, ఢిల్లీ నుండి ఆరు సహకార సంఘాలు తమ కార్యకలాపాలను కేరళకు విస్తరించాయని తెలిపింది. మహారాష్ట్రలోని ఫార్మర్స్ ఆగ్రో మల్టీ-స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ, వెంకటేశ్వర కో-ఆపరేటివ్ పవర్ అండ్ ఆగ్రో ప్రాసెసింగ్ లిమిటెడ్, సంధి మల్టీ-స్టేట్ ఆగ్రో పర్పస్ కో-ఆపరేటివ్ సొసైటీ, గుజరాత్‌లోని అన్నార్ మల్టీ-స్టేట్ గ్రూప్ హౌసింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ, పంజాబ్‌లోని అగ్రికల్చర్ మార్కెటింగ్ అండ్ ప్రాసెసింగ్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్, ఢిల్లీలోని అగ్రి అలైడ్ అండ్ కన్స్యూమర్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ వంటి సంస్థలు తమ కార్యకలాపాలను కేరళకు విస్తరించాయని, గత రెండేళ్లలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 24 బహుళ-రాష్ట్ర సహకార సంఘాలు చురుగ్గా పనిచేస్తున్నాయని మంత్రిత్వశాఖ తన సమాధానంలో పేర్కొంది.

సభ నడిపే తీరు ఇదేనా?

- స్పీకర్ వ్యవహారశైలిపై రాహుల్ విస్మయం
- మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని విమర్శ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వ్యవహారశైలిపై ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ నడిపే తీరు ఇదేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం కూడా ఇవ్వడం లేదని, ఇష్టారీతిన సభను వాయిదా వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం పార్లమెంట్ ఆవరణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సభలో ఏం జరుగుతుంతో తనకు అర్థం కావడం లేదని, ఎన్నిసార్లు అభ్యర్థించినా స్పీకర్ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. బుధవారం సరైన కారణం లేకుండా స్పీకర్ సభను వాయిదా వేశారని విమర్శించారు. ప్రతిపక్ష నేతకు సభలో ఏ సందర్భంలోనైనా లేచి నిలబడి మాట్లాడే అవకాశం ఉందని, ఇది సభా సాంప్రదాయమని..అయినా కూడా స్పీకర్ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని రాహుల్ పేర్కొన్నారు. కనీసం మాట్లాడనివ్వకపోతే ప్రజల గొంతుక ఎలా వినిపించాలని ఆయన ప్రశ్నించారు. తనను ఒక్క ముక్క కూడా మాట్లాడనివ్వలేదని అన్నారు. గడిచిన ఏడెనిమిది రోజులుగా స్పీకర్ తన విషయంలో ఇదేవిధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షాల గళాలను అణిచేయడం అప్రజాస్వామ్యకమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ కొత్త వ్యూహమని, సభలో ప్రతిపక్షాలకు చోటులేదని అన్నారు.

ఇటీవల లోక్‌సభలో ప్రధాని మోడీ కుంభమేళాపై ప్రసంగం చేసినప్పుడు కూడా తాను మాట్లాడేందుకు ప్రయత్నించానని, అప్పుడు కూడా స్పీకర్ తనకు అనుమతినివ్వలేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. స్పీకర్ ఉద్దేశం ఏమిటో తనకు అర్థం కావడం లేదని అన్నారు. ప్రతిపక్ష నేత రూల్ 349కు అనుగుణంగా నడుచుకుంటారని భావిస్తున్నామంటూ స్పీకర్ సభను వాయిదా వేయడాన్ని రాహుల్ గాంధీ తప్పుపట్టారు. రూల్ 349కు విరుద్ధంగా తాను ఏం చేశానని ప్రశ్నించారు. ప్రధాని మోడీ కుంభమేళాపై ప్రసంగిస్తుండగా తొక్కిసలాటలో మరణించిన వారి గురించి ప్రస్తావించాలంటూ ప్రతిపక్ష ఎంపిలు నిరసన వ్యక్తం చేశారని, కానీ ప్రధాని తొక్కిసలాట మృతులకు కనీసం సంతాపం కూడా తెలియజేయలేదని రాహుల్ గాంధీ విమర్శించారు. పైగా స్పీకర్ రూల్ 372ను విధించారని, ఈ రూల్ ప్రకారం ప్రధాని గానీ, మంత్రి గానీ మాట్లాడుతున్నప్పుడు ఇతర సభ్యులు ఎలాంటి ప్రశ్నలు వేయకూడదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్ష నాయకుడికి మాట్లాడే అవకాశం ఉంటుందని, కానీ వీళ్లు మాత్రం తనను మాట్లాడనివ్వడం లేదని ఆరోపించారు.

సభా కార్యక్రమాలు అప్రజాస్వామిక విధానంలో సాగుతున్నాయని, కీలక అంశాలను ప్రస్తావించేందుకు తాను పదేపదే విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోవడం లేదని చెప్పారు. మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఆయనను కోరుతున్నప్పటికీ అనుమతించడం లేదని చెప్పారు. ఇది సభ నడిపే పద్ధతి కాదన్నారు. మహాకుంభమేళా గురించి ఇటీవల ప్రధాని మాట్లాడినప్పుడు తాను నిరుద్యోగం గురించి మాట్లాడాలనుకున్నాననీ, కానీ పదేపదే అడ్డుకట్ట వేశారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. 'నేనేమీ చేయలేక కూర్చుండి పోయాను. ఇప్పటికీ నేను మాట్లాడేందుకు ఎప్పుడు లేచి నిలబడినా మాట్లాడకుండా అడ్డుకుంటున్నారు. ఇక్కడ ప్రజాస్వామ్యానికి చోటులేదు' అని అన్నారు. దీనికి ముందు, బుధవారం సభా కార్యక్రమాల సమయంలో స్పీకర్ ఓంబిర్లా రాహుల్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ.. సభ గౌరవాన్ని కాపాడేందుకు నిబంధనలను పాటించాలని సూచించారు. సభ్యుల ప్రవర్తన సభా ప్రమాణాలకు అనుగుణంగా ఉండటం లేదని పలుమార్లు తన దృష్టికి వచ్చిందన్నారు. 'ఈ సభలో తండ్రీకూతురు, తల్లీ కుమార్తె, భార్యాభర్తలు సభ్యులుగా ఉన్నారు. ఇలాంటి సందర్భాల్లో ప్రతిపక్ష నేత 394 నిబంధన ప్రకారం నడుచుకుంటారు' అని ఆశిస్తున్నానని అన్నారు. కాగా, స్పీకర్ తన గురించి వ్యాఖ్యలు చేసి దానిపై మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వకుండానే సభను వాయిదా వేశారని రాహుల్ గాంధీ అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తనపై స్పీకర్ అసత్యాలు మాట్లాడుతున్నారని అన్నారు. గత వారం కూడా తనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదని తెలిపారు.

సభ నుంచి వాకౌట్ చేస్తున్న సిపిఎం ఎమ్మెల్యేలు

త్రిపుర ప్రతిపక్ష నేత జితేంద్ర చౌదరిపై బిజెపి మంత్రి జాత్యాహంకార వ్యాఖ్యలు

- గిరిజన బుద్ధి చూపుతున్నాడంటూ నోరుపారేసుకున్న రతన్‌లాల్‌నాథ్

అగర్తల : త్రిపుర శాసనసభలో సంఘ్ పరివార్ జాత్యాహంకార జాఢ్యం బుసలుకొట్టింది. గిరిజనుల హక్కుల కోసం పోరాడుతున్న సిపిఎం సీనియర్ నాయకులు, ప్రతిపక్ష నేత అయిన జితేంద్ర చౌదరిపై నిండు సభలో బిజెపికి చెందిన సభా వ్యవహారాల మంత్రి రతన్ లాల్ నాథ్ అవమానకర వ్యాఖ్యలు చేశారు. జిజేంద్రను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 'జితేంద్ర చౌదరి బాబూ తన తెగ (ట్రైబ్) బుద్ధిని చాటుకుంటున్నారు' అంటూ తీవ్ర పదజాలంతో జాత్యాహంకారానికి ఒడిగట్టారు. ఈ నెల 25న మంగళవారం చోటుచేసుకున్న ఈ పరిణామాలపై బుధవారం తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ ప్రతిపక్ష నేత జితేంద్ర.. సదరు మంత్రిపై ప్రివిలేజ్ మోషన్ ప్రవేశపెట్టగా స్పీకర్ బిశ్వబంధు సేన్ తిరస్కరించారు. అదే సమయంలో రతన్‌లాల్ జాత్యాహంకార వ్యాఖ్యలను పేర్కొంటూ కథనాన్ని ప్రచురించిన కారణంగా సభా హక్కుల కింద చర్యలు తీసుకోవాలని త్రిపుర ప్రజల గొంతుకగా దశాబ్దాలుగా పాత్రికేయ సేవలందిస్తున్న 'డైలీ దేశర్ కథ'పై సభా హక్కుల తీర్మానాన్ని రతన్‌లాల్ ప్రవేశపెట్టగా స్పీకర్ అనుమతించారు. అయితే ఏకకాలంలో రెండు ప్రివిలేజ్ తీర్మానాలు అనుమతించలేమని చెబుతూ జితేంద్ర ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించారు. ప్రజాస్వామ్య ఆలయంగా ప్రస్తుతించే శాసనసభలో ఇంతటి తీవ్ర స్థాయిలో అధికార బిజెపికి కొమ్ముకాస్తూ సభ వ్యవహారాలు నడుస్తుండటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిపిఎం ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ వెలుపల జితేంద్ర చౌదరి మాట్లాడుతూ సభలో జాత్యాహంకార దాడిని తీవ్రంగా ఖండించారు. ఏకపక్షంగా సాగుతున్న సభలో ప్రజల వాణి వినిపించకుండా ప్రతిపక్ష సభ్యులు గొంతు నొక్కుతున్నారని, అందువల్ల శాసనసభ మిగిలిన సెషన్ మొత్తాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. కాగా త్రిపురలో చోటుచేసుకున్న ఈ పరిణామాల పట్ల, బిజెపి మంత్రి రతన్‌లాల్, స్పీకర్ వ్యవహరించిన తీరును సిపిఎం కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో ఒక పోస్టు చేసింది. గిరిజనులను కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన రతన్‌లాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

హజారీబాగ్‌లో మత ఉద్రిక్తత

- రామనవమి ప్రదర్శన సందర్భంగా ఘర్షణలు
- గాల్లోకి పోలీసుల కాల్పులు

హజారీబాగ్ : శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా జార్ఖండ్ నగరమైన హజారీబాగ్‌లో ఘర్షణలు జరిగాయి. మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో జామా మసీదు చౌక్‌కు సమీపంలో మంగళా ప్రదర్శన వెళుతుండగా రెండు కమ్యూనిటీలకు చెందిన వారు ఘర్షణ పడ్డారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొందని హజారీబాగ్ సబ్ డివిజనల్ పోలీసు అధికారి పరమేశ్వర్ కామ్తి బుధవారం తెలిపారు. ఇరువైపులా వారు ఒకరిపై ఒకరు రాళ్ళు విసురుకున్నారని, దాంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరపాల్సి వచ్చిందని మరో పోలీసు అధికారి తెలిపారు. వెంటనే సంఘటనా స్థలంలో భద్రతా బలగాలను మోహరించామని, ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే వుందని చెప్పారు. రాళ్ళు విసరడానికి సరైన కారణమేంటో ఇంకా తెలియరాలేదని చెప్పారు. ఇందుకు కారకులైన వారిని గుర్తించామని, త్వరలోనే పట్టుకుంటామని చెప్పారు. గుర్తించిన పది మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనతో సంబంధముండి, ఇంకా గుర్తించని మరో 200మందిపై కూడా కేసు నమోదు చేశామన్నారు. ఈ సంఘటనపై బుధవారం జార్ఖండ్ అసెంబ్లీలో గందరగోళం చెలరేగింది. రామనవమి ఘర్షణల నేపథ్యంలో హజారీబాగ్ ప్రయోగాల కేంద్రంగా మారితే తీవ్ర చర్యలు వుంటాయని జార్ఖండ్ మంత్రి హెచ్చరించారు.

ఢిల్లీ భగ..భగ

- 38.9 డిగ్రీల ఉష్ణోగ్రత...అన్ని రికార్డులు బద్దలు
- ఈ సీజన్‌లో అత్యంత వేడి రోజు.

న్యూఢిల్లీ : ఈ సీజన్‌లో అత్యధిక ఉష్ణోగ్రత దేశ రాజధాని ఢిల్లీలో నమోదైంది. సఫ్దర్‌జంగ్‌లో గరిష్ట ఉష్ణోగ్రత 38.9 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది, ఇది ఇప్పటివరకు సీజన్‌లో అత్యంత వేడిగా నమోదైన రోజు బుధవారంగా వాతావరణశాఖ తెలిపింది. ఈ ఉష్ణోగ్రత నిన్నటి గరిష్ట ఉష్ణోగ్రత కంటే దాదాపు 2 డిగ్రీలు ఎక్కువ. మంగళవారం సఫ్దర్‌జంగ్‌లో గరిష్ట ఉష్ణోగ్రత 37.1 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైందని, ఇప్పటి వరకు ఈ సీజన్‌లో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత గా అధికారులు గుర్తించారు. సోమవారం ఉదయం ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రత 36 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది, ఇది సాధారణం కంటే 4.5 డిగ్రీలు ఎక్కువ. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకారం.. కనిష్ట ఉష్ణోగ్రత 15.2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది, తేమ స్థాయి 81 శాతం.. 17 శాతం మధ్య ఉంది. బుధవారం గరిష్ట ఉష్ణోగ్రతలు ఇలా ఉన్నాయి. ఆగ్రాలో 35 డిగ్రీల సెల్సియస్, పాట్నాలో 30, లక్నోలో 35, జైపూర్‌లో 33, ఇండోర్‌లో 33, రాంచీలో 26, రాయ్‌పూర్‌లో 35, ముంబైలో 28, అహ్మదాబాద్‌లో 32, జమ్మూలో 31, శ్రీనగర్‌లో 17 డిగ్రీల సెల్సియస్ నమోదైంది.

వడగాలుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రాబోయే రోజుల్లో వేడి గాలులు వీచే అవకాశం ఉన్నదని ఐఎండీ పేర్కొంది. వేడిగాలుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. వాతావరణ కేంద్రంలో గరిష్ట ఉష్ణోగ్రత మైదానాల్లో కనీసం 40 డిగ్రీల సెల్సియస్, తీరప్రాంతాల్లో 37 డిగ్రీల సెల్సియస్ . కాగా కొండ ప్రాంతాల్లో 30 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకుని, సాధారణం కంటే కనీసం 4.5 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా ఉన్నప్పుడు వేడి తరంగ పరిమితిని చేరుకుంటాయని చెబుతారు. వేసవికాలంలో, మైదానాలలో ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువకు చేరుకున్నప్పుడు, గాలి చాలా వేడిగా మారుతుంది, దీని కారణంగా వడదెబ్బ ప్రమాదం ఉంటుంది.

భద్రాచలంలో ఘోరం

- కుప్పకూలిన ఆరంతస్తుల భవనం
- శిథిలాల కింద చిక్కుకున్న కూలీలు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో బుధవారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఆరు అంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ట్రస్టు పేరుతో చట్టాలను చుట్టాలుగా మలుచుకొని నాసిరకంగా అక్రమంగా నిర్మిస్తున్న భవనంపై అధికారులు ఉదాసీనంగా వ్యవహరించిన ఫలితంగా పొట్టకూటి కోసం వచ్చిన కూలీలు శిథిలాల కింద చిక్కుకున్నారు. తోటి కూలీల కథనం ప్రకారం... భద్రాచలం పట్టణానికి చెందిన శ్రీపతి అనే వ్యక్తి భద్రాచలంలో 1985-90 కాలంలో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మించారు. ఆ ఇంటిపై రెండంతస్తుల నిర్మాణానికి పంచాయతీ నుంచి గతేడాది అనుమతి తీసుకున్నాడు. గతేడాది కాలంగా ఆ ఇంటిపై ఐదు అంతస్తుల నిర్మాణం చేపడుతున్నారు. అప్పటికే శిథిలావస్థలో ఉన్న పాత నిర్మాణంపై కేవలం తొమ్మిది అంగుళాలతో ఉన్న పిల్లర్ల సహాయంతో ఐదు అంతస్తులను నిర్మించిన ఫలితంగా బుధవారం మధ్యాహ్నం భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. శిథిలాల కింద ఎంతమంది ఉన్నారన్న విషయంపై కూడా స్పష్టత ఇవ్వకుండా ఘటన జరిగిన వెంటనే శ్రీపతి పరారయ్యారు. అక్రమ నిర్మాణాన్ని కాపాడుకునేందుకు శ్రీపతి జాతీయ సేవా సమితి ట్రస్ట్ పేరుతో అధికారులను అడ్డుకొని భవన నిర్మాణ పనులను ఆయన చేపట్టారు. ట్రస్ట్ పేరుతో విరాళాలు సేకరించారు. కూలిన భవనం పక్కనే ఓ ఆలయం నిర్మిస్తుండడం గమనార్హం.

స్పష్టత రాని క్షతగాత్రుల సంఖ్య

ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నారని వారి కుటుంబ సభ్యులు రోదిస్తు న్నారు. వారితో పాటు వలస కూలీలు కూడా ఉన్నా రని చుట్టుపక్కల వారు చెబుతున్నారు. భవన నిర్మాణ మేస్త్రి అయిన తన భర్త ఉపేందర్ శిథిలాల కింద చిక్కుకున్నారంటూ పట్టణానికి చెందిన ఓ మహిళ కన్నీరుమున్నీరవుతున్నారు. భవన యజమాని పరా రీలో ఉండడంతో స్పష్టత రాని పరిస్థితి నెలకొంది.

కొనసాగుతున్న సహాయక చర్యలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్‌పి రోహిత్ రాజ్, పలు శాఖల అధికారులు, విపత్తు నివారణ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని బుల్డోజర్లతోపాటు సింగరేణి అధికారులతో కలిసి సహాయక చర్యలు ముమ్మరం చేశారు. మరో 24 గంటలపాటు సహాయక చర్యలు కొనసాగే అవకాశం ఉందని అంటున్నారు. ఘటనా స్థలం వద్దకు వైద్య బృందాన్ని రప్పించారు. శ్రీరామ నవమి బ్రహోత్సవాలకు కొద్ది రోజుల వ్యవధిలోనే ఈ సంఘటన చోటు చేసుకోవడంతో మంత్రులు, అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మరో పది రోజుల్లో ముఖ్యమంత్రి భద్రాచలం పర్యటన ఉంది.

గాజాలో నిత్య నరమేధం

- ఇజ్రాయిల్ బరితెగింపు దాడులు
- 24 గంటల్లో 38 మంది మృతి

గాజా : గాజాలో నిత్య నరమేధం సాగుతోంది. ఇజ్రాయిల్ బరితెగించి చేస్తున్న గగన, భూతల దాడులతో గాజాలో నెత్తుటి ధార పారుతోంది. నెతన్యాహూ సైన్యం సాగిస్తున్న అరాచక, అమానవీయ దాడుల్లో బుధవారానికి గడిచిన 24 గంటల్లో మరో 38 మంది మరణించారు. ఈ నెల 18 నుంచి ఇప్పటివరకు 1,42,000 మంది పాలస్తీనియన్లు బలవంతంగా ఇతర ప్రాంతాలకు తరలిపోయారని ఐక్యరాజ్య సమితి మానవతా సహాయ సంస్థ ఒసిహెచ్‌ఎ తెలిపింది. గాజాకు సంబంధించి అన్ని సరిహద్దులను మూసివేయాలన్న ఇజ్రాయిల్ నిర్ణయంతో విపత్కర పర్యవసానాలు ఎదురవుతున్నాయని గాజా ప్రభుత్వ మీడియా కార్యాలయం పేర్కొంది. ఆహార పంపిణీ నిలిచిపోవడంతో 85 శాతం మంది ప్రజలకు మౌలిక ఆహార పదార్థాలు అందుబాటులో లేకుండా పోయాయని తెలిపింది. 719కి పైగా బావులు ధ్వంసం కావడంతో పరిశుద్ధమైన తాగునీరు కూడా 90 శాతం మంది ప్రజలకు లభ్యం కావడం లేదు. ఆస్పత్రులన్నీ ధ్వంసం కావడంతో వైద్య సదుపాయాలు లేక ప్రజలు అల్లాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయిల్ ఇదే రీతిలో దాడులు కొనసాగిస్తే తమ వద్ద ఉన్న బందీల స్థానంలో శవ పేటికలు చూడాల్సివుంటుందని హమాస్ హెచ్చరించింది.

యెమెన్‌పై కొనసాగుతున్న అమెరికా దాడులు

ఉత్తర యెమెన్‌లో పలు వైమానిక దాడుల చోటు చేసుకున్నాయని హౌతీలకు చెందిన మీడియా విభాగం బుధవారం తెలిపింది. సాదా, అమ్రాన్ సహా పలు ప్రాంతాల్లో 17 దాడులు జరిగాయని, ఈ దాడులకు అమెరికానే కారణమని విమర్శించింది. ప్రజల ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లిందని మాత్రమే రెబెల్స్ వెబ్‌సైట్ పేర్కొంది. ఎవరైనా మరణించారా లేదా అనే వివరాలు ఇవ్వలేదు. తాము కూడా అమెరికా, ఇజ్రాయిల్ మిలటరీ లక్ష్యాలపై దాడులు చేసినట్లు హౌతీలు తెలిపారు ఎర్ర సముద్రంలోని అమెరికా విమాన వాహక నౌకపై, అలాగే టెల్ అవీవ్‌లో ఇజ్రాయిల్ మిలటరీ లక్ష్యాలపై దాడి చేసినట్లు తెలిపింది.

ఫోన్‌పేలో కొత్త వాహనాలకు బీమా

న్యూఢిల్లీ : కొత్త వాహనాలకు బీమాను అందిస్తున్నట్లు ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక ఫోన్ పే తెలిపింది. కొత్తగా ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాల కొనుగోలు చేస్తున్న వాహనదారుల కోసం ఇన్సూరెన్స్ ఆఫర్‌ను ఆవిష్కరించినట్లు పేర్కొంది. సరసమైన ధరకే, ఆన్‌లైన్‌లోనే ఇన్సూరెన్స్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపింది. డీలర్‌షిప్ ధరలతో పోలిస్తే టూ-వీలర్ ఇన్సూరెన్స్‌పై రూ.4,000 వరకు, ఫోర్ వీలర్ ఇన్సూరెన్స్‌పై రూ.40,000 వరకు ఆదా చేయవచ్చని ఫోన్‌పే ఇన్సూరెన్స్ బ్రోకింగ్ సర్వీసెస్ సిఇఒ విశాల్ గుప్తా తెలిపారు.

అమెరికా ఎన్నికల ప్రక్రియలో కీలకమైన సంస్కరణలు

- ఉత్తర్వులు జారీ చేసిన ట్రంప్
- భారత్‌లో ఓటరు గుర్తింపు వ్యవస్థను ఉదహరించిన అధ్యక్షుడు

వాషింగ్టన్ : అమెరికా ఎన్నికల ప్రక్రియలో కీలకమైన సంస్కరణలు తీసుకువస్తున్నట్లు అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఇందుకు సంబంధించిన ఉత్తర్వులపై సంతకాలు చేశారు. ఈ సంస్కరణల్లో ప్రధానమైనది, ఇకపై అమెరికా ఎన్నికల్లో ఓటు వేయాలంటే పౌరసత్వం నిర్ధారణ పత్రాన్ని తప్పనిసరిగా అందచేయాల్సి వుంటుంది. ఈ సందర్భంగా భారతదేశంలో ఓటర్లను గుర్తించేందుకు అనుసరిస్తున్న గుర్తింపు వ్యవస్థను ట్రంప్ తన ఉత్తర్వులో ఉదహరించారు. అమెరికాలో నిజాయితీగా ఎన్నికలు జరగాలంటే ఇటువంటి చర్యలు తప్పనిసరని వ్యాఖ్యానించారు. ఎక్కడా ఎలాంటి అవకతవకలు లేకుండా, అనుమానాస్పదం కాకుండా ఓటింగ్ జరగడం ముఖ్యమన్నారు. ఎన్నికల రక్షణలకు సంబంధించి మౌలికమైన, అవసరమైన చర్యలు, నిబంధనలను అమలు చేయడంలో ఇతర దేశాల కన్నా అమెరికా వెనుకబడి పోయిందని విమర్శించారు. భారత్; బ్రెజిల్‌లోని ఓటింగ్ పద్ధతులను ఈ సందర్భంగా ఆయన పోల్చి చూపుతూ మాట్లాడారు. ఈ రెండు దేశాల్లో ఓటరు గుర్తింపు బయో మెట్రిక్ డేటా బేస్‌తో అనుసంధానించి వుంటుందన్నారు. కానీ అమెరికా మాత్రం పౌరసత్వం స్వీయ గుర్తింపుపైనే ప్రధానంగా ఆధారపడిందని ట్రంప్ తన ఉత్తర్వులో పేర్కొన్నారు. జర్మనీ, కెనడా వంటి దేశాలు కాగితపు బ్యాలట్ వ్యవస్థలు అనుసరిస్తుండగా, డెన్మార్క్, స్వీడన్‌లు మెయిల్ ఇన్ ఓటింగ్‌కు పరిమితమయ్యాయన్నారు. ట్రంప్ దీర్ఘకాలంగా అమెరికా ఎన్నికల వ్యవస్థను ప్రశ్నిస్తూనే వస్తున్నారు. ప్రధానంగా 2020 ఎన్నికల్లో ఓటమిని చవిచూసినపుడు ఎన్నికలు మోసపూరితంగా జరిగాయంటూ తీవ్ర గందరగోళం సృష్టించారు. మన ఎన్నికల వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం వుందని ట్రంప్ నొక్కి చెప్పారు.

జిల్లాల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువ తలసరి ఆదాయం సాధిస్తోందన్నారు. విశాఖ తర్వాత అనకాపల్లి, అల్లూరి జిల్లాలు నిలు స్తున్నాయన్నారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా తలసరి ఆదాయంలో బాగా వెనుకబడటంపట్లచంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు, ప్రజలజీవన ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

1.35 లక్షల ఆదివాసీలకు త్వరలో ఆధార్ కార్డులు

అల్లూరి జిల్లాలో ఆదివాసీలకు సమస్యగా మారిన ఆధార్‌కార్డులను త్వరలో పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను సిఎం ఆదేశించారు. లక్షమంది గిరిజనులు , 35 వేల మంది పిల్లలకు ఆధార్ కార్డులు లేవని, వెంటనే పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సిఎం అల్లూరి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. విశాఖలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు సిఎం తెలిపారు. వచ్చే ఏడాదిలోగా ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సూచించారు. తిరుపతిలో ఏర్పాటు చేయనున్న రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌కు భూమి , భవనాలను సేకరించాలన్నారు. కలెక్టర్లు థియారిటికల్‌గా ఆలోచించకుండా క్రియేటివ్‌గా మాత్రమే ఆలోచిస్తూ ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 20లక్షలమంది వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం ద్వారా పనిచేసే విధంగా అవకాశం కల్పించేందుకై ప్రతి గృహానికి బ్రాడ్ బ్యాండ్ నెట్‌వర్క్ సౌకర్యం కల్పించాలని చెప్పారు. టెంపుల్ టూరిజం అభివృద్ధిపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. రాయలసీమ స్టీల్‌ప్లాంట్ పనులను సకాలంలోపర్తి చేయాలని, కర్నూలు,అనంతపురం, హిందూపురం ఇండస్ట్రియల్ జోన్‌గా అభివృద్ధి చేయాలని సిఎం రాయలసీమ కలెక్టర్లకు సూచించారు.

గోదావరి పుష్కరాల పర్యవేక్షణకు ఇద్దరు ఐఎఎస్‌లు

గోదావరి పుష్కరాల ఏర్పాట్లపర్యవేక్షణకు ప్రత్యేక అధికారిగా వీరపాండియన్, అదనపు ప్రత్యేకాధికారిగా వి.విజయరామరాజును నియమించ నున్నట్లు సిఎం చంద్రబాబునాయుడు వెల్లడించారు. రాజమండ్రిలో హెవలాక్ బ్రిడ్జి,పిచ్చుకలింక్, కడియం నర్సరీలు, పోలవరం కలుపుతూ ఒకపర్యాటక సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలన్నారు.

ప్రకాశం నెల్లూరు,చిత్తూరు , కోనసీమ కలెక్టర్లు పనితీరు మెరుగపరుచుకోవాలి: సిఎం

జోన్4 పరిధిలోని ఐదు జిల్లాల్లో ప్రకాశం జిల్లా వెనుకబడి ఉందని సిఎం పేర్కొన్నారు. రాష్ట్ర వృద్ధి రేటు 12.02కన్నా ప్రకాశంజిల్లా గత 9నెలల్లో 10.46శాతంగా ఉందని సిఎంచంద్రబాబునాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కోనసీమ కలెక్టర్లు పనితీరు మెరుగుపరుచుకోవాలని సిఎం సూచించారు.

దక్షిణ కొరియాలో దావానలం : 24 మంది మృతి

సియోల్ : దక్షిణ కొరియాలోని ఆగ్నేయ ప్రాంతంలో పలు చోట్ల కార్చిచ్చు చెలరేగింది. ఈ ఘటనల్లో ఇప్పటివరకు 24 మంది మరణించగా, 20 మందికి పైగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. వేగంగా విస్తరిస్తున్న మంటలను అదుపు చేసేందుకు వందలాది అగ్నిమాపక యంత్రాలు, వేలాదిమంది సిబ్బంది శ్రమిస్తున్నారు. గత వారాంతంలో 12 చోట్లకు పైగా అడవులను అగ్ని కీలలు చుట్టుముట్టాయి. దీంతో 27 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరించారు. బుధవారం ఉదయానికి ఐదు చోట్ల మంటలు ఇంకా చెలరేగుతున్నాయి. వేలాది ఎకరాల్లో చెలరేగిన మంటల కారణంగా వెయ్యేళ్ళనాటి చారిత్రక బుద్ధుని ఆలయనం దగ్ధమైంది. 681లో నిర్మించబడిన ఈ ఆలయంలో జాతి సంపద అంతా నిక్షిప్తమై వుంది. యునెస్కో వారసత్వ జాబితాలో వున్న హహోయి గ్రామంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. ఈ గ్రామానికి కేవలం 8కిలోమీటర్ల దూరంలోనే కార్చిచ్చు విస్తరిస్తోంది. మంటలు ఇతర కట్టడాలకు విస్తరించకుండే వుండేందుకు డజన్ల సంఖ్యలో నీటి ట్యాంకర్లు, అగ్నిమాపక యంత్రాలను మోహరించారు. 200కిపైగా ఇళ్లు, భవనాలు దెబ్బతిన్నాయి. మంటల నుండి తప్పించుకోవడానికి కారులో వెళుతుండగా, వాహనం బోల్తా పడడంతో నలుగురు రోడ్డుపై పడి మరణించారని కొరియా అధికార వార్తా సంస్థ బుధవారం తెలిపింది.

అమానుషం... సున్నితత్వం లోపించింది

(మొదటి పేజీ తరువాయి)

సమన్ల ఉత్తర్వులను సవరిస్తున్నామని జస్టిస్ మిశ్రా చెప్పారు. 'నిందితులు అత్యాచారానికి ప్రయత్నించినట్లు ప్రాథమిక అభియోగం మోపలేము' అని వాటిలో తెలిపారు. దానికి బదులుగా ఐపిసిలోని సెక్షన్ 354 (బి) ప్రకారం చిన్న నేరానికి పాల్పడినందుకు సమన్లు జారీ చేస్తానని ఉత్తర్వులలో వివరించారు. 'ఒక మహిళను దుస్తులు విప్పమని లేదా నగ్నంగా ఉండమని బలవంతం చేసే ఉద్దేశంతో దాడి చేయడం లేదా అవమానించడం ఈ సెక్షన్ కిందికి వస్తుంది. బాధితురాలిపై లైంగిక వేధింపులకు పాల్పడితే పోక్సో చట్టంలోని సెక్షన్ 9 ప్రకారం శిక్షకు గురవుతారు' అని ఈ నెల 17న జారీ చేసిన ఉత్తర్వులలో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మిశ్రా తెలిపారు.

అసలు ఏం జరిగింది..

ఉత్తరప్రదేశ్‌లోని కసగంజ్ ప్రాంతానికి చెందిన తల్లి, తన కుమార్తె (అప్పటికి ఆమె వయస్సు 11ఏళ్ళు) తో కలిసి బంధువుల ఇంటి నుండి తిరిగి వస్తుండగా అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు వారి దగ్గరకు వెళ్ళి ఆ బాలికను ఇంటి దగ్గర దింపుతామని ద్విచక్ర వాహనంపై ఎక్కించుకున్నారు.

మార్గమధ్యంలో ఆ బాలికను అసభ్యంగా తాకుతూ వారు కల్వర్టు కిందకు తీసుకెళ్ళేందుకు ప్రయత్నించారు. ఈలోగా బాలిక గట్టిగా కేకలు వేయడంతో ఆ దారిన వెళుతున్నవారు రావడంతో నిందితులు అక్కడ నుండి పారిపోయారు.

ఈ కేసు విచారణ అనంతరం నాలుగు నెలల పాటు తీర్పును రిజర్వ్ చేసి మార్చి 17న న్యాయమూర్తి నారాయణ్ మిశ్రా తీర్పునిచ్చారు. ఆ సందర్భంగా పై వ్యాఖ్యలు చేస్తూ నిందితులకు అనుకూలంగా తీర్పు వెలువరించారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు దీన్ని సుమోటోగా తీసుకుని విచారించింది.

సహకార బ్యాంకులపై కేంద్రం నియంత్రణ

- రాజ్యసభలో బిల్లు ఆమోదం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సహకార బ్యాంకులపై కేంద్ర ప్రభుత్వ నియంత్రణకు అధికారం ఇచ్చే బ్యాంకింగ్ చట్ట సవరణ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బిల్లును మూజువాణి ఓటుతో బుధవారం ఆమోదించారు. ఈ బిల్లులో కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ రాష్ట్ర సహకార బ్యాంకు బోర్డులో పనిచేయడానికి అనుమతినివ్వడం వంటి వివాదాస్పద నిబంధనలు ఉన్నాయి. గత డిసెంబర్‌లో లోక్‌సభ ఈ బిల్లును ఆమోదించింది. బ్యాంకు ఖాతాదారులు నలుగురిని నామినీలుగా సిఫార్సు చేయొచ్చు. బ్యాంకుల్లో డైరెక్టర్ల 'గణనీయమైన వడ్డీ' పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.2 కోట్లకు లేదా షేర్లలో 10 శాతానికి పెంచుతారు. ప్రతినెలా ప్రతి రెండు, నాలుగో శుక్రవారం 15, 30 తేదీల్లో బ్యాంకులు నివేదికలు సమర్పిస్తాయి. సహకార బ్యాంకుల డైరెక్టర్ల పదవీకాలం (ఛైర్మన్, పూర్తి కాల డైరెక్టర్ మినహా) ఎనిమిదేళ్ల నుండి పదేళ్లకు పెంచారు. బ్యాంకులు ఆడిటర్ల వేతనాన్ని నిర్ణయించడం వంటి మార్పులు కూడా కొత్త బిల్లులో ఉన్నాయి. అయితే, బ్యాంకింగ్ రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా భద్రతా ప్రమాణాలను బిల్లులో చేర్చలేదని ప్రతిపక్షం విమర్శించింది. చర్చలో పాల్గొన్న సిపిఎం ఎంపి వి. శివదాసన్ సహకార బ్యాంకులపై నియంత్రణను కేంద్రీకరించడమే కేంద్ర ప్రభుత్వ చర్య అని విమర్శించారు. డిజిటల్ యుగానికి అనుగుణంగా బ్యాంకింగ్ రంగంలో మరింత భద్రతా చర్యలు చాలా అవసరమని, అయితే, దానిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. నిరార్థక ఆస్తులను తిరిగి పొందడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. మరోవైపు గుజరాత్‌లోని ఆనంద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ మేనేజ్‌మెంట్ (ఐఆర్ఎంఎ)ను దేశంలో మొట్టమొదటి సహకార విశ్వవిద్యాలయంగా మార్చే 'త్రిభువన్ సహకారి బిల్లు'ను లోక్‌సభ ఆమోదించింది. కేంద్ర సహకార మంత్రి అమిత్ షా ప్రవేశపెట్టిన ఈ బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు. ఈ బిల్లు దేశంలో సహకార రంగానికి చాలా కీలకమని ప్రభుత్వం పేర్కొంది. సహకార రంగంలో పనిచేయడానికి ఏటా ఎనిమిది లక్షల మందికి అవసరమైన శిక్షణ అందించనున్నట్లు అమిత్ షా తెలిపారు. సిపిఎం లోక్‌సభ ఎంపి కె రాధాకృష్ణన్ సహా సభ్యులు ప్రతిపాదించిన కీలకమైన సవరణలను తిరస్కరించారు. ఆ తరువాత బిల్లు ఆమోదం పొందింది. బిల్లులోని అంశాలకు సంబంధించి ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలకు అమిత్ షా స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు.

నిర్యాణము

జననం
15-06-1948

మరణం
13-03-2025

కీ॥శే॥ డా॥ అరుణాచలం మాణిక్యవేల్ (అన్నాజి) గారు
ప్రముఖ పారిశ్రామికవేత్త

మా తండ్రిగారైన **కీ॥శే॥ డా॥ అరుణాచలం మాణిక్యవేల్ (అన్నాజీ)** గారు
ఛైర్మన్ కమ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,
భారతి కన్స్యూమర్ కేర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్

ది. 13-03-2025 గురువారం నాడు "స్వర్గస్థులైనారు" కావున

ది. 28-03-2025 శుక్రవారం, గుంటూరు, గోరంట్ల,
మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్‌రోడ్డు, 2వ ఫేస్ లోని
'శ్రీ కన్వెన్షన్' నందు "పెద్దకర్మ" కార్యక్రమం జరుగును. కావున తెలియపరచడమైనది.

విందు : మధ్యాహ్నం గం. 12-00 లకు

ఇట్లు, కుమారుడు

పర్విన్‌రాజ్ మాణిక్యవేల్ మరియు **కుటుంబ సభ్యులు.**

MOHANA ADS

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68